ఈనాడు
కృష్ణా
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు



తిరువూరు ఏజేఎఫ్‌సీఎం కోర్టు హాలు ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా అదనపు న్యాయమూర్తులు వెంకటేశ్వరప్రసాద్, వేణుగోపాలరావు, పక్కన న్యాయమూర్తులు రాజు, అమరరంగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, న్యాయవాదులు. (అంతరచిత్రాల్లో) ఉమ్మడి హైకోర్టు నుంచి ప్రసంగిస్తున్న కృష్ణా జిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్.. మచిలీపట్నంలోని కలెక్టరేట్ నుంచి కార్యక్రమాన్ని వీక్షిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు, న్యాయమూర్తులు డా.రామకృష్ణ, ఎస్.రజని.

డిజిటల్ విధానంలో కోర్టు పరిపాలన అంశాలు

ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి రామసుబ్రమణియన్ వెల్లడి

తిరువూరు, న్యూస్‌టుడే: 'డిజిటల్ విధానంలో ప్రారంభించిన కోర్టు భవనంగా తిరువూరు కోర్టు హాలు దేశంలోనే రెండోది నిలుస్తోంది. దీంతో రాష్ట్రంలో అమలు చేస్తున్న డిజిటల్ విధానంలో కోర్టు పరిపాలన అంశాలు చేరినట్లు అయింద'ని ఉమ్మడి హైకోర్టు, కృష్ణా జిల్లా పోర్టుపోలియో న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ తెలిపారు. స్థానిక ఏజేఎఫ్‌సీఎం కోర్టు హాలును గురువారం ఆయన హైదరాబాద్ హైకోర్టు నుంచి చరవాణి సంక్షిప్త సందేశం పంపించటం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభోత్సవాన్ని వీక్షించారు. మచిలీపట్నం నుంచి వీక్షించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన ఈ కోర్టు హాలు రాష్ట్రంలోనే మొదటిదని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఇలాంటివి చేపట్టడం వల్ల ముఖ్యుల భద్రతాపరమైన కారణాలు, వ్యయప్రయాసలు, సమయం వృథాను అధిగమించటానికి అవకాశం ఉందని తెలిపారు. ఇది చిరస్థాయిగా నిలిచిపోనుందని, బార్ అసోసియేషన్, రెవెన్యూ, పోలీసు, బీఎస్ఎన్ఎల్, శ్రీవాహినీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల బృందం అందించిన సహకారంతో జయప్రదమైందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అదనపు న్యాయమూర్తులు వెంకటేశ్వరప్రసాద్, టి.వేణుగోపాలరావు, తిరువూరు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి పి.రాజు, అవనిగడ్డ న్యాయమూర్తి అమరరంగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజవరపు శ్రీనివాసరావులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏపీపీ రాధిక, ఏజీపీ కె.అబ్రహం, సూపరింటెండెంట్లు శాంతివాణి, సీహెచ్ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు అత్తునూరు ప్రభాకరరెడ్డి, సంకురాత్రి జనార్ధనరావు, మోదుగుమూడి శ్రీనివాసరావు, నాళ్లా సత్యనారాయణ, రేగళ్ల మోహనరెడ్డి, దారా మాధవరావు, రామసీత, మేకల నాగేంద్రప్రసాద్, నాగుబండి రామకృష్ణ, బి.లక్ష్మణగణేశ్‌సింగ్, చింతల వెంకటరెడ్డి, ఐ.మురహరిరావు, మర్సకట్ల కుమార్, అత్తులూరు శ్రీనివాసరావు, ఎస్సైలు పి.లోవరాజు, ఎం.మోహనరావు, శ్రీవాహినీ కళాశాల ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్రబాబు, న్యాయస్థానం, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు హాలు ప్రారంభోత్సవానికి స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక, విద్యార్థుల బృందం సాంకేతిక పరిజ్ఞానం అందించింది.

చిగురిస్తున్న ఆశ!

- నేతల హామీలపై కొల్లేరు గ్రామాల్లో చర్చ
- భూముల పంపిణీపై జన్మభూమి సభల్లో ప్రస్తావన

కొల్లేరు సమస్య.. రాష్ట్ర రాజకీయాల్లో కీలక సమస్య.. సరస్సులోని 122 గ్రామాల్లో సుమారు మూడు లక్షల మంది ప్రజల ఓట్ల కోసం నేతలు కొన్ని హామీలు ఇచ్చారు. సరస్సు కాంటూరును ఐదు నుంచి మూడుకు తగ్గించగా వచ్చిన సుమారు 40 వేల ఎకరాల భూములను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వీటితో పాటు జిరాయితీ, సొసైటీ భూములను, కొల్లేరు ఆపరేషన్ సమయంలో అదనంగా కొట్టేసిన 7,500 ఎకరాలను తిరిగి ఇస్తామన్నారు. తాజాగా జన్మభూమి గ్రామసభల్లో ఈ భూముల గురించి ప్రజలు అడుగుతున్నారు. కొల్లేరు గ్రామాల్లో పర్యటిస్తున్న నేతలు సొసైటీ, జిరాయితీ భూముల పంపిణీకి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని పేర్కొంటుండటంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

కైకలూరు, న్యూస్‌టుడే

పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 1999లో అప్పటి ప్రభుత్వం జారీచేసిన జీవో నంబరు 120 కొల్లేరు ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేసింది. ఈ ఉత్తర్వులను అడ్డంపెట్టుకొని 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లేరు ఆపరేషన్ పేరిట సరస్సులోని చేపల చెరువులను ధ్వంసం చేసింది. దీంతో ఇక్కడి ప్రజలు వలసలతో జీవనం సాగించాల్సి వచ్చింది. స్థానికుల విజ్ఞప్తుల మేరకు 2008లో తెదేపా, కాంగ్రెస్ పార్టీలు కాంటూరును +3కి తగ్గిస్తామని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. ఫలితంగా తెదేపా బలపర్చిన భాజపా అభ్యర్థి కామినేని శ్రీనివాస్ కైకలూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఏలూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కొల్లేరు ప్రజలు తెదేపాకు అండగా నిలవడంతో ఎంపీగా

(మిగతా 2వ పేజీలో)



సరస్సులోని పడవలు

సూత్రప్రాయ అంగీకారం

కొల్లేరు కాంటూరును తగ్గించడం సుప్రీంకోర్టు పరిధిలో ఉండటంతో కాంటూరు తగ్గించడం సాధ్యం కావడం లేదని నాయకులు ఇక్కడి ప్రజలకు తేల్చిచెప్పారు. అయితే గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన జలగం వెంగళరావు సొసైటీ భూములు, జిరాయితీ భూములు తిరిగి పంపిణీ చేయడానికి అంగీకరించిందని ప్రకటించారు. ఈ ప్రకటన జన్మభూమి గ్రామసభల్లో కొల్లేరు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

ఇదీ స్వరూపం..

సరస్సు పరిధిలోని గ్రామాలు: 122

మొత్తం జనాభా: 3 లక్షలు

విస్తీర్ణం (ఎకరాల్లో) బ్రిటిష్ కాలంలో స్వరూపం : 2,35,752

10వ కాంటూరుకు సరస్సు : 2,22,654

+5 కాంటూరులో విస్తీర్ణం : 77,138

సొసైటీలకు పంపిణీ చేసినవి : 13,600

జిరాయితీ భూములు: 14,200

వేటు పడింది!

- అక్రమ లేఅవుట్లకు సహకారంపై కొరడా
- ఇద్దరు కమిషనర్లు, నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్



విచారణ నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు (పాతచిత్రం)

పెడన, న్యూస్‌టుడే: పెడనలో వెలుగుచూసిన అక్రమ లేఅవుట్ల వ్యవహారంలో ప్రభుత్వం స్పందించింది. ఈ అవినీతి భాగోతంలో సంబంధమున్న మున్సిపల్ గత కమిషనర్లు బీహెచ్ సంగీతరావు, మన్నం గోపాలరావులతో పాటు ప్రస్తుత టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ గల్లా గోవిందకుమారి, గతంలో ఇక్కడ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసిన పడమట వెంకటేశ్వరరావు, కె.హరిప్రసాద్‌లతో పాటు పట్టణ ప్రణాళిక విభాగం జూనియర్ సహాయకుడు ఎం.వినోద్‌కుమార్‌లను సస్పెండ్ చేస్తూ పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఆర్.కరికల్ వలవెన్ జీవోనెం.15 ద్వారా ఆదేశాలను జారీ చేశారు. సస్పెండైన కమిషనర్ సంగీతరావు ప్రస్తుతం తాడేపల్లిగూడెం ఉప కమిషనర్‌గా పనిచేస్తున్నారు. అలాగే గోపాలరావు గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన

(మిగతా 2వ పేజీలో)



కారుణ్యనియామకాలు పొందిన వారితో కలెక్టర్, జేసీ, తదితరులు

కారుణ్య నియామకాలు

57 మందికి ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున కారుణ్య నియామకాలు చేపట్టారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీకాంతం 57 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. వీరిలో 45 మంది జూనియర్ అసిస్టెంట్లు, 9 మంది ఆఫీస్ సబార్డినేట్లుగా, ఇద్దరు తోటి పోస్టులకు, ఒకరు షరాఫ్ పోస్టుకు నియమితులయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వారికి జిల్లా శిక్షణ కేంద్రంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇటీవలే 47 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేశామని, త్వరలో ఇతర విభాగాలకు చెందిన ఖాళీలను కూడా నూరు శాతం భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జేసీ విజయకృష్ణన్, డీఆర్వో బీఆర్ అంబేడ్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం పిలుస్తోంది..!

- నాలుగో రోజు ముగిసిన మహోత్సవం
- తరలివస్తున్న పుస్తక ప్రియులు

ఈనాడు, అమరావతి : విజయవాడ పుస్తక మహోత్సవం గురువారంతో నాలుగు రోజులు పూర్తి చేసుకుంది. పుస్తక ప్రియుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఎటు చూసినా పుస్తకప్రియులే. ఏ నోట విన్నా పుస్తకం గురించి చర్చలే. ప్రతి అడుగూ పుస్తక కేంద్రం వైపే. ప్రతి చూపూ పుస్తకం పైనే. పుస్తకాలే ప్రపంచంగా సాగుతున్న అక్షరప్రియుల ఆనందం మిన్నంటుతోంది. తమకు నచ్చిన పుస్తకాలు కొనుగోలు చేస్తూ, ఫలానా పుస్తకం బాగుంది తీసుకోండంటూ మిత్రులను ప్రోత్సహిస్తూ అక్షరానికి దివిటీలు పడుతున్నారు పుస్తకప్రియులు. స్వరాజ్యమైదానంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ నిర్వహిస్తున్న పుస్తక మహోత్సవం నగరంతో పాటు పలు ప్రాంతాలవాసులకు సరికొత్త ఆనందానుభూతి పంచుతోంది. జనవరి ఒకటి నుంచి ప్రారంభమైన వేడుకలు ఈనెల 11 వరకూ కొనసాగుతాయి.

కథ చెబుతాను.. ఊ కొడతారా?

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే తెనాలి రామకృష్ణుడు, పరమానందయ్య శిష్యుల కథ, కాశీ మజిలీ కథలు.... ఈ పేర్లు, ఈ కథలు నేటి తరం పిల్లలకు తెలియదు. ఇవన్నీ కొత్తగా ఉంటాయి. హాస్యం, తెలివితేటలు, సమయస్ఫూర్తి... కలగలిసిన ఇలాంటి కథలను మామ్మ, తాతయ్యలు పిల్లలకు చెప్పేవారు. అయితే ఇప్పటి చిన్న కుటుంబాల్లో ఈ కథలు పిల్లలకు దూరమవుతున్నాయి. పుస్తక పఠనానికి దూరమవుతున్న పిల్లలను పుస్తక పఠనం వైపు మళ్లించేందుకు ఇలాంటి కథలను సాధనంగా చేసుకుంది జిల్లా పౌర గ్రంథాలయశాఖ. విజయవాడ పుస్తక మహోత్సవానికి వచ్చే పుస్తకప్రియులకు కథలు చెప్పేందుకు ప్రత్యేకంగా ఒక వేదికను ఏర్పాటు చేసింది. 'కథల రేడియో' పేరిట సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పిల్లలు, పెద్దలకు కథలు చెబుతున్నారు.


పిల్లలు, పెద్దలకు కథలు చెబుతున్న ఉండి రవిశంకర్

72 రకాల కథలు సిద్ధం: పుస్తక మహోత్సవంలోని పౌర గ్రంథాలయశాఖ స్టాల్‌లో చెప్పేందుకు 9 విభాగాల్లో 72 రకాల కథలను సిద్ధం చేశారు. పిల్లలు, పెద్దలకు ఆసక్తిగా ఉండే ఈ కథల్లో ఎంపిక చేసుకున్న దానిని అక్కడే ఉన్న ఉండి రవిశంకర్ అనే యువకుడు ఆసక్తికరంగా వివరిస్తారు. కథలు చెప్పటంలో నిపుణుడైన రవిశంకర్ విజయవాడ వాసి. ఎంబీఏ చదివి హైదరాబాద్‌లో కథలు చెబుతుండేవారు. తన స్వంత ఊరు విజయవాడలో పుస్తక మహోత్సవంలో కథలు చెప్పేందుకు పౌర గ్రంథాలయశాఖ తరఫున వస్తున్నారు. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి నిరంతరాయంగా కథలు చెబుతుంటే పిల్లలు, పెద్దలు ఆసక్తిగా వింటున్నారు. చివరలో కొసమెరుపుగా ఇలాంటి కథలు ఇంకా బోలెడన్నీ ఉన్నాయని గ్రంథాలయాలకు వస్తే వాటిని చదువుకోవచ్చని పిల్లలకు చెబుతున్నారు రవిశంకర్. పిల్లలను పుస్తకపఠనం వైపు మళ్లించేందుకు ఇదొక చిరుప్రయత్నమంటున్నారు.

పుస్తకమహోత్సవంలో ఈనాడు

స్వరాజ్యమైదానంలో జరుగుతున్న పుస్తకమహోత్సవంలోని సి. వి. సాహిత్యవేదికపై

- మధ్యాహ్నం గం.3లకు 'కథ' అనే అంశంపై ప్రసంగ సదస్సు. మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసం.
- సాయంత్రం గం.6లకు 'రసాయన మూలకాల రహస్యాలు', కుప్పిలి పద్మ కథలు, అభయారణ్యం, ప్రేమ్‌చంద్ కథలు పుస్తకావిష్కరణ
- రాత్రి గం.7లకు 'ఇంటిపేరు ఇంద్రగంటి' పుస్తకావిష్కరణ
- రాత్రి గం.8లకు 'లాకర్ నెంబరు 369' పుస్తకావిష్కరణ
- అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై సాయంత్రం గం.6లకు విద్యార్థులకు క్విజ్ పోటీలు

పట్టణంలో కలకలం

పెడన, న్యూస్‌టుడే: పెడన మున్సిపాలిటీలో ఒకే సారి ఆరుగురు ఉద్యోగులు సస్పెండ్ కావటం కలకలంరేపింది. పురపాలికలో అనధికారికంగా లేఅవుట్లకు అనుమతించారన్న అభియోగంపై గతంలో ఇక్కడ కమిషనర్లు బీహెచ్ సంగీతరావు, మన్నం గోపాలరావులతో పాటు ముగ్గురు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్లు, ఒక జూనియర్ అసిస్టెంట్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటువేసింది. దీంతో ఈఅంశం పట్టణంలో ప్రధాన చర్చనీయాంశమైంది. ఇక సస్పెన్షన్‌కు గురైన ఉద్యోగులు పనిచేస్తున్న మున్సిపాలిటీల్లో కూడా ప్రధానంగా చర్చ జరిగింది.

భారీగా అవినీతి

పట్టణంలోని 12 లేఅవుట్లను అనధికారికంగా ఏర్పాటుచేసినట్లు విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. 2012నుంచి ప్రారంభమైన అనధికార లేఅవుట్లు 2015 వరకు కొనసాగాయి. ఈ మూడేళ్లలో దాదాపు మున్సిపాలిటీకి రూ.2 కోట్ల ఆదాయం లేఅవుట్ల ద్వారా సమకూరాలి. కాని ఒక్క రూపాయి కూడా జమ కాలేదు. 2009లో పెడనకు వచ్చి ఇక్కడ 2017 వరకు టౌన్‌ప్లానింగ్ సెక్షన్ సూపర్‌వైజర్‌గా పనిచేసిన ఎం.వినోద్‌కుమార్ ఈ అవినీతి భాగోతంలో ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు వచ్చాయి. పురపాలిక కార్యాలయంలోని వివిధ సెక్షన్లలో చక్రం తిప్పిన సదరు జూనియర్ అసిస్టెంట్ ప్రస్తుతం ముమ్మిడివరంలో పనిచేస్తున్నారు. అక్కడ కూడా అతని పనితీరు వివాదాస్పదమైనట్లు సమాచారం.



సదరు జూనియర్ అసిస్టెంట్ చేతుల్లోకి వెళ్లిపోయిన కమిషనర్లు కూడా ఏంచేయలేని పరిస్థితి ఏర్పడింది. ఈక్రమంలో మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం పక్కదారి పట్టింది.

సుదీర్ఘ విచారణ

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ రీజియన్ అధికారులు దీనిపై రెండేళ్లపాటు సుదీర్ఘ విచారణ నిర్వహించారు. విచారణ అనంతరం లేఅవుట్ల అక్రమాలను అధికారులు నిర్ధరించారు. ఈ అక్రమాల పర్వంపై కూడా ఈనాడు పలు కథనాలను ప్రచురించింది. గతంలో ఇక్కడ పనిచేసిన బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ తొలిసారిగా పోస్టింగ్ పొందారు. ఇక్కడనుంచి మచిలీపట్నం వెళ్లి అక్కడ టీపీఎస్‌గా పదోన్నతిని పొందారు. సస్పెండైన మరో టీపీఎస్ వెంకటేశ్వరరావు ప్రస్తుతం నిడదవోలులో పనిచేస్తున్నారు. ఆయన కూడా ఇక్కడ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి పదోన్నతిపై బదిలీ అయ్యారు. ప్రస్తుత టీపీఎస్ గోవిందకుమారి హయంలో అవినీతి జరగకపోయినా ప్రభుత్వానికి సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న అభియోగంపై ఆమె మీద కూడా సస్పెన్షన్ వేటు పడింది. కమిషనర్లుగా పనిచేసిన సంగీతరావు, గోపాలరావుల హయాంలో ఈ అక్రమాలు జరగాయన్న అభియోగం నేపథ్యంలో ఆ ఇద్దరిని కూడా సస్పెండ్ చేశారు. ఇక్కడ మూడేళ్ల క్రితం టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాంబాబు ఏసీబీకి చిక్కడం, ఇందులో జూనియర్ అసిస్టెంట్ బలవంతంగా ఫైల్‌లో నగదు ఉంచి ఏసీబీకి పట్టించాడన్న ప్రచారం జరిగింది. జూనియర్ అసిస్టెంట్‌కు భయపడి అక్రమ లేఅవుట్లలో అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లిప్తత సస్పెన్షన్‌కు దారితీసింది. సస్పెండైన ఉద్యోగులతో పాటు లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానుల నుంచి మున్సిపాలిటీకి జరిగిన నష్టాన్ని వసూలుచేయాలని విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

వేటు పడింది!

(మొదటిపేజీ తరువాయి) బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, హరిప్రసాద్‌లు సూపర్‌వైజర్లుగా పదోన్నతి పొంది నిడదవోలు, మచిలీపట్నం మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ తూ.గో.జిల్లా ముమ్మిడివరం మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు.

విజిలెన్స్ నివేదిక ఆధారంగా..

ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్, గత విపక్ష నేత బండారు ఆనందప్రసాద్, మరికొందరు కౌన్సిలర్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు 2015లో ఫిర్యాదుచేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దాదాపు ఏడాది పాటు విజయవాడ రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో సర్వేనెం.353,28/11జి, 301/1, 2, 3, 479/6ఎ, 479/3, 4, 5, 482/1బి, 3, 4లో మొత్తం 12 లేఅవుట్లను అనుమతులు లేకుండా ఏర్పాటుచేశారని నిర్ధరించారు. ఈ నివేదికను విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ అనూరాధ ప్రభుత్వానికి అందజేయగా ప్రభుత్వం శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇద్దరు అధికారులతో పాటు నలుగురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేసింది.

రూ.2 కోట్ల నష్టం

అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ల కారణంగా పురపాలికకు దాదాపు రూ.2 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం నిర్ధరించింది. ఒక ఖాళీ స్థలాన్ని లేఅవుట్‌గా ఏర్పాటు చేసేందుకు రిజిస్ట్రేషన్ విలువలో 33 శాతం పురపాలికకు అభివృద్ధి రుసుముగా చెల్లించాలి. 12 శాతం బెటర్‌మెంట్ ఛార్జీలుగా, 10 శాతం ఖాళీస్థలం పన్నుగా చెల్లించాలి. పురపాలికకు సదరు లేఅవుట్‌ను తనఖా చేయాలి. లేఅవుట్ లోపల 40 అడుగుల రహదార్లను కూడా నిర్మించాలి. స్థలం వ్యవసాయ వినియోగమైతే రెవెన్యూకు ల్యాండ్ కన్వర్షన్ ఫీజును చెల్లించాలి. ఇలాంటి రుసుములేవీ వసూలు చేయకుండా లేఅవుట్లను రియల్టర్లు ఏర్పాటు చేసినట్లు, అందుకు పెడన పురపాలక అధికారులు, ఉద్యోగులు సహకరించినట్లు విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదులు వెళ్లాయి. వాటిపై విచారణ జరిగి అక్రమాలు రుజువయ్యాయి.


ఎం.గోపాలరావు జి.గోవిందకుమారి బిహెచ్.సంగీతరావు హరిప్రసాద్ పి.వెంకటేశ్వరరావు ఎం.వినోద్‌కుమార్

కొత్త మండలాల ఏర్పాటుపై అభ్యంతరాలకు ఆహ్వానం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నూతనంగా ప్రతిపాదించిన నాలుగు కొత్త మండలాల ఏర్పాటుపై అభ్యంతరాలు, సూచనలను ఈనెల 30వ తేదీలోపు తెలియచేయవచ్చని కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని విజయవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న విజయవాడ పట్టణాన్ని నాలుగు మండలాలుగా పునర్ వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మొగలరాజపురం, గుణదల, పటమటలతో విజయవాడ తూర్పు మండలం, ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, పట్టణంలోని కొంత భాగంతో విజయవాడ ఉత్తర మండలం, భవానీపురం, విద్యాధరపురంతో విజయవాడ పడమర మండలం, పట్టణంలోని మిగిలిన భాగంతో విజయవాడ మధ్య మండలాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటిపై ఎటువంటి అభ్యంతరాలు, సూచనలు ఉన్నా వాటిని ప్రకటిత గడువులోగా తెలియచేయాలని కలెక్టర్ కోరారు.

చిగురిస్తున్న ఆశ!

(మొదటిపేజీ తరువాయి) మాగంటి వెంకటేశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచి భూముల పంపిణీకి సంబంధించి కొల్లేరు సంఘం నేతలు మంత్రి కామినేని శ్రీనివాస్, ఎంపీ మాగంటి సాయంతో ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

సొసైటీ, జిరాయితీ భూములు..

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో 136 సొసైటీలు ఉన్నాయి. ఒక్కో సొసైటీలో వంద మంది సభ్యులున్నారు. అప్పట్లో ఒక్కో సొసైటీకి 50 ఎకరాలు కేటాయించి చెరువులు తవ్వించారు. ఈ మొత్తం సుమారు 13,600 ఎకరాలుగా ఉంది. కాంటూరు లెక్కలు లేకపోవడం వల్ల సొసైటీ చెరువులను నీరు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో కేటాయించారు. ఈ భూములన్నీ దాదాపు 0, 1, 2, 3 కాంటూరుల్లో ఉన్నట్లు కొల్లేరు పెద్దలు పేర్కొంటున్నారు. ఆక్వాసాగు వల్ల సొసైటీ సభ్యులు ఏడాదికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు పంచుకుని జీవనం సాగించేవారు. రెండు జిల్లాల్లో జిరాయితీ భూములు కూడా సుమారు 14,200 ఎకరాలున్నాయి. బ్రిటీషు ప్రభుత్వం, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు పలుకుబడిని బట్టి కొల్లేరు భూములకు పట్టాలను సంపాదించుకున్నారు. కొల్లేరు ఆపరేషన్‌లో వీటికి పరిహారం ఇవ్వలేదు. ప్రభుత్వం ఎకరాకు రూ.2 లక్షలు నిర్ణయిస్తే ఇక్కడి రైతులు అంగీకరించలేదు. దీంతో అప్పటి నుంచి వీరికి సంక్రమించిన భూముల వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. జిరాయితీ భూములు కూడా +5 కాంటూరులో ఉండటంతో అందులోని చెరువుల్ని సైతం బలవంతంగా కొల్లేరు ఆపరేషన్‌లో ధ్వంసం చేశారు.

అన్ని చేపల చెరువులే.. ఐదో కాంటూరు పైన ఉన్న భూములన్నీ చేపల చెరువులుగానే ఉన్నాయి. కాంటూరు లోపల భూములు అభయారణ్య చట్టం పరిధిలో ఉన్నాయి. ఈ భూముల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. రెండు జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద హద్దులు కూడా ఏర్పాటు చేశారు. నేతలు పంపిణీ చేస్తామంటున్న భూములను ఎక్కడి నుంచి తీసుకువస్తారోననే అనుమానాలు కొల్లేరు ప్రజల్లో లేకపోలేదు. కొల్లేరు సమస్యను, హామీలను ఎలా నెరవేరుస్తారో వేచి చూడాల్సిందే.


కొల్లేరు సరస్సు

జిల్లా ఆసుపత్రి..పేరుకు పెద్ద ఆసుపత్రి.. సరైన వసతులు లేక పోవడంతో ఈ ఆసుపత్రి అంటేనే ప్రజలు హడలిపోయేవారు. ఇది ఒకప్పుడు.. ప్రస్తుతం పెద్ద భవంతులు, అత్యాధునిక పరికరాలు, ఆహ్లాద వాతావరణం ఇలా అనేక వసతులు సమకూరడంతో క్రమేపీ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యకూడా పెరుగుతోంది. అయితే ఆస్పత్రికి భద్రత కొరవడిందని, పర్యవేక్షణ లేకపోవడంతో అపరిచిత వ్యక్తులు ఆస్పత్రిలోకి ప్రవేశిస్తున్నారనే ఆరోపణలున్న నేపథ్యంలో ఎట్టకేలకు నిఘా నేత్రాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆరు సీసీ కెమెరాలను అమర్చారు.



మూడో కన్ను చూస్తోంది

ఎట్టకేలకు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సీసీ కెమెరాల ఏర్పాటు ★ ఇంకా 24 అవసరం

గొడుగుపేట, భాస్కరపురం, న్యూస్‌టుడే

ఒకప్పుడు మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రికి రావడానికి రోగులు ఆసక్తి చూపేవారుకాదు. ఇక్కడ సరైన వసతులు లేకపోవడం.. సిబ్బంది బాధ్యతారాహిత్యమే ఇందుకు ప్రధాన కారణం. జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ తరచుగా ఆసుపత్రిని తనిఖీ చేయడంతో వైద్యులు, సిబ్బందికూడా అప్రమత్తంగా ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఈ ఆస్పత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో ఆధునిక వసతులు సమకూరాయి. కలెక్టర్ కూడా ఆస్పత్రిపై దృష్టి సారించడంతో వైద్యసేవల నిమిత్తం వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజూ 1000-1200లమంది రోగులు ఆసుపత్రికి వస్తారు. నిత్యం 400మంది ఇన్‌పేషెంట్స్ ఉంటారు. ఇంతచేసినా సరైన పర్యవేక్షణ ఉండటం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. దీనికి తోడు అప్పుడప్పుడు అపరిచిత వ్యక్తులు ఆసుపత్రిలో పర్యటించడం లాంటి సంఘటనలు నిఘా వైఫల్యాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈసమస్య ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లింది. ఎట్టకేలకు అధికారుల చొరవతో ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి ప్రధాన ద్వారం, అత్యవసరవిభాగం, ప్రత్యేక గదులు, మెడికల్‌వార్డు, ఎస్ఎన్‌సీయూ, ఎంసీహెచ్ వార్డు ఇలా ఆరుప్రాంతాల్లో వీటిని అమర్చారు.



ప్రధానద్వారం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరా



కెమెరాల ఫుటేజిని పర్యవేక్షిస్తున్న భద్రతా సిబ్బంది

భద్రత కట్టుదిట్టమేనా?

ఆసుపత్రిలో ప్రస్తుతానికి ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. ఇంకా ఆసుపత్రిలోని 24 ప్రాంతాల్లో వీటి అవసరముంది.. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులే ఆసుపత్రిలో పర్యటించి స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం కలెక్టర్ చొరవతో రూ.2.50లక్షలతో కేవలం ఆరు సీసీ కెమెరాలు అమర్చారు. ఎంఎస్‌వార్డులో ఎక్కువమంది పేదలకు ఇక్కడ చికిత్స అందిస్తారు. మరో సమస్యాత్మక ప్రాంతం ఆసుపత్రి వెనకగేటు. ఎక్కువ అపరిచిత వ్యక్తులు ఈ గేటు ద్వారానే వస్తుంటారు. కానీ ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. అత్యంత అవసరమైన గైనిక్‌వార్డులోనూ లేవు. గతంలో ఈవిభాగంలో కొందరు వీడియోలు తీసిన సంఘటనలున్నాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఉండే ఈ ప్రాంతంలోనూ లేవు. పలు పెద్ద ఆసుపత్రుల్లో చిన్న పిల్లలను ఎత్తుకెళ్లిన సంఘటనలు జరుగుతున్నా ఇక్కడ స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఓపీ విభాగాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయాలని పోలీసులు చెప్పారు. ఆసుపత్రిలోని మార్చురి విభాగం ప్రాంతం చీకటిగా చుట్టూ చెట్లతో నిండి ఉంటుంది. ఈ ప్రాంతంలో రాత్రిసమయాల్లో మద్యం సేవించడంతోపాటు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటారు. ఇక్కడ కూడా కెమెరాలు ఏర్పాటు చేయాలి. దీంతోపాటు వైద్యపరీక్షల విభాగం, క్యాంటీన్ వద్ద కూడా నిఘా అవసరం ఉందని పోలీసులు తెలిపారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోకుండా కేవలం ఆరు కెమెరాలు పెట్టి మమ అనిపించడం విమర్శలకు తావిస్తోంది. అవి కూడా రిజల్యూషన్ తక్కువగా ఉన్నాయని సిబ్బంది చెబుతున్నారు. సంబంధిత అధికారులు మేల్కొని పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తాం



ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కెమెరాలను అమర్చాల్సిన అవసరం ఉంది. నిధుల కొరత కారణంగా కొన్ని కెమెరాలు మాత్రమే ఏర్పాటు చేశాం. త్వరలో గుర్తించిన అన్ని ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేస్తాం.

- అల్లాడ శ్రీనివాసరావు, ఆర్‌ఎంవో

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం: మంత్రి ఉమా

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: తెదేపా వ్యవస్థాపకులు దివంగత ఎన్టీరామారావు అందించిన స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశంలో ఆదర్శంగా ఉండే పథకాలను ప్రజల కోసం రాష్ట్రంలో అమలు చేస్తున్నారని రాష్ట్ర భారీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మూడున్నరేళ్లలో రాష్ట్రంలో జలవనరుల ప్రాజెక్టుల కోసం రూ.47 వేల కోట్లు వ్యయం చేశామని, జిల్లాలోని మెట్ట భూములను సస్యశ్యామలం చేసేందుకు, సాగు నీరు సమృద్ధిగా అందించి అన్ని రకాల పంటలు పండించేందుకు కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలను సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండలంలోని నెమలిలో గురువారం రాత్రి నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. నెమలి రైతుల వినతి మేరకు అనురాధ వాగు నుంచి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. రానున్న కాలం రైతులదేనని, ఎవరూ భూములు విక్రయించుకోవద్దన్నారు. వచ్చే డిసెంబరు నాటికి చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి జిల్లాలోని మెట్టభూములకు గోదావరి జలాలు ప్రవహింపజేస్తామన్నారు. .జన్మభూమి నియోజకవర్గ పరిశీలకులు టి.జయప్రకాశ్‌నారాయణ్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్.స్వామిదాసు మాట్లాడారు. ఎంపీపీ కె.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు డి.వెంకటకృష్ణారావు, సర్పంచి కె.ముత్తయ్య, ఎంపీటీసీ సభ్యుడు వి.వెంకట్రావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు, తెదేపా జిల్లా కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆర్.వీరారెడ్డి, గ్రామ అధ్యక్షులు బి.మధుసూదనరావు, పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.రామాంజనేయులు, జడ్పీటీసీ మాజీ సభ్యులు పి.కొండలరావు, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరావు, తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఎంపీడీవో కె.ప్రభాకరరావు మాట్లాడారు. అంతకు ముందు మంత్రి ఉమా అంగన్‌వాడీ ప్రదర్శన, ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. వేదిక వద్ద చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు.



గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి ఉమా, పక్కన స్వామిదాసు, జయప్రకాశ్ నారాయణ

నెమలి వేణుగోపాలుని సేవలో మంత్రి

నెమలి(గంపలగూడెం): జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గంపలగూడెం మండలం నెమలి వేణుగోపాలస్వామిని రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గురువారం రాత్రి సందర్శించారు. స్వామివారి మూలవిరాట్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందుకున్నారు. మంత్రితో పాటు రాష్ట్ర కల్లుగీత కార్మిక, ఆర్థిక సంఘం అధ్యక్షుడు టి.జయప్రకాశ్‌నారాయణ, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్.స్వామిదాసు ఉన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్లమూడి రాజశేఖర్ వారికి స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలు అందజేశారు.

ఈనాడు-ఈటీవీ **ఆంధ్రప్రదేశ్** నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

నేడు, రేపు ప్రాథమిక పాఠశాలల సముదాయాలు

పెడన గ్రామీణం : ఈ నెల 5, 6 తేదీల్లో ప్రాథమికస్థాయి పాఠశాల సముదాయాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతున్నందున సముదాయ సమావేశాల్ని వాయిదా వేయాలని రాష్ట్ర ఎస్ఎస్ఏ అధికారుల్ని ఎంఈవోలు కోరారు. అయితే రెండు రోజులు అటూఇటూగా నిర్వహించడానికి మౌఖికంగా అనుమతులు ఇచ్చినట్లు సమాచారం. సంక్రాంతి సెలవుల అనంతరం ప్రాథమికోన్నతస్థాయి పాఠశాల సముదాయాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్ఎస్ఏ కార్యాలయానికి సమాచారం అందింది.

8 మండలాల్లో 41 సీజనల్ వసతి గృహాలు

అవనిగడ్డ మండలం పాతయడ్లంకలో నేడు ప్రారంభం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి కోసం వలస వెళ్లే కూలీల పిల్లల సంరక్షణకోసం, వారికి విద్యాబుద్ధులు నేర్పడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జిల్లాలోని 8 మండలాల్లో 41 సీజనల్ విద్యార్థుల వసతి గృహాలను ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖాధికారి ఎన్.శివశంకరరావు గురువారం తెలిపారు. ఇందులో భాగంగా అవనిగడ్డ మండలం పాతయడ్లంకలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఓ వసతిగృహం ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని కృత్తివెన్ను, మచిలీపట్నం, కోడూరు, చాట్రాయి, జగ్గయ్యపేట, కంచికచర్ల, అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లో 41 సీజనల్ విద్యార్థి వసతి గృహాలను మంజూరు చేసిందని, వీటి నిర్వహణ బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించినట్లు చెప్పారు.. పాతయడ్లంక వసతిగృహాన్ని రత్నజ్యోతి ఆర్గనైజేషన్‌కు అప్పగించినట్లుగా ఎమ్మీవో తెలిపారు. అవనిగడ్డ మండలంలోని పాతయడ్లంకతోపాటు నాగాయలంక మండలంలోని ఎదుమొండి, నాచుగుంట, ఈలచెట్ల దిబ్బ, సొర్లగొంది, భావదేవర పల్లి, నాలి, గుల్లల మోద, గణపేశ్వరం, ఎటిమోగ గ్రామాల్లో, కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెంలో రెండు, ఇసుకవాని మాలపల్లె, సాలెం పాలెం, విశ్వనాథపల్లి, ఉల్లిపాలెం, కోడూరు(ప్రధాన), వడ్డెరకాలనీ, రామకృష్ణాపురం, ఇరాలి, హంసలదీవి గ్రామాల్లో సీజనల్ విద్యార్థి వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా ఎమ్మీవో తెలిపారు. ఒక్కో వసతి గృహంలో 50మంది విద్యార్థులు (1 నుంచి 7వ తరగతులు) చదివేవారికి ప్రవేశం కల్పిస్తామని చెప్పారు. వసతిగృహంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం బిస్కట్లు, రాత్రికి భోజనంతోపాటు విద్య బోధించడానికి ఒక ట్యూటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మీవో ఎన్.శివశంకరరావు

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కైలా రామకృష్ణ

గొడుగుపేట,న్యూస్‌టుడే: జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మచిలీపట్నానికి చెందిన న్యాయవాది కైలా రామకృష్ణను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు పీపీగా పనిచేసిన ఎంపీ కొండయ్య పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో రామకృష్ణను నియమించింది. గురువారం ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావును కలిసి బాధ్యతలు స్వీకరించారు. తనను పీపీగా నియమించేందుకు సహకరించిన మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, పలువురు న్యాయవాదులు హర్షం ప్రకటించారు.



రామకృష్ణ

108 రకాల ప్రసాదాలతో అమ్మవారికి నైవేద్యం

గంపలగూడెం, న్యూస్‌టుడే: ధనుర్మాసం గురువారం పురస్కరించుకుని గంపలగూడెంలోని గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారికి 108 రకాల ప్రసాదాలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తబృందం ఆధ్వర్యంలో అమ్మవారి మూలవిరాట్‌ను నూతన వస్త్రాలు, పుష్పాలు, ఫలాలతో శోభాయమానంగా అలంకరించారు. తదుపరి భక్తులు తయారు చేసిన అమ్మవారికి ప్రీతిపాత్రమైన 108 రకాల ప్రసాదాలో నైవేద్యం సమర్పించారు. వనమా సుజాత, వి.అనంత, బి.బిందు, వి.మాధురి, వి.పద్మ, కె.కుమారి, ఎన్.ప్రసన్న, వి.మురళీ ఇది నిర్వహించారు.



ముత్యాలమ్మకు నైవేద్యంగా పెట్టిన 108 రకాల ప్రసాదాలు

సినిమాలు **శ్రీనటరాజ్**- ప్రాజెక్ట్ **రేవతి**- మళ్లీరావా **మినీరేవతి**- జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్ **శ్రీవినాయక్**- 2 కంట్రీస్ **సిరికృష్ణ**- ఒక్కక్షణం **సిరివెంకట్**- ఎంసీఏ **వెంకటేశ్వర**- జ్యూమంజి **రాంశాంతి**- సీత రామునికోసం **రామరాజు**- హలో **బృందావన్**- తొలిపరిచయం

మచిలీపట్నం

104 సమాచారం **గొడుగుపేట,న్యూస్‌టుడే:** బందరు మండల పరిధిలోని పల్లె తుమ్మలపాలెం, గోకవరం, శిరివెళ్లపాలెం గ్రామాల్లో శుక్రవారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

కుటుంబ వికాసంతోనే సమాజ వికాసం

జన్మభూమి సభలో మంత్రి రవీంద్ర



చిన్నారికి అన్నప్రాశన చేస్తున్న మంత్రి రవీంద్ర



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: కుటుంబ వికాసం ద్వారానే సమాజ వికాసం సాధ్యపడుతుందని.. అందుకు తగిన విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మచిలీపట్నంలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా రుణమాఫీ, పింఛన్ల పెంపు వంటి హామీలను నెరవేర్చిన ఘనత తెదేపా ప్రభుత్వానిదే అన్నారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా కార్పొరేషన్ల ద్వారా భారీ ఎత్తున సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, ప్రజల్లో సంతోషసూచి పెంచాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్, పార్టీ నాయకులు కొనకళ్ల జగన్నాధరావు, చిలకుర్తి సుబ్రమణ్యం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

కరగ్రహారం(పోర్టురోడ్డు), న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మండల పరిధిలోని పెదకరగ్రహారం, చినకరగ్రహారం, శిరివెళ్లపాలెం గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సమర్థమంతమైన పరిపాలనను ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. తెల్లరేషన్‌కార్డుదారులకు జనవరి నెల నుంచి పంచదార పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఆరోగ్యసమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామనీ, గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణానికి రూ.1.50లక్షలు మంజూరుచేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అర్హులైన వారందరికీ 50 శాతం సబ్సిడీతో రుణాలను అందజేస్తున్నామని వివరించారు. రైతులను ఆదుకునేందుకు రూ.24వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమకే దక్కిందని ఉద్ఘాటించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న తాము పెదకరగ్రహారంలో రూ.6కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఉపాధిహామీ పథకంలో ఎక్కువ పనిదినాలు కల్పించిన నియోజకవర్గంగా బందరు ప్రథమస్థానంలో ఉందని, చిన్నాపురం రహదారిని రెండు లైన్ల రహదారిగా విస్తరించామని చెప్పారు. దివిసీమకు త్వరగా చేరుకునేందుకు ఉల్లిపాలెం-భవానీపురం వంతెన నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ప్రజలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలిచ్చారు. చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణులకు సీమంతాలను నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు లంకె నారాయణ ప్రసాద్, కొనకళ్ల జగన్నాధరావు, జన్మభూమి నియోజకవర్గ పరిశీలకుడు శ్రీధర్, ఎంపీడీవో జీవీ సూర్యనారాయణ, తహసీల్దారు నారదముని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిలంకుర్తి తాతయ్య, ఎంపీటీసీ సభ్యుడు అయోధ్య రామయ్య, కుంచె దుర్గాప్రసాద్, సర్పంచి శొంఠి కళ్యాణితో పాటు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంతోష సూచీనే ప్రామాణికం: కలెక్టర్

ప్రజా సంతృప్తి సూచే ప్రామాణికంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. పట్టణంలోని బచ్చుపేటలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జన్మభూమి కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పేదలు పోషకాహార లోపంతో ఇబ్బందులు పడకుండా అధిక పోషకాలుండే తృణధాన్యాల వినియోగం పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో 5 శాతం ప్రజాసేవకు వ్యయం చేయాలని సూచించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను కలెక్టర్ పంపిణీ చేశారు.

నియోజకవర్గంలో నేడు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఈడేపల్లి, భాస్కరపురం, ఐదురోడ్లసెంటరు, చిలకలపూడి తదితర ప్రాంతాల్లోని పలు దేవీ ఆలయాల్లో విశేష పూజలు, కుంకుమార్చనలు నిర్వహిస్తారు.

☛ పట్టణంలోని 14,15,16,17,18 వార్డులు, మండలంలోని భోగిరెడ్డిపల్లి, పెదయాదరా, ఎస్ఎన్‌గొల్లపాలెం, గుండుపాలెం గ్రామాలలోని పలు ప్రాంతాలలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో భాగంగా పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

☛ నేడు వికలాంగులకు అంగవైకల్య పరీక్షలు నిర్వహిస్తారు. ధ్రువపత్రాలను అధికారులు పరిశీలిస్తారు. ఉదయం పది గంటల నుంచి వైద్యులు అందుబాటులో ఉంటారు.

☛ ఉదయం 12.00 గంటలకు జిల్లా ఆసుపత్రి 2016-17 వార్షిక నివేదిక అందిస్తారు.

కాలనీ కబుర్లు

భాస్కరపురం,న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో శ్మశానాలను అభివృద్ధి చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

☛ స్థానిక మూడుగుళ్ల సెంటర్లఓ పలు వాహనాలను రహదారిపైనే నిలుపుతున్నారు. వాటి వల్ల ఆమార్గంలో ప్రయాణించే వారు పలు ఇబ్బందులు పడుతున్నారు.

☛ స్థానిక కోనేరు సెంటరు, మూడు స్తంభాల సెంటరులో విజయవాడ వెళ్లే బస్సులకు సంబంధించి ప్రయాణికులకు బస్‌షెల్టర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

☛ భాస్కరపురంలో పలు రహదారులను అభివృద్ధి చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. రోడ్లు అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు తమ సమస్యను గుర్తించాలని ఆప్రాంతవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

☛ బుట్టాయిపేటలోని పలు అంతర్గత రహదారులలో ఉన్న వీధిదీపాలు సక్రమంగా వెలగడంలేదని ఆయా ప్రాంత వాసులు ఫిర్యాదు చేశారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

వైకాపా కౌన్సిలర్లు



సమావేశంలో పాల్గొన్న ప్రతిపక్ష నాయకుడు అచ్చాబా, వైకాపా కౌన్సిలర్లు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడం తెదేపా నాయకులకు తగదని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ అచ్చాబా(ముస్తాఫా) అన్నారు. పట్టణ పరిధిలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చాబా మాట్లాడుతూ ప్రజలు తమ ఇబ్బందులు చెప్పుకునేందుకు.. సంక్షేమ పథకాలను పొందాలనే ఎంతో ఆశతో జన్మభూమికి వస్తారని పాలకులు, అధికారుల నిర్వాకం కారణంగా నెరవేరడంలేదన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం పేరిట గంట సమయం గడిచిపోతోందన్నారు. ఉపప్రతిపక్ష నాయకుడు శీలం మారుతీరావు(బాబ్జీ) మాట్లాడుతూ తన వార్డులో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి గురించి పాలకులు గొప్పగా చెప్పుకుంటున్న సమయంలో మహిళలు లేచి చిన్న జబ్బులకే విజయవాడ వెళ్లాల్సి వస్తుందని తమ కష్టాలు చెప్పుకుంటున్నప్పటికీ కనీసం వారి గోడు వినలేదని విమర్శించారు. 8వ వార్డు కౌన్సిలర్ గూడవల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రజలు పింఛన్ల పంపిణీ, రేషన్‌కార్డుల పంపిణీ వంటి అంశాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి గురించి పదే పదే ప్రస్తావిస్తూ ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నారని ఆరోపించారు. పాలకులు, అధికారులు ఎంతమాత్రం సమయపాలన లేకుండా, కనీసం వచ్చిన ప్రజలకు తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించకుండా ఇబ్బందులను గురిచేయడం తగదన్నారు. బందెల థామస్ నోబుల్ మాట్లాడుతూ అన్ని వార్డుల్లోనూ అర్హులైన పేదలంతా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

ధాన్యపు లారీలతో ట్రాఫిక్ సమస్య

భాస్కరపురం, న్యూస్‌టుడే: ఇటీవల పండించిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేసేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి లారీలతో ధాన్యం బస్తాలను పట్టణానికి చేరవేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. చిలకలపూడిలోని ఎఫ్‌సీఐ గోదాము నుంచి కలెక్టర్ బంగ్లా వరకు లారీలను నిలపడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో ట్రాఫిక్ సమస్య నెలకొంది. కొన్ని నెలలక్రితం కూడా ఇదే విధంగా లారీలను రహదారిపై నిలపడంతో గోదాము వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అప్పటి ట్రాఫిక్ డీఎస్పీ స్పందించి గోదాము అధికారులతో చర్చించారు. ఖాళీ ప్రదేశం చూపితే వాహనాలను అక్కడ నిలిపే విధంగా వాహన యజమానులకు సూచనలు చేస్తామని అధికారులు చెప్పారు. అయితే లారీలను ఆటోనగర్, పోతేపల్లి ప్రాంతాలలోని ఖాళీ ప్రదేశంలో నిలిపేందుకు కార్యచరణ రూపొందించుతున్న తరుణంలో ఆయన బదిలీ అయ్యారు. దీంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. నూతనంగా వచ్చిన అధికారి అయినా ఈ సమస్యపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఆటోనగర్‌లో వాహనాలను నిలిపి పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా నేరుగా గోదాము వద్దకు మాత్రమే లారీలు చేరే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ధర వరలు



రైతుబజారు కూరగాయల ధరలు(నిన్నటివి) కిలో రూపాయల్లో: వంగ 18, బెండ 20, దొండ 14, టమాట 10, సొర 10, 08, దోస 20, బంగాళదుంప 13, పచ్చిమిర్చి 22, బీర 28, బీట్‌రూట్ 24, బీన్స్ 34, అలసందలు 25, చిలకడదుంప 22, క్యాబేజీ 14, అరటికాయ 5, 6, మునగ 10, 08, చామ 33, కాకర 24, కంద 26, కీరదోస 16, క్యాప్సికం 44, ఉల్లిపాయలు 38, క్యారెట్ 46, కొత్తిమీర 06, 04, గోరుచిక్కుడు 22 శుక్రవారం ఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలి చక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.



మచిలీపట్నంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అసోసియేషన్ దైనందినిని ఆవిష్కరించిన కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ విజయ తదితరులు

- ఈనాడు, మచిలీపట్నం

మచిలీపట్నం

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

భాస్కరపురం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ పిల్లలను గమనిస్తూ కంటి సమస్యతో బాధపడుతుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కంటివైద్య నిపుణుడు వీకే రాజు తెలిపారు. పట్టణ పరిధిలోని శిడింబి అగ్రహారంలోని ఐఎంఏ మెడికల్ హాలులో కంటి చూపు సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు కంటి చూపు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వివరించారు. పట్టణ ఐఎంఏ అధ్యక్షుడు డా. శ్రీనివాసాచార్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో శివారు జిల్లాలో కూడా కంటి ఆసుపత్రులను నెలకొల్పి పేదలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు వైద్యులు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించిన వైద్యులు సంకురావు, వీకే రాజు, రోహిణి రావు, జానకి శ్రీనాథ్‌లను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో విజయవాడ మాజీ మేయర్ డాజంధ్యాల శంకర్, డా. గంగాధరరావు, డా. బాలసుబ్రహ్మణ్యం, కెవి. శివ ప్రసాద్, డా. కేశవకృష్ణ, డా. ధన్వంతరీ ఆచార్య, డా. స్వరూప, లతాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత సాధిద్దాం



అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: స్వచ్ఛత కలను సాకారం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. స్థానిక పద్మావతి కళాశాలలో మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించే విధంగా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఛైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం మరుగుదొడ్లను నిర్మించి ఇస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి, ప్రిన్సిపల్ మాలతీరేఖ, ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ రాజమాణిక్యం, మేరీ కృపాబాయిలతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అపోహలు తొలగించాలి'

భాస్కరపురం: ఇటీవల పౌరసరఫరాల మంత్రి బంగారు వస్తువులపై తరుగు చట్ట విరుద్ధమని చేసిన వ్యాఖ్యల కారణంగా అటు స్వర్ణకారుల్లో ఇటు వ్యాపారుల్లో ఆందోళన కలిగిస్తుందని రాష్ట్ర స్వర్ణకార సంఘ కార్యదర్శి గడ్డం రాజు పేర్కొన్నారు. బంగారంతో వస్తువులు తయారు చేసే సమయంలో కరిగించి సన్నని తీగలుగా తీసి వాటితో ఆభరణాలు చేసే క్రమంలో బంగారం తరుగుదల వస్తుందని తెలిపారు. ఈ తరుగుదలను ఎవరైతే వస్తువు కొనుగోలు చేసుకుంటారో వారే భరించాల్సి ఉంటుందని వివరించారు. మంత్రి మాటలతో బంగారు వస్తువులను తయారు చేసే వారు ఆందోళనకు గురవుతున్నారని దీనిపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

విద్యార్థులకు క్రీడాస్ఫూర్తి అవసరం

నోబుల్ కళాశాలలో అంతర్‌కళాశాలల ఖోఖో పోటీలు



సమావేశంలో మాట్లాడుతున్న కేఆర్‌యూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరావు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవరచుకుని మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని కృష్ణా విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డా. నల్లూరి శ్రీనివాస రావు అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల ఖోఖో పోటీలను గురువారం స్థానిక నోబుల్ కళాశాలలో కళాశాల విశ్రాంత పీడీ భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇక్కడ తమ ప్రతిభను నిరూపించుకుంటేనే విశ్వవిద్యాలయ జట్టులో ఎంపికై 60 వేలమంది విద్యార్థులకు ప్రతినిధులుగా మారే సువర్ణావకాశం లభిస్తుందని, క్రీడాకారులంతా ఆ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు శ్రమించాలన్నారు. ప్రిన్సిపల్ అనీలా మాట్లాడుతూ నోబుల్ కళాశాలలో ఎందరో క్రీడాకారులు అంతర్ కళాశాలల పోటీల్లో రాణించి విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తుండడం శుభపరిణామన్నారు. తమ కళాశాల క్రీడలను ఎంతగానో ప్రోత్సాహిస్తుందని చెప్పారు. మాజీ కౌన్సిలర్ గాడెల్లి డేవిడ్‌శామ్యూల్ విశిష్ఠ అతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. బందెల థామస్ నోబుల్, నిర్వాహక కార్యదర్శి, నోబుల్ కళాశాల పీడీ నాగబాబు, మడకా ప్రసాద్, గుడివాడ ఏఎన్నార్ కళాశాల పీడీ ఉదయభాస్కర్, హిందూ కళాశాల పీడీ శ్రీనివాసరావు, డీవీ రావు తదితరులు పాల్గొన్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో ఏఎన్నార్ కళాశాల(గుడివాడ), ఎస్. ఎస్. మెహతా కళాశాల(ఈడ్పుగల్లు), ఆంధ్రలయోలా కళాశాల(విజయవాడ), వికాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల(నున్న) జట్లు లీగ్‌ల్లో ప్రవేశించాయి.

ఆర్యవైశ్యసంఘ అధ్యక్ష పదవికి నామినేషన్లు



నామినేషన్ల కార్యక్రమంలో నాయకులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: జిల్లా ఆర్యవైశ్యసంఘ అధ్యక్షపదవికి ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం పట్టణంలోని వాసవీ భవన్‌లో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్ష పదవికి పట్టణానికి చెందిన వేల్పూరి వేణుగోపాలరావు నామినేషన్ వేశారు. ఎన్నికల అధికారి కొత్తగుండు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సన్నిధి నాగసాయిశ్రీనివాస్ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌తో మానసిక సమస్యలు పరిష్కారం

గొడుగుపేట, న్యూస్‌టుడే: మానసిక సమస్యలకు కౌన్సెలింగ్ అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఇన్‌స్పైర్ ఎడ్యుకేషనల్ ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) , మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్‌లు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవన విధానంలో ఒత్తిడి కారణంగా మానసిక సమస్యల బారినపడుతున్నారని, అలాంటివారికి సకాలంలో చికిత్స అందించ గలిగితే సాధారణంగా జీవనం గడుపుతారని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాదు మాట్లాడుతూ అనంతకుమార్ అనేక సదస్సులు నిర్వహించడంతోపాటు ఎంతోమందికి సేవలు అందించారని తెలిపారు. లంకిశెట్టి బాలాజీ అధ్యక్షత వహించిన ఈ సభలో ఎమ్‌వీఐ సీతాపతిరావు, పంతం గజేంద్ర, సికినం కాళిదాసు, వేమూరి పూర్ణచంద్ర రావు, గడ్డం రాజు తదితరులు ప్రసంగించారు.

చదరంగం పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సెంట్రల్‌జోన్ ఆటల పోటీల్లో ప్రతిభ చాటారు. చెస్ విభాగంలో పాఠశాలకు చెందిన బేబీజాహ్నవి ప్రథమ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అభినందించింది. కరస్పాండెంట్ నవీన్‌కృష్ణ, ప్రిన్సిపల్ శ్రీదేవి తదితరులు విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.



బేబీ జాహ్నవితో ప్రిన్సిపల్ నవీన్ కృష్ణ

నిత్యపరిశోధకులుగా మారాలి



పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పత్రసమర్పణ చేస్తున్న జనార్దన్

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: పీహెచ్‌డీలు చేసి డాక్టరేట్‌లు పొందుతున్నవారంతా అక్కడితోనే ఆగిపోకుండా నిత్యపరిశోధకులుగా ఉన్నప్పుడే మరింత పరిజ్ఞానం పొందవచ్చని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ మాజీ సంచాలకుడు, పరిశోధన విషయనిపుణులు ఆచార్య వి. సత్తిరెడ్డి అన్నారు. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ సబ్జెక్టులో భారతీయ సినిమాపై గ్లోబలైజేషన్ ప్రభావం, ఎంపిక చేసిన తెలుగు సినిమాలపై అధ్యయనం అనే అంశాలపై విశ్వవిద్యాలయ విద్యార్థి జనార్దన్ తన వైవాను నిపుణుల ఎదుట సమర్పించారు. గురువారం స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి సీఎం వినయ్‌కుమార్ పర్యవేక్షణలో జనార్దన్ తన పరిశోధనకు సంబంధించిన వివరాలను వివరించి వారిని సంతృప్తి పరచారు. ఈమేరకు నిపుణులు సదరు విద్యార్థిని పీహెచ్‌డీ పొందేందుకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి పాఠ్యాంశంలో ఉన్న విషయాలను మరింత లోతుగా నేర్చుకోవడం ద్వారా ఆయా సబ్జెక్టుల పరంగా మరింత నిష్ణాతులవుతారని వివరించారు. కార్యక్రమంలో కేఆర్‌యూ వీసీ రామకృష్ణారావు, కృష్ణా విశ్వవిద్యాలయ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్ బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్, సూర్యచంద్రరావు, ప్రిన్సిపల్ సుందరకృష్ణ పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మా ముద్దుల బంగారం
మా బాపూనేటీస్ ఒన్యకు
మొదటి పుట్టినరోజు
శుభాకాంక్షలు



ఆశీర్వదిస్తూ...
తాతయ్య: B. రాధాకృష్ణమూర్తి
నాయనమ్మ: B. వరలక్ష్మీగీత
తండ్రి: B. నాగ మణికంఠ శ్రీకాంత్
తల్లి: B. నాగదివ్య
మేనత్త: A. సంయుక్త
వదిన: A. సహస్ర
తాతయ్య: S. ప్రకాశరావు
అమ్మమ్మ: S. లక్ష్మి
మేనమామ: S. కార్తీక్

AUTOMOTIVE

VEHICLES FOR SALE

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

AP 28 CD 1899 Innova 2010 Model ఏ కండీషన్‌లో వున్నది ఆ కండీషన్‌లో అనే పద్ధతిపై అమ్మకానికి కలదు. కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్. ✆ 98854 44616.

BUSINESS SERVICES

ఉత్పత్తి, బిజినెస్, ఫైనాన్స్, కన్స్ట్రక్షన్, అన్ని సర్వీస్ సంస్థలు, సమాజమునకు పరిచయాలు పెంపొందించుకొంటున్నాము. A to Z సర్వీసెస్. ✆ 88855 22150.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUSINESS OFFER

ప్రముఖ ఆధార్ ఏజన్సీ బ్లు3 ITలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేయుటకు ఆధార్‌కార్డ్ & సర్టిఫికెట్ కలిగిన ఆపరేటర్స్ జిల్లాలవారీగా కావలెను. ✆ 08654 - 226690, 93988 40690.

WANTED DEALERS/AGENTS

WANTED DISTRIBUTORS
Alphabets
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

BUILDING & CONSTRUCTION

బిల్డింగ్స్, అపార్టుమెంట్స్‌కి ఎలివేషన్‌కి సంబంధించిన బైల్డ్ మెటీరియల్ అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించగలరు. ✆ 80747 84162.

EDUCATION

HOME TUITIONS

హ్యపీహోమ్ ట్యూషన్స్ LKG to PG, B.Tech, EAMCET, NEET, JEE, IIT, CA, CPT, GRE, E&H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 78938 63481.

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

DISTANCE EDUCATION

ప్రభాస్ కళాశాల VJA: Distanceలో B.A., B.Com, B.Sc, BBA, BHM, MA, M.Com, M.Sc, MHRM, MBA, MCA, BLIS, MLIS. యూనివర్సిటీ ఫీజు Exams : May-2018, Ph: 2532525, 94418 02525.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/ Diploma/ B.Tech. All Streams Eligible. ✆ 73964 94115, 91339 57644.

HOME NEEDS

PEST CONTROL

చెదల నివారణ భారతదేశం పెస్ట్ కంట్రోల్ చెదలకు 5 సం.లు, బల్లులు బొద్దింకలకు 6 నెలలు. వాసనలేని మరకలుపడనివి ఇవ్వు సంస్థ. VIJ. ✆ 94411 06194, 98669 30889.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఒంకెక్కి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమ, పెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి మన్యంతి, లక్ష్మీశాంతి వాస్తుదోషం, నాగదోషం ఏ చెడు ప్రయోగాలైన పరిష్కారం ✆ 9848455863.

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

HEALTH CARE

కేరళ ఆయుర్వేదిక్ చికిత్స: నరాల బలహీనత, కీళ్ళనొప్పులు, పెరాలసిస్, వెయిట్‌లాస్ కొరకు సంప్ర॥ ఇన్ పేషంట్ సౌకర్యం కలదు. ✆ 98489 98896, 98485 51230.

శ్రీకృష్ణ సంతానోత్పత్తి కేంద్రం సంతాన లేని దంపతులకు
15వ ఉచిత మెగా క్యాంప్
ది.25-12-2017 నుండి ది.15-01-2018 వరకు
O.P, స్కానింగ్ ఉచితం
అత్సాల్య IVF
37 Years Trusted Infertility Center
IVF లో మొదటి ISO 9001 : 2008
98485 90244, 0863-2225105

REAL ESTATE

HOUSE FOR SALE

42 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గజాలలో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌకర్యంతో అమ్మకం. ✆ 80961 23123.

99 హౌసెస్ గల హౌసింగ్ కాలనీలో 200/ 254 చ॥గజాలలో మీ ప్లాన్ ప్రకారం హౌసెస్ నిర్మించబడును. ఎయిర్‌పోర్ట్, HCL, L&T, IT పార్కులకు సమీపమున కేసరపల్లిలో బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. ✆ 92489 31111.

LAND FOR SALE

వణుకూరు, పెనమలూరు మండలం, R.N.B. రోడ్డు ప్రక్కన, బందరురోడ్డుకి దగ్గరలో 1 ఎకరం, 60 సెంట్లు పొలం అమ్మబడును. సంప్ర: ✆ 99893 60614.

కృష్ణాజిల్లా జి.కొండూరు (మం) తెల్లదేవరపాడు (గ్రా). 1 ఎ॥ కానీ 2 ఎ॥ 65 సెంట్లుగాని మామిడితోట అమ్మబడును. బోరు, మోటారు కలవు. ✆ 79974 37146, 94903 07146.

PLOT FOR SALE

A.P.Govt అమరావతి రాజధాని నిర్మాణములకు రైతులనుండి తీసుకున్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.వాడర. ✆ 84640 37777.

రాజధాని అమరావతి రాయపూడి మండలం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

3BHK Flat in Nagarjuna Nagar, Vijayawada, 1340 Sq.ft, 7 Years Old, 3 Bathrooms, East Facing. Contact: 8008111063. No Brokers

6 BHK Premium Flats for Sale 3400 S.Ft 140 Sq.Yds UDS RO - Solar Lift Gen-Set C.C Cams Thulasi Nagar, Kanuru. ✆ 98484 19818, 98497 67777.

Enikepadu 0.2KM to NH5, 2&3 BHK Deluxe Flats For Sale, Opp. Delhi Public School, 80 Ft Road Face. ✆ 90300 45445.

గన్నవరంలో Sft Rs.2,500/-, 2 BHK & 3 BHK అమ్మకం. గేటెడ్ కమ్యూనిటీ, 80% బ్యాంక్ లోన్, ఎయిర్‌పోర్ట్‌కి 1.5 Km. కోటేశ్వరరావు. ✆ 93949 99945.

విజయవాడ, యనమలకుదురుకి 3 కి.మీ దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర: 99493 73454.

పోరంకి ప్రభునగర్ బందరురోడ్‌కు దగ్గరలో మధురమ్స్ 'A' బ్లాక్‌లో 2 B/R సూపర్‌డీలక్స్ ఫ్లాట్ కారు పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర॥ ✆ 94419 58229.

మధ్యతరగతి వారు కోటీశ్వరులయ్యే మంచి అవకాశం. తక్కువ పెట్టుబడి ఎక్కువ భూమి 22 సెంట్లు 100 ఎర్రచందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) ప్లాట్ రూ॥ 8వ సం నుండి ఆదాయం 15 గ్రా॥ గోల్డ్ వ్రే. ✆ 88018 03689.

పటమట 2500 S.Ft. 3 B/R ఫ్లాట్ (100 చ.గ. రిజిస్ట్రేషన్) & పటమట 500 చ.గ. స్థలం & గాంధీనగర్ 103 చ.గ. కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 99121 21899.

350 sq yards Residential plot for sale at Gulabi Thota, Vijayawada. ✆ 89858 22714.

విజయవాడ బందరురోడ్డు, కంకిపాడు నందు CRDA ప్లాట్స్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలంగా బ్యాంక్‌లోన్ సౌకర్యంతో కలవు. ✆ 98481 83304.

రాజధానిలో 200 అ॥ సీడ్ యాక్సెస్ రోడ్‌ను ఆనుకొని పెద్ద మద్దూరు నందు CRDA అప్రూవల్‌తో అతి తక్కువ ధరలో సులభ వాయిదాలలో ప్లాట్లు. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 93976 00348.

మంగళగిరి నుండి రాజధాని వైపు గేటెడ్ కమ్యూనిటి వెంచర్‌లో ప్లాట్లు, విల్లాలు, LEPL వారి సౌజన్యంతో శ్రీనిధి ఫేజ్ -1,2,3, లోన్ సౌకర్యం. శ్రీసాయిప్రగతి ఇన్‌ఫ్రా & డెవలపర్స్. ✆ 99661 49858.

1000 S.Ft అపార్ట్‌మెంట్ 40-45 లక్షలు పలుకుతున్న కుంచనపల్లిలో 100 గజా॥ స్థలం కేవలం 16 లక్షలకే 1000 గజాలు అమ్మబడే త్వరపడండి. ✆ 77994 39999.

7 లక్షలు కంటి 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

పరిటాల, కంచికచర్ల, నందిగామలలో హైవే పేసింగ్‌తో ఓపెన్ ప్లాట్లు బ్యాంకు లోన్‌తో CREDAI ప్రాపర్టీషో, స్టాల్ నెం.38, A1 కన్వెన్షన్ సెంటర్ ✆ 63000 92131, 63000 80561, లైఫ్ స్టైల్ హౌసింగ్, విజయవాడ.

మంగళగిరి - హయ్‌ల్యాండ్ & ఎయిమ్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద్ద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/ మాత్రమే. సంప్ర: 99599 53069.

బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు చ॥గ రూ. 4,900/-, 7,900/- మీ సొంతం. సంప్ర: 93906 65999.

నూతన రాజధానికి దగ్గరలో... NH-9, బి.టి.రోడ్ ప్రక్కన AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్ చ॥గ రూ. 1,900/-, 2,900/-, 4,500/-, 6,500/- సంప్ర: 96403 08635.

LEASE

1700 Sq.Ft Office Space/ 3 Bed Room House For Rent, 2nd Floor, Opp Siddhartha Academy, Mogalrajapuram, Vijayawada-10 Contact: 0866-2470789.

TO-LET

అన్ని వసతులు గల 2BHK అపార్ట్‌మెంట్ అయోధ్యనగర్‌లో అద్దెకు కలదు. ప్రభుత్వ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు అయితే మంచిది. కాంటాక్ట్: ✆ 9394292383.

COMMERCIAL

కృష్ణలంక సబ్‌వే దగ్గర గుండు కోటయ్య వీధిలో SFలో 2 BHK 2 AC పూర్తి ఫర్నిచర్‌తో FFలో 1000 అ, BRHAC ఫర్నిచర్‌తో, కారు పార్కింగ్‌తో ఉద్యోగులు, ఆఫీసులు, గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 92908 05154.

WANTED

విజయవాడ టౌన్ మరియు పరిసర ప్రాంతాలలో ప్రముఖ చాయ్ బాబు చాయ్ 'టీ' అవుట్‌లెట్స్‌కి మంచి కమర్షియల్‌లో షాపులు అద్దెకు కావలెను. ✆ 93935 25252, 93930 40404.

VJA లో సూర్యారావు / కస్తూరిబాయి పేట, మొఘల్‌రాజ్‌పురం వున్న ఏరియాలో 2000 to 2500 Sq.Yards కల్గిన ఫ్లోర్ మొత్తం జిమ్ పర్పస్‌కి & కావలెను. ✆ 92477 89351.

JOBS

Gold & Diamond Jewellery Experienced Sales Executives Wanted. Walk-in Interview with Biodata & Photo. Bomaby Jewels Paradise, Next to Sweetmagic, M.G. Road, Vijayawada. ✆ 2473412/ 2483412.

Wanted Marketing Persons with 2-3 Y. Exp. in Plastic Products (P.P. Ropes, Tarpalines etc) Qul: Any Degree, A: 30-35 ✆ 99128 07966. sales.vedavja@gmail.com

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Krishna, Guntur. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

ఇండివిడ్యువల్ హౌసెస్, ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, లేడీ DTP ఆపరేటర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ శాలరీ 20 వేలు + కమీషన్ పద్ధతిపై కావలెను. ✆ 80965 56789.

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ కావలెను. *Contact: స్వగృహఫుడ్స్, బందరురోడ్, విజయవాడ-10 ✆ 99498 45000.*

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు కంప్యూటర్ బిల్లింగ్ ఆపరేటర్స్ కావలెను. అర్హత డిగ్రీ. ★ *స్వగృహఫుడ్స్, M.G. రోడ్డు, VJA-10 ✆ 99498 45000.*

Opening for Fresher/ Exp. Digital Marketer Req Skills Power Point, Excel, MS Office, Word, Internet skills. etc. ✆ 87906 79998.

Home Based Offline from Filling Projects Available Monthly Payments Q: Any Degree Only Females. ✆ 81064 28630, 95538 91525.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Work from Home are you looking for PartTime Job. bbcpro.com ✆ 70957 80343, 72880 52346.

Sudarsan Plylam, MG Road, VJA. Require Exp. Marketing Executives & Salesman. Attractive Salary. ✆ 98481 61112.

Wanted Hotel Receptionist, Restaurant Captain & Marketing Executives @ Mogharajpuram, VJA. ✆ 92474 58906.

Wanted Female for Table Work in Whole Sale Footwear Shop. Q: Inter/ Degree Deepak Footwear, Hanumanpet, VJA. ✆ 92472 72321.

Dollar Mart Required CCTV Technicians. ITI or Diploma Electrical Dept., Female Office Admin & Telecaller. ✆ 88852 45677.

Work From Home/Internet Part Time/Full Time. Interested People call back. ✆ 91338 42074, 95058 68193.

Wanted ★ Lady Teachers 6th-10th Telugu & N.S ★ Office Assistant. Ideal English Medium School, Kasturibaipet, VJA ✆ 6615151

Wanted Lady Accountant with B.Com & Tally 3 Years Experience Needed mail@fortunefeeds.com ✆ 88866 69436.

A Reputed Company Dealing in Industrial Aircompressors Requires Sales Engineers/ Executives, Computer Operators. ✆ 98481 13083.

English Speaking Telecaller (F) & Sales Executives (M) for a MNC Company. Fixed Salary + Incentive. ✆ 93943 93299.

Staff (Girls/ Boys) Required for Food & Beverage Outlet at Life Style Building Attractive Payterms. ✆ 83284 05404, 86397 47404.

Wanted Area Managers, BDM's, Agents, PRO's for Co-Operative Society Bank. Adv: Bank's, NBFC, Chits, Real Estates, LIC. hr8498876999@gmail.com

Real Estate నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన Telecallers కావలెను. ఫిక్స్‌డ్ జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ✆ 90147 51555.

కొటక్ సంస్థలో మేనేజర్స్, టీలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 30 వేలు వరకు + ఇన్సెంటివ్స్ 30 వేలు. వ: 30-65 Yrs. రిటైర్డ్, వ్యాపారస్తులు, గృహిణులకు అవకాశం. Ph: 80745 64287.

విజయవాడలో ప్రముఖ యాడ్ ఏజెన్సీలో కౌరల్‌డ్రా, అడోబ్‌ఇల్లస్ట్రేటర్, ఫోటోషాపులలో 2 సం.ల అనుభవం కలిగిన గ్రాఫిక్ డిజైనర్ కావలెను. సం॥ ✆ 94914 14477.

ప్రముఖ MNC కన్‌స్ట్రక్షన్ కం॥కి VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

వాటర్‌ప్లాంట్ నందు పనిచేయుటకు హౌస్‌కీపింగ్ (F), ఆఫీస్‌బాయ్, మార్కెటింగ్ (M) కావలెను. ఆటోనగర్ 100 అడుగులరోడ్, హిందూఆఫీస్ ప్రక్కన. ✆ 0866-2551955.

విజయవాడలోని ప్రైవేటు బ్యాంకులలో ఉద్యోగాలకు M/F కావలెను. ఖాళీలు: 18, జీతం: 18K - 22K, Q: ఇంటర్ - PG. ✆ 90590 23542, 90529 40550.

పటమట పంటకాలువ రోడ్డులో బీకాం ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ మరియు పికప్‌బాయ్స్ కావలెను. Q: ఇంటర్. ★ జీతం + ఇన్సెంటివ్స్. ✆ 92980 56789.

Airtel సంస్థ నందు పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. Opp. SBI, గాంధీనగర్, విజయవాడ. ✆ 99084 42541, 80997 77577.

రెడీమేడ్ మెన్స్‌వేర్ నందు మార్కెటింగ్ అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కర్నూలు జిల్లాలో పనిచేయుటకు కావలెను. సిద్ధ రెడీమేడ్స్ నంద్యాల, కర్నూలు జిల్లా. Cell: 93922 14856.

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2సం॥ల అనుభవం, విజయవాడలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్స్ పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, విజయవాడ ✆ 7995599940

నాగార్జున సిమెంట్స్ కొండపల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం, 8 గం. డ్యూటీ. OT. ఫ్రీ రూం. క్యాంటీన్ సదుపాయం, నో ఫీజు ✆ 70754 36284, 97035 02634.

నర్సింగ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. అహల్యా IVF సెంటర్. శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. ✆ 98485 90244, 73374 97288.

Vijయ్ ఉన్న Champions Solutions నందు B.Tech, MBA, Degree, నర్సింగ్, M.Tech, ఫార్మసీ వారికి నూతన అవకాశం. P/T(2) F/T (6hr). ✆ 93477 33464.

అర్‌హెడ్స్‌లో పోరం కో-ఆర్డినేటర్‌గా పనిచేయుటకు అభ్యర్థి కావలెను. అర్హత: PG (సోషల్ వర్క్) & 10 సం॥ NGOలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హరిజన, గిరిజనులకు భూమి పంపిణీ మరియు భూమి అభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయవలెను. ఇంగ్లీషులో రిపోర్టు రైటింగ్ మరియు కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి. గ్రామాలలో రెగ్యులర్ ఫీల్డ్ విజిట్స్ చేయవలెను. పై అర్హత ఉన్న అభ్యర్థులు apflr2018@gmail.comకు తమ బయోడేటాను మాకు 7-1-2018 లోపల పంపించవలెను. జీతం: నెలకు 30,000 మరియు 5,000/- ట్రావెల్ అలవెన్స్ ఇవ్వబడును. ✆ 98850 12240, 94401 84545.

సుజన ఏజెన్సీ నందు పనిచేయుటకు హెల్పర్స్, అఫీస్ గార్డ్స్, ఆటో డ్రైవర్లు కావలెను. S.N. పురం, VJA. ✆ 98483 61888.

Airtel కాల్‌సెంటర్‌నందు పనిచేయుటకు Female టెలికాలర్స్ కావలెను. Sal: 8000/- 9.30 AM - 6 PM. ✆ 99855 68871/ 96522 68298.

విజయ బజాజ్, సింగ్‌నగర్ షోరూమ్‌లో పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 99632 58358, 70973 93963.

ప్రింటింగ్ ప్రెస్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రింట్‌హౌస్, అశోక్‌నగర్, విజయవాడ. ✆ 83743 95577.

గొల్లపూడిలో నూతనంగా ప్రారంభిస్తున్న ఐస్‌క్రీం స్టోర్‌నందు పనిచేయుటకు స్టాఫ్ కావలెను. అర్హత: 10+2. Contact: 70132 35960.

సుందరం ఫైనాన్స్ ఏ డివిజన్ ఆఫ్ సుందరం ఫైనాన్స్ లి॥, విజయవాడ బ్రాంచినందు పనిచేయుటకు "సేల్స్ ఎగ్జిక్యూటివ్స్" కావలెను. Q: డిగ్రీ. Sal + TA + Inc. ✆ 94409 09885, 94409 09890.

పనిమనిషి (స్త్రీ)- కావలెను విజయవాడ ఇంటిలోనే ఉంటూ 60సం॥ల ఆడ పేషంటు పనులు & ఇంటి పనులు చేయడానికి మహిళ కావలెను. భోజనం, వసతి, మంచి జీతం: 7330834552.

25 మంది కావలెను ప్రముఖ కంపెనీ కొరకు ★ కేవలం '3' గం॥ మాత్రమే. కాల్‌చేసిన అందరికీ అవకాశం. Q:డిగ్రీ, 22+ ✆ 96525 78824, 99098 68912.

1500/-లకే కంప్యూటర్ శిక్షణ. డి.టి.పి., ఫోటోషాప్, పేజ్‌మేకర్, టైపింగ్ నేర్చిన వెంటనే రూ. 10,000/-ల ఉద్యోగం ఇప్పించబడును. ✆ 91338 87238.

MARKETING / SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, పళని, 9 రో॥ పటో॥ 6300/- 3-18 22-1 ★ కాశీ, గయ, ప్రయాగ, నైమిశారణ్యం, అయోధ్య పటో॥ 6600/- 9 రో॥ 5-3 (నెపాల్ అదనం) సత్యసాయి టూరిజం 7674806567.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹700/-
(5 Lines)
PH: 80087 09525
80080 12644
80087 09526
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

వాగ్వాదం... తోపులాట

ఉద్రిక్త వాతావరణంలో ముగిసిన గ్రామసభ



ఎమ్మెల్యే రక్షణనిధి, సుధారాణి మధ్య వాగ్వాదం



సభలో తెదేపా, వైకాపా వర్గాల నడుమ తోపులాట

పుట్రేల (విస్సన్నపేట), న్యూస్‌టుడే: తెదేపా, వైకాపా వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట, దుర్భాషల నడుమ ఉద్రిక్త వాతావరణంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభను ముగించారు. పుట్రేల జడ్పీ పాఠశాల ప్రాంగణంలో అధికారులు గ్రామసభను నిర్వహించగా, కార్యక్రమానికి శాసన సభ్యుడు కె.రక్షణనిధి హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తుండగా, అర్హులైనవారికి త్వరితగతిన సమస్యలు పరిష్కారం చేయమని కోరుతున్నారు. ఈ క్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు అగ్నిప్రమాదాల్లో కాలిపోయిన గృహాల స్థానంలో పేదలకు ఇళ్లు మంజూరు చేయని విషయమై ఆయన ప్రశ్నించారు. ఒక్క పుట్రేలలోనే ఆరు కుటుంబాలు అగ్నిప్రమాదాల్లో ఇళ్లు కోల్పోయిన పేదలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఉన్న తెదేపా కార్యకర్తలు ఒక్కసారిగా వేదిక వద్దకు దూసుకొచ్చి దుర్భాషలాడుతూ, ఎమ్మెల్యే అధికారులను అవమానిస్తున్నారని వాదనకు దిగారు. నేరుగా ఎమ్మెల్యేనుద్దేశించి, తీవ్ర వ్యాఖ్యలు చేస్తుండటంతో, పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు తెదేపా కార్యకర్తలపైకి దూసుకొచ్చారు. ఇరువర్గాల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకోవటంతో పోలీసులు జోక్యం చేసుకుని, ఇరువర్గాలను శాంతింపజేశారు. తనపైకి దూసుకొచ్చిన తెదేపా కార్యకర్తల్లో చాట్రాయి మండలానికి చెందిన ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఉన్నారని, ఈ విషయమై ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ ఉన్నతాధికారి అయిన వరప్రసాదరావు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రక్షణనిధి ఫిర్యాదు చేశారు. గ్రామసభలో పుట్రేలకు చెందిన గ్రామస్థుల సమస్యలపై అధికారులను వివరణ కోరే అధికారం ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా తనకు ఉందన్నారు. అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉండగా, తెదేపా నేతలు, కార్యకర్తలు విస్సన్నపేట నుంచి వచ్చి, దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. అనంతరం ప్రసంగించిన ఎంపీపీ భూక్యా రాణి మాట్లాడుతూ ప్రతి జన్మభూమి సభకూ పేదలు వచ్చి, సంక్షేమ పథకాలు కోరుతున్నారని, ఏళ్ల తరబడి వారు సభలకు వస్తున్నా, పథకాలు ఎందుకు అందటంలేదన్నారు. దీన్ని ప్రశ్నిస్తే తెదేపా నేతలు, కార్యకర్తలు గొడవకు దిగుతున్నారన్నారు. కొద్దిసేపటికి సభకు హాజరైన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి వేదికపైకి వచ్చి, ప్రసంగించారు. పుట్రేలలో అర్హులైన పేదలందరికీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. గ్రామంలో దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారులకు గృహాలు, సామాజిక మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నానని సభాముఖంగా ఆమె ప్రకటించారు. ఈ విషయమై ఎమ్మెల్యే రక్షణనిధి కల్పించుకుని, ఇక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, ప్రొటోకాల్‌ను సైతం లెక్కచేయకుండా సుధారాణి హామీ ఇవ్వటాన్ని తప్పు బట్టారు. తాను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలినని సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేయగా, అందుకు సంబంధించిన సమస్యలు పరిష్కరించుకోకుండా, జన్మభూమి సభల్లో హామీలు ఇవ్వటం తగదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య వాదన పెరిగి, ఇరువర్గాల నడుమ ఘర్షణ జరిగే ప్రమాదం తలెత్తటంతో ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు సభను ముగిస్తున్నట్లు ప్రకటించి, మైక్‌లు ఆపించారు. దీంతో ఎమ్మెల్యే సభ నుంచి వెళ్లిపోగా, సుధారాణి పలు పథకాల లబ్ధిదారులకు వాటి ఫలాలను అందజేశారు. సభలో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా ధనలక్ష్మితో పాటు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌కు నలుగురు కొత్త ఏసీపీలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్త బదిలీల్లో భాగంగా విజయవాడ పోలీస్ కమిషనరేట్‌కు నలుగురు కొత్త ఏసీపీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ సిటీ ట్రైనింగ్ సెంటరు ఏసీపీగా ఎస్.వెంకటరావును నియమించారు. ఈయనతో పాటు మరో ముగ్గురు ఏసీపీలు జి.ఉదయ్ కుమార్, షేక్ మక్బూల్, లాల్ అహ్మద్ షేక్‌లను విజయవాడ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన కొత్త ఏసీపీ పోస్టుల్లో నియమించారు.

క్రైం ఏడీసీపీగా షేక్ ష్రీన్‌బేగం బాధ్యతల స్వీకరణ

విజయవాడ క్రైం ఏడీసీపీగా షేక్ ష్రీన్‌బేగం గురువారం బాధ్యతలు స్వీకరించారు. క్రైం ఏడీసీపీ రామకోటేశ్వరరావు పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు. గత నెలలో జరిగిన బదిలీల్లో క్రైం ఏడీసీపీ పోస్టులో షేక్ ష్రీన్‌బేగంను నియమించారు. గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆమె డీసీపీలు ఇతర అధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

అత్యాచార ఘటనపై కేసు నమోదు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటనపై తాలూకా స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గిలకలదిండికి చెందిన బాలిక తన తల్లితో కలిసి పనుల నిమిత్తం ఈనెల 2వ తేదీన మేనమామ ఇంటికి వచ్చింది. 3వ తేదీన మేనమామ, తల్లి పనులకు వెళ్లగా ఇంట్లో ఉన్న ఆ బాలికపై అదే గ్రామానికి చెందిన ఇరువురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరికి ఏడేళ్ల జైలు

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: హత్యాయత్నం కేసులో నిందితునికి ఏడేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానాను విధిస్తూ మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి బబిత గురువారం తీర్పు చెప్పారు. భవానీపురం ప్రాంతానికి చెందిన బాధితురాలు వై.కృష్ణవేణి స్థానికంగా టిఫిన్ బండి నడుపుకుంటూ జీవనాన్ని సాగించేవారు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన బాధితురాలి తమ్ముని ద్వారా పరిచయమైన ఏసుపోగు డానియల్(37)కు ఆమె రూ. 15 వేలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇవ్వాలని పలుమార్లు కోరినా చెల్లించలేదు. 2015 జూన్ 27న బాధితురాలు మార్కెట్‌కు ఆటోలో వెళుతుండగా డానియల్ వచ్చి తనకు ఇబ్రహీంపట్నంలో ఉండే ఓ వ్యక్తి సొమ్ము ఇవ్వాలని ఆ డబ్బులు వస్తే నీకు ఇస్తానని నమ్మబలికాడు. ఆమెతో పాటు ఆటోలో వెళుతున్న సమయంలో నల్లకుంట సమీపంలో బ్లేడుతో బాధితురాలి మెడ మీద కోసి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో బాధితురాలు భవానీపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు డానియల్‌ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో 10 మంది సాక్ష్యాన్ని ఆ న్యాయస్థాన ఏపీపీ గరిమెళ్ళ దైవప్రసాద్ న్యాయస్థానంలో నమోదు చేయించారు. అనంతరం కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితునిపై నేరారోపణ రుజువు కావడంతో ఏడేళ్ల జైలు, జరిమానాను విధించారు.

అత్తను హతమార్చిన అల్లుడు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే : అత్తను హతమార్చిన అల్లుడిని పోలీసులు అరెస్టు చేశారు. హనుమాన్‌జంక్షన్ సీఐ వై.వి.వి.ఎల్.నాయుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. ఆగిరిపల్లి మండలం ఎం.సూరవరం గ్రామానికి చెందిన జక్కుల ఏసుబాబు(28)కు ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన చాటరాతి మనీషాతో మూడున్నర సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావటంతో.. మనీష తన పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో జనవరి 1వ తేదీన బండారుగూడెం చర్చిలో ప్రార్థనలు నిర్వహించే మొక్కు ఉందంటూ ఏసుబాబు తన భార్య మనీషాను పిలిచాడు. దీంతో ఆమె తల్లి చాటరాతి లక్ష్మి(40), బాబాయి శెట్టి రంగారావుతో కలిసి ద్విచక్రవాహనంపై ఎం.సూరవరం వచ్చింది. ప్రార్థనలు అనంతరం అదే రోజు సాయంత్రం తిరిగి మనీషా, కుమారుడు, తల్లి లక్ష్మి, బాబాయి రంగారావుతో కలిసి ద్విచక్రవాహనంపై గోపవరం బయలుదేరింది. కుమారుడిని తనతో ఉంచాలని ఏసుబాబు కోరినా.. వారు తీసుకెళ్లిపోయారు. భార్యను తనతో కాపురం చేయనివ్వకుండా అత్త లక్ష్మి అడ్డుపడుతోందని ఎప్పటి నుంచో ఆయన కక్ష పెంచుకున్నాడు. దీంతో మరో ద్విచక్ర వాహనంపై వారిని వెంబడించాడు. కొమ్మూరు చెరువు కట్ట వద్దకు రాగానే బాబుని చూడాలి బండి ఆపమని కోరారు. వారు బండి ఆపేలోపు తనతో తెచ్చుకున్న కత్తితో అత్త లక్ష్మిపై విచక్షణారహితంగా దాడిచేశాడు. తీవ్ర గాయాలతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి మరిది శెట్టి రంగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 11 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు. నిందితుడు ఏసుబాబును అరెస్టుచేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై ఎం.లక్ష్మణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మృతిచెందిన నీలాంబరం

మండవల్లి, న్యూస్‌టుడే: చేపల చెరువుపై కాపలా ఉంటున్న వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందడంపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ చంటిబాబు తెలిపారు. నూజివీడు మండలం జంగన్నగూడేనికి చెందిన ఉయ్యూరు నీలాంబరం (45) భైరవపట్నానికి చెందిన ఓ రైతు చెరువుపై వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం చెరువులో మేత వేసి అనంతరం కడుపు నొప్పిగా ఉందని తన కుమారుడు అశోక్‌కు తెలపగా వెంటనే గుమాస్తా సాయంతో కైకలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై మృతుని కుమారుడు అశోక్ ఫిర్యాదుపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహానికి కైకలూరు ప్రైవేటు ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 86 రిటైల్ ధర - 108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 89, 96, 106 చికెన్ విత్ స్కిన్- 172, చికెన్ స్కిన్‌లెస్- 182

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.88 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

చికిత్స పొందుతూ మృతి



బాషా

కేసరపల్లి (గన్నవరం), న్యూస్‌టుడే : ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు గన్నవరం పోలీసులు తెలిపారు. సేకరించిన వివరాల మేరకు.. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై కేసరపల్లిలో బుధవారం రాత్రి రోడ్డు దాటుతున్న ద్విచక్ర వాహనాన్ని ఏలూరు నుంచి విజయవాడ వైపు వెళుతున్న లారీ బలంగా ఢీకొంది. ద్విచక్రవాహనంపై ఉన్న విజయవాడ రామకృష్ణాపురం వాసి షేక్ బాషా(39) గాయపడ్డాడు. అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బాషా డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆగిరిపల్లిలో తెలిసిన యువకుడు సాయికిరణ్‌తో కలిసి కంకిపాడు మండలం గోసాలలో ఓ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. సాయికిరణ్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



విద్యాభివృద్ధికి ఉపకారం

వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ఉపకార వేతనాలను మంజూరు చేస్తోంది. 9వ తరగతి నుంచి ఆపై చదువుకుంటున్న పిల్లలందరికీ ఇవి అందజేయాలని నిర్ణయించింది. వీటిని పొందాలంటే నేరుగా బీసీ సంక్షేమ శాఖకు కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవాలి.

విస్సన్నపేట, న్యూస్‌టుడే

జిల్లావ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ఉపకార వేతనాలు అందించే దిశగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పాఠశాలల్లో 9,10వ తరగతులు, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై విద్యనభ్యసించే వారికి వీటిని అందజేయాలని నిర్ణయించారు. పదో తరగతి అనంతరం వృత్తి విద్యాకోర్సులైన పాలిటెక్నిక్, ఐటీఐ వంటివి చదివే వారికీ వీటిని పొందే అవకాశం కల్పించారు. ఇంటి వద్ద నుంచి కళాశాలకు వచ్చేవారు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంలో ఉంటూ విద్యనభ్యసించేవారిగా విద్యార్థులను విభజించి, వారి ఖాతాలకే నేరుగా ఉపకార వేతనాలను జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు బీసీ సంక్షేమ శాఖాధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 9,10 తరగతులు చదివేవారు సుమారు 2వేల మంది వరకు ఉండగా, ఇంటర్మీడియట్, వృత్తి విద్య, పీజీ విద్యార్థులు సుమారు మరో 10వేల వరకు ఉంటారని అధికారులు చెప్పారు.

ఎవరికి ఎంత.?

9, 10 తరగతుల విద్యార్థులు ఇంటి వద్ద నుంచి పాఠశాలకు వెళ్లినా, వసతి గృహంలో వసతి పొందుతూ విద్యను కొనసాగించినా వారికి ఏడాదికి రూ.1,050 చొప్పున వారి ఖాతాలకు జమ చేయనున్నారు. ఇంటర్మీడియట్, ఆపై చదివేవారికి కళాశాలలో నమోదయ్యే హాజరు ఆధారంగా వసతి గృహ విద్యార్థులు, ఇంటి వద్ద నుంచి కళాశాలకు వెళ్లే వారుగా విభజించి, ఉపకార వేతనాలు అందజేస్తారు.

కోర్సు	ఇంటి వద్ద నుంచి కళాశాలకు వెళ్తే (నెలకు)	వసతి గృహ విద్యార్థులైతే (నెలకు)
ఇంటర్మీడియట్	రూ.182	రూ.325
పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ	రూ.240	రూ.325
ఎంబీఏ, పీజీ, బీఈడీ ఇంజినీరింగ్, ఎంటెక్	రూ.429	రూ.442



దరఖాస్తులు స్వీకరిస్తున్నాం


బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో అందుబాటులో ఉంచాం. అంతేకాక ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి గ్రామసభల్లోనూ మాశాఖ అధికారులు అందుబాటులో ఉండి, దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆన్‌లైన్ లోనూ అర్జీలు తీసుకునేలా చర్యలు తీసుకున్నాం. త్వరలో అర్హులైన విద్యార్థులందరి ఖాతాల్లోకి నగదు జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. – కె.అక్కారావు, బీసీ సంక్షేమ శాఖాధికారి



పండు.. ఆరోగ్యం మెండు..

సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలంటే శరీరానికి అవసరమైన పోషక విలువలు, విటమిన్లతో కూడిన ఆహారం అవసరం. సమపాళ్లలో పండ్లు తీసుకోకపోయినా అనారోగ్య సమస్యలతో పాటు నిస్సత్తువ ఆవహిస్తుంది. సహజంగా కాలానుగుణంగా లభించే పండ్లు తినడం వల్ల శరీరానికి ఎంతో ఉపకరిస్తుంది. ఇటీవల కాలంలో మన దగ్గర దొరికే పండ్లతో పాటు విదేశీ పండ్ల వినియోగం బాగా పెరిగింది. అవేంటో చూద్దాం..






స్ట్రాబెర్రీ: విదేశాలతోపాటు మన వద్ద పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధికంగా ఉంటాయి.

చెర్రీ: ఇందులో కార్బొహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.

అరటి




❖ జిల్లాలోని చాట్రాయి, ముసునూరు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, డెల్టాలోని పలు మండలాల్లో 800 హెక్టార్లలో అరటి సాగు చేస్తున్నారు. హెక్టారుకు సగటున 30 గెలల వరకు దిగుబడి రావటం, గిట్టుబాటు ధర లభిస్తోంది. స్థానిక అవసరాలకు సరిపోకపోవటంతో ఇతర ప్రాంతాల నుంచి అరటి దిగుమతి చేసుకుంటున్నారు. ఇటాలియన్ పరిశోధకులు జరిపిన అధ్యయనంలో రోజుకు మూడు అరటి పండ్లు తినేవారిలో హృద్రోగ సమస్యలు తగ్గుముఖం పట్టాయని తేలింది. రోజూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం తరువాత అరటి పండ్లు తినటం వల్ల శరీరంలోని పొటాషియం శాతాన్ని తగ్గిస్తుంది. మెదడు, రక్త సంబంధిత రోగాలను 21 శాతం వరకు నివారించవచ్చని పరిశోధకులు వెల్లడిస్తున్నారు. గుండెపోటు, రక్తపోటు తగ్గించుకునేందుకు అరటి మంచి మార్గం అంటూ పరిశోధనలు చెబుతున్నాయి. అరటి పండు ఆందోళనను నియంత్రిస్తుంది.

దీనిలో నీరు 70 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 27 గ్రాములు, కాల్షియం 17 గ్రాములు, ఫాస్పరస్ 36 మిల్లీగ్రాములు, కెరోటిన్ 78 మైక్రో గ్రాములు, శక్తి 116 కేలరీలు లభిస్తాయి.

సపోటా

❖ మైలవరం, నూజివీడు నియోజకవర్గాల పరిధిలో 60 హెక్టార్లలో సపోటా సాగు చేస్తుండగా సగటు దిగుబడి 10 టన్నుల వరకు వస్తోంది.

నీరు 75 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 22 గ్రాములు, కాల్షియం 28 గ్రాములు, ఫాస్పరస్ 27 మిల్లీగ్రాములు, కెరోటిన్ 97 మైక్రో గ్రాములు, పీచు 3 గ్రాములు, విటమిన్ సి 6 గ్రాములు, శక్తి 98 కేలరీలు లభిస్తాయి. ఇది జీర్ణశక్తికి, మలబద్ధక నివారణకు, ఎముకల పటిష్టానికి, కంటి ఆరోగ్యానికి ఉపకరిస్తుంది.



జిల్లాలో పెరిగిన వినియోగం

తిరువూరు, న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా 1,07,175 హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం నమోదవుతోంది. రాష్ట్రీయ కృషి వికాస యోజన కింద పండ్ల తోటల పునరుద్ధరణ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మామిడి సాగుకు హెక్టారుకు రూ.7,980, జామ తోటలకు రూ.17,599, నిమ్మతోటలకు రూ.9,602, అరిటికి రూ.30,739, బొప్పాయికి రూ.18,487 చొప్పున రాయితీ మంజూరు చేస్తోంది. యాంత్రీకరణ పథకం కింద రాయితీతో యంత్రసామగ్రిని మంజూరు చేస్తోంది. ఇవి కాక తుంపర, బిందు సేద్యం పరికరాలను రాయితీపై సరఫరా చేస్తోంది.

❖ ఈ ఏడాది నుంచి జిల్లాలో దానిమ్మ సాగు చేపట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అందిపుచ్చుకుని జిల్లా వ్యాప్తంగా 50 హెక్టార్లలో సాగు ప్రారంభించారు.

❖ రేగుపంట జిల్లా వ్యాప్తంగా 60 హెక్టార్లలో సాగవుతోంది. సగటున హెక్టారుకు 10 టన్నుల చొప్పున దిగుబడి వస్తోంది. మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో సాగు చేస్తున్నారు. స్థానిక వినియోగంతో పాటు పొరుగున ఉన్న నగరాలు, పట్టణాలకు ఎగుమతి చేస్తున్నారు.



మామిడి

❖ మామిడి ప్రధానంగా పశ్చిమకృష్ణా పరిధిలో సాగవుతోంది. నూజివీడు, తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల పరిధిలో 80 వేల హెక్టార్లలో సాగవుతోంది. హెక్టారుకు సగటు దిగుబడి 12 టన్నుల వరకు వస్తోంది. స్థానిక వినియోగంతో పాటు ఎగుమతులు మెరుగుపడ్డాయి. నున్న నుంచి దిల్లీ, హైదరాబాద్, అహ్మదాబాద్, భూపాల్, నేపాల్‌కు రైతులే నేరుగా ఎగుమతి చేస్తున్నారు.

మధురఫలం మామిడి : మధుర ఫలంగా పిలిచే మామిడి పండు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యపరమైన ఉపయోగాలను కలిగి ఉండటం వల్ల పండ్లలో రారాజుగా అభివర్ణిస్తారు. ఇది క్వెర్సిటిన్, ఐసోక్వెర్సిటిన్, ఆస్ట్రగాలిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్స్ కలిగి ఉండటం వల్ల క్యాన్సర్ కారకాలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. కొవ్వు పదార్థాలను సమపాళ్లలో ఉంచుతూ చర్మాన్ని సురక్షితంగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది.

నీరు 31 గ్రాములు, ఖనిజ లవణాలు 0.4 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 17 గ్రాములు, కాల్షియం 14 గ్రాములు, ఫాస్పరస్ 16 మిల్లీగ్రాములు, కెరోటిన్ 2,743 మైక్రో గ్రాములు, శక్తి 74 కేలరీలు, విటమిన్ సి 10 మిల్లీగ్రాములు ఉంటాయి.

డిమాండ్‌కు సరిపడా లేని ఉత్పత్తి

అందరికీ అవసరం పుచ్చకాయ

పశ్చిమకృష్ణా పరిధిలో 60 హెక్టార్లలో పుచ్చ సాగు విస్తీర్ణం నమోదైంది. హెక్టారుకు సగటు దిగుబడి 30 టన్నుల వరకు లభిస్తోంది. స్థానిక అవసరాలకే సరిపోతుండటం వల్ల ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.

పుచ్చకాయ నమ్మలేని విధంగా ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. రక్తపీడనాన్ని తగ్గిస్తుంది. శరీరానికి అవసరమైన నీటిని సమన్వయ పరుస్తుంది. అతి తక్కువ క్యాలరీలు ఉండడం, కొవ్వు పదార్థాలు లేకపోవటం వల్ల శరీరానికి మేలు చేకూర్చుతుంది. పుచ్చ ముక్క తిన్న తరువాత ఐదు నిమిషాలకు శరీరాన్ని చల్లబరిచే గుణం దీని ప్రత్యేకత. దీర్ఘకాలిక రుగ్మతలతో బాధపడేవారు సైతం, వయసుతో సంబంధం లేకుండా తీసుకునేది పుచ్చకాయ మాత్రమే. విరివిగా తీసుకోవడం వల్ల రక్తహీనతను తగ్గిస్తుంది.

దీనిలో నీరు 96 గ్రాములు, కాల్షియం 11 గ్రాములు, ఫాస్పరస్ 12 మిల్లీగ్రాములు, ఐరన్ 8 గ్రాములు ఉంటాయి.

● *డ్రాగన్:* క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్పరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సరును నియంత్రిస్తుంది.

జామ

❖ జిల్లాలో జామ రెండు వేల హెక్టార్లలో సాగు చేస్తుండగా, మరికొందరు రైతులు జామ మొక్కలు నాటేందుకు ఉద్యానశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. సగటు దిగుబడి 10 టన్నుల వరకు వస్తుండగా, గతంతో పోల్చితే జామ వినియోగం పెరిగింది. ఎగుమతులు మెరుగుపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రజల డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి సాధించటానికి సాగు విస్తీర్ణం మరింత పెరగాల్సి ఉంది.

కొరికే తినాలి : జామపండు రక్తంలోని చక్కెర స్థాయిలను నెమ్మదిగా గ్రహించేలా సహాయపడుతుంది. ఎక్కువగా ఫైబర్ కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్థులకు మంచి ఆహారం. రక్తపీడనాన్ని నియంత్రించటమే కాకుండా థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయటానికి దోహదం చేస్తుంది. జామ పండును కొరికి తినటం వల్ల దంత సంబంధిత సమస్యలను అధిగమించటానికి వీలుంది. నోటి దుర్వాసన నుంచి ఉపశమనం లభిస్తుంది. జామను ఔషధపరమైన గుణాలు కలిగిన పండుగా పరిగణిస్తారు. కొలెస్ట్రాల్‌ను, యూరిక్ ఆమ్ల గాఢతను తగ్గించటంలో ఉపకరిస్తుంది.

నీరు 82 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 11 గ్రాములు, కాల్షియం 10 గ్రాములు, ఫాస్పరస్ 28 మిల్లీగ్రాములు, విటమిన్ సి 212 మిల్లీగ్రాములు, శక్తి 51 కేలరీలు ఉంటాయి.

బొప్పాయి దేవదూత

జిల్లా వ్యాప్తంగా బొప్పాయి 300 హెక్టార్లలో సాగవుతోంది. హెక్టారుకు 40 టన్నుల వరకు దిగుబడి రావటంతో పాటు ఆశించిన ధర లభిస్తుండటం, మార్కెట్‌లో డిమాండ్‌తో ప్రతి ఏటా సాగు విస్తీర్ణం పెరుగుతోంది. విజయవాడ పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా రోజుకు సగటున 10 వేల టన్నుల పండ్లను వినియోగిస్తున్నారు. కొన్నేళ్లతో పోల్చితే ప్రస్తుతం వినియోగం మరింత పెరిగింది.

బొప్పాయి పండును చాలా మంది దేవదూతగా అభివర్ణిస్తారు. ఎక్కువగా పోషకాలు, జీర్ణక్రియ ఎంజైమ్‌లు ఇలా ఎన్నో వైద్యపరమైన కారకాలను కలిగి ఉంది. ఎంజైమ్‌లను కలిగి ఉండటం వల్ల జీర్ణక్రియలో ప్రొటీన్లు సులభంగా జీర్ణం కావటానికి, సుఖ విరోచనానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది.

నీరు 91 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 8 గ్రాములు, కాల్షియం 17 గ్రాములు, ఫాస్పరస్ 13 మిల్లీగ్రాములు, కెరోటిన్ 666 మైక్రో గ్రాములు, విటమిన్ సి 27 మిల్లీగ్రాములు, శక్తి 32 కేలరీలు ఉంటాయి.

● **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



● **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ.3వేల వరకు అమ్ముడుపోతోంది.



● **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



బాగా శుభ్రం చేసిన తర్వాతే..

చాలా పండ్లు విదేశాల వస్తున్నాయి. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.



శరీర చల్లదనానికి..

ఈ ఏడాది శీతాకాలంలోనే పగటి ఎండ తీవ్రత పెరిగింది. సాధారణ ఉష్ణోగ్రతలతో పోల్చితే రెండు, మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతూ ఉంది. మూడు నెలలుగా వరుణుడు ముఖం చాటేసిన నేపథ్యంలో వేసవిలో మరింత ఉష్ణోగ్రత పెరగటానికి అవకాశం ఉందని భావిస్తున్నారు. శరీరం చల్లగా ఉండటానికి మనం తీసుకునే ఆహారమే దోహదం చేయనుంది. శీతలపానీయాలు తాగటం వల్ల మరింత డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. పాలకూర, ముల్లంగి, ఉల్లి, బీట్‌రూట్, అనాస, మామిడి, పుచ్చ, కర్బూజ వంటి తాజా పండ్లు తినటం వల్ల శరీరంలోని వేడిని తగ్గించటానికి వీలుంది. – డాక్టర్ తాళ్లూరి రామకోటేశ్వరరావు, తిరువూరు



బల్లిపర్రులో శిక్షణ ఇస్తున్న శిక్షకుడు

ఆత్మరక్షణ... ఆత్మవిశ్వాసం!

పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ

కొనసాగుతున్న తరగతులు

- దేశంలో బాలికలకు సమగ్ర విద్యను అందించటంకన్నా మించిన పెట్టుబడి లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ఆత్మరక్షణ విద్య, ఆత్మవిశ్వాసం, మానసిక సమతుల్యత వంటి నైపుణ్యాలు పెంపొందించటం ద్వారా వారి సమగ్ర అభివద్ధికి కృషి చేస్తున్నాం. – **ఆదిత్యనాథ్‌దాస్, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ**
- దేశ రాజధాని దిల్లీలో నిర్భయ సంఘటన, స్త్రీలపై లైంగిక వేధింపులు, లింగ వివక్షపై సమరశంఖం పూరించి మహిళా సాధికారిత సాధించాల్సిన దృష్ట్యా ఆత్మరక్షణ విద్యను ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో ప్రవేశపెట్టాం. ఈ శిక్షణ బాలికల్లో జీవన నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించి జీవితంలో ఎదురయ్యే ఆటంకాల్ని అధిగమించటానికి ఉపయోగపడుతుంది. – **కె.సంధ్యారాణి, కమిషనర్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ**
- యుద్ధకళల అంతిమ లక్ష్యం గెలుపో, ఓటమో కాదు.. అభ్యసించే వారి వ్యక్తిత్వానికి పరిపూర్ణత చేకూర్చడమే. – **గిచిన్‌పునకోషి, కరాటే శిక్షకుడు**

న్యూస్‌టుడే – పెడన గ్రామీణం

జిల్లాలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్‌ఎంఎస్‌ఏ) ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 8, 9 తరగతులు చదువుతున్న బాలికలకు కరాటే (ఆత్మరక్షణ విద్య)లో శిక్షణ ఇస్తున్నారు. గత ఏడాది నవంబరులో ఈ శిక్షణ ప్రాంభం అయింది. దాడుల్ని ఎదుర్కొనేందుకు, శరీర కదలికల్ని ఎక్కడ, ఎప్పుడు ఎలా ఉపయోగించాలో బాలికలకు నేర్పిస్తున్నారు.. దాడులు సంభవించినప్పుడు ప్రమాదాలకు గురికాకుండా వాటిని ముందుగానే ఎలా అంచనా వేయాలో ప్రయోగపూర్వకంగా నిపుణులు శిక్షణ ఇస్తున్నారు. బాలికలు మానసికంగా, శారీరకంగా జరగబోయే ప్రమాదాన్ని గుర్తించి దాడి తీవ్రతను నిర్వీర్యం చేయటమే శిక్షణ ముఖ్యోద్దేశం. ఇందుకు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు, వ్యాయామోపాధ్యాయులకు శిక్షకులకు బాధ్యతల్ని అప్పగించారు.

ప్రయివేటు మార్షల్ ఆర్ట్స్ సంస్థకు బాధ్యతలు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో బాలికలకు కరాటే నేర్పించటానికి ఒక ప్రయివేటు మార్షల్ ఆర్ట్సు సంస్థకు విద్యాశాఖ బాధ్యతల్ని అప్పగించింది. జిల్లాలో 50 మండలాల్లో గత ఏడాది నవంబరు 13న శిక్షణ ప్రారంభమయ్యింది. వారానికి రెండు తరగతుల చొప్పున 16 తరగతుల్లో కరాటేలో ప్రాథమిక నైపుణ్యాలు నేర్పించాల్సి ఉంది. జిల్లాలోని 50 మండలాల్లో 25 మంది బ్లాక్ బెల్ట్ సాధించిన వారు దరఖాస్తు చేయగా.. వీరిలో 8 మందిని ఎంపిక చేసి మండలాలకు కేటాయించారు .ఆర్‌ఎంఎస్‌ఏ ఒక్కో శిక్షకుడికి మొత్తం కార్యక్రమానికి రూ.10 వేలు వేతనం ఇస్తామని ప్రకటించింది. శిక్షణకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకున్న సంస్థ రవాణా భత్యం అందిస్తామని ప్రకటించినట్లు శిక్షకులు చెబుతున్నారు.

శిక్షణ లక్ష్యాలు ఇవీ..

బాలికలపై జరుగుతున్న దాడుల్ని ఎదుర్కొనేలా శారీరక, మానసిక శక్తుల్ని పెంపొందించటం శిక్షణ ప్రధాన లక్ష్యం. బాలికల్లో ఆత్మవిశ్వాసం పాదుకొల్పడం, సమాజం పట్ల దృక్పథంలో మార్పు, శారీరక, మానసిక ప్రవర్తనలో సానుకూల మార్పునకు దోహదం చేస్తుందని భావిస్తున్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే భయం, సిగ్గు, అనవసర కోపం ప్రదర్శించడం, తదితర అడ్డంకుల్ని అధిగమించేందుకు ఉపయుక్తమవుతుంది. వారిశక్తి మీద వారికి నమ్మకం కలిగించి, తమను తాము రక్షించుకోగలమన్న నమ్మకాన్ని పెంపొందించుకోవటానికి శిక్షణ దోహదపడుతుందన్న భావనతో శిక్షణ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. దీనికి సంబంధించి బాలికలకు కరదీపికలు అందజేశారు. ఆత్మరక్షణకు సంబంధించిన సచిత్ర కథనాలు 26 భాగాలుగా ఇచ్చారు.

స్వీయ నియంత్రణ...



పిల్లలు ఆత్మరక్షణ మెలకువలు నేర్చుకోవడంతో పాటు దృఢంగా తయారవుతారు. కండ పుష్టి ద్వారా అదనపు శక్తి లభిస్తుంది. మెరుగైన ఏకాగ్రత, ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. స్వీయనియంత్రణ సాధించటంతో పాటు క్రమశిక్షణ అలవడుతుంది. బంటుమిల్లి మండలంలోని 8 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్వయంగా కరాటే బోధిస్తున్నాను. జిల్లాకు ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు ఇచ్చారు. – **ఎస్.వెంకటేశ్వరరావు, ఆత్మరక్షణ కోర్సు జిల్లా ఇన్‌ఛార్జి**

స్పందన బాగుంది...



పెడన మండలంలో మొత్తం 8, 9 తరగతులల్లో 243 మంది బాలికలు ఉన్నారు. వీరికి శిక్షణ ప్రారంభించాం. బల్లిపర్రు గురుకులంతో పాటు మరో ఏడు జడ్పీ పాఠశాల్లో శిక్షణ ప్రారంభించాను. చెన్నూరు, బల్లిపర్రులో స్పందన బాగుంది. ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవేర్చే దిశగా శిక్షణ ఇస్తున్నాం. – **ఎ.హరికృష్ణ, పెడన మండల శిక్షకుడు, బ్లాక్ బెల్ట్ సాధకుడు**

సంప్రదాయ హొయలు





ఒకపక్క సంప్రదాయ దుస్తులతో.. మరోవైపు హొయలొలికిస్తూ.. క్యాట్‌వాక్, వివిధ విచిత్ర వేషధారణలతో మహిళలు ఆకట్టుకున్నారు. మచిలీపట్నంలోని శ్రీనివాసా కల్యాణ మండపంలో బంధన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు ఆహూతులను అలరించాయి. గురువారం మహిళలు ఆకట్టుకునే వస్త్రధారణతో హాజరుకావడం కార్యక్రమానికి వన్నెతెచ్చింది. తోటి మహిళలు వారిని చప్పట్లతో ప్రోత్సహించడంతో సందడి నెలకొంది. – గొడుగుపేట(మచిలీపట్నం),న్యూస్‌టుడే

అచ్చంగా మన.. నాణెం




అక్షర పేరుతో ముద్రించిన పోస్టల్ స్టాంపులు

ఒకరికి పురాతన నాణేలు.. మరొకరికి విదేశాల కరెన్సీ... ఇంకొకరికి స్టాంపుల సేకరణ అలవాటు ఉంటుంది. ఈ కోవలోకే వస్తుంది ఆరో తరగతి చదువుతున్న అక్షర. విజయవాడకు చెందిన వి.అక్షర పోరంకిలోని వికాస్ విద్యావనంలో ఆరో తరగతి చదువుతోంది. ఇప్పటివరకు సుమారు వంద రకాల నాణేలు, కరెన్సీ నోట్లను సేకరించింది. వాటిలో మన దేశంలో ప్రత్యేక సందర్భాల్లో ముద్రించిన ప్రత్యేక నాణేలతో పాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలు, సింగపూర్, నేపాల్, కెనడా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ ఇలా పలు దేశాలకు చెందినవి ఉన్నాయి. భవిష్యత్తులో వీటిని ప్రదర్శించాలన్నది తన అభిలాష.

ప్రత్యేక సందర్భాల్లో ముద్రితం : మన దేశంలో బయటి మార్కెట్‌లో చలామణిలో లేకపోయినా, ప్రత్యేక సందర్భాల్లో కొన్ని నాణేలు ముద్రిస్తుంటారు. ముంబయి, కోల్‌కతాలోని మింట్‌లలో వీటి ముద్రణ జరుగుతుంది. అలాంటి వాటిని సేకరించడంపై అక్షర ఆసక్తి చూపుతోంది. ఇండియన్ రైల్వే, ఇండియన్ పోస్టల్ 150 ఏళ్ల సందర్భంగా రూ.100ల నాణేన్ని ప్రత్యేకంగా ముద్రించారు. అప్పటి నుంచి పాపకు వాటిపై మక్కువ ఏర్పడింది. ఇలా ఇప్పటివరకు 10, 20, 50, 60, 75, 125, 150, 500, 1000 రూపాయల నాణేలను సేకరించింది. అంతేగాదండోయ్ 'మై పోస్టల్ స్టాంప్' పేరుతో తన ఫొటోతో కూడిన పోస్టల్ స్టాంప్‌ను తీసుకొని తన అభిరుచిని ఇలా చాటుకుంటోంది.





75 రూపాయల నాణేలు

ప్రత్యేక నాణేలను ఇలా తీసుకోవాలి : దేశంలో వివిధ ప్రత్యేక సందర్భాల్లో ముద్రించే నాణేలను బయట మార్కెట్‌లోకి విడుదల చేయరు. వాటిని అచ్చు వేయడానికి ముందు అంతర్జాలంలో పెట్టడంతో పాటు, పేపరు ప్రకటనలు ఇస్తారు. అది చూసి బుక్ చేసుకోవాలి. నాణేలు మన దగ్గరకు వచ్చేసరికి 6 నుంచి 18 నెలలు అవుతుంది. స్పీడ్ పోస్టులో పంపుతారు. వాటి విలువ కంటే ఎక్కువ ధర చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం దగ్గర కాకుండా బయట కొనాలంటే ఇంకా ఎక్కువ ఖరీదు ఉంటుంది. – **ఈనాడు డిజిటల్, విజయవాడ**

JUNIOR INTER Chemistry

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

ప్రతిభ

What is 'Compressibility factor'?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\ nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\ \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

$Z = 1. \qquad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $O\underline{F_2}$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O_2}$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $O\underline{F_2}$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\ N_2$

$N_1 = \frac{V_2\ N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: Intensive property: The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: $\Delta G° = -2.303$ RTlog K_c

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: Entropy: The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\ (g) + 3\ H_2\ (g) \rightleftharpoons 2\ NH_3\ (g)$



Writer: ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\ (s) \rightleftharpoons CaO\ (s) + CO_2\ (g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

$pH = -\log [5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\ (10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log \frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log \frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: Acidic: $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

ఇంటింటికి మరుగుదొడ్డి తప్పనిసరి

కలెక్టర్ లక్ష్మీకాంతం



వ్యాసరచన పోటీల్లో విద్యార్థి సమాధాన పత్రంపై సంతకం చేస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పామర్రు, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకుని వాడుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. గురువారం స్థానిక కంచర్ల రామారావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ₹ 900 కోట్లు స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణాలుగా అందించామన్నారు. జిల్లాకు 45వేల మందికి పింఛన్లు, 20వేల మందికి రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రాజ్యలక్ష్మి, గుడివాడ డీవైఈవో కమలకుమారి, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.పద్మజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ టి.శ్రీనివాసరావు, వల్లూరుపల్లి గణేష్, పి.శారద, వి.వి.ఎస్.ప్రసాద్, మల్లెల బాబూరావు, ఎంఈఓ పి.విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ లాజరస్, వార్డు సభ్యురాలు పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

పదిలో నూరుశాతం ఫలితాలే లక్ష్యం



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారిణి రాజ్యలక్ష్మి

పామర్రు, న్యూస్‌టుడే: ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నూరుశాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక కంచర్ల రామారావు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు త్రిశూల సూత్రానికి కావాల్సిన పూర్తి సమాచారం కార్యాలయంలో ఉందన్నారు. పదికి పది పాయింట్లు, ఉత్తీర్ణత, ఉత్తీర్ణ సాధించలేని విద్యార్థుల సమాచారాన్ని సేకరించామన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ పదో తరగతి విద్యార్థుల స్థితిగతులపై ఆరాతీయాలన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు సుమారు 50వేల మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు.

జన్మభూమి నిర్వహణకు రూ.60 లక్షల విడుదల

- ❖ రాష్ట్ర స్థాయి ఉత్తమ మండలాలుగా గంపలగూడెం, కంచికచర్ల, రెడ్డిగూడెం
- ❖ నగరంలో 7న 10కె పరుగు.. హాజరు కానున్న సీఎం చంద్రబాబు..

– టెలీకాన్ఫరెన్సులో కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభల నిర్వహణకు తొలివిడతగా రూ.60 లక్షలను విడుదల చేసినట్లు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. జన్మభూమి సభల నిర్వహణలో ఇప్పటి వరకూ ఉత్తమ మండలాలుగా గంపలగూడెం, రెడ్డిగూడెం, కంచికచర్ల మండలాలు ఎంపికైనట్లు ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో ఈ మూడు మండలాలు మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. ఆరోగ్య విషయాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఈనెల ఏడో తేదీన విజయవాడలో 10 కె పరుగును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజు నగరంలోని ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి ప్రారంభమయ్యే పరుగులో సీఎం చంద్రబాబు పాల్గొంటారని వెల్లడించారు. అదే రోజు మున్సిపాల్టీలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో 5 కె పరుగు ఉంటుందన్నారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి నోడల్ అధికారులతో కలెక్టరు గురువారం టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. పౌష్టికాహారం, ఆరోగ్యం విషయంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా 'ఎ' గ్రేడు సాధించినట్లు తెలిపారు. గ్రామసభల్లో అర్హులైన వారికి పింఛన్లు, రేషను కార్డులను మంజూరు చేయాలన్నారు. సామాజిక పింఛన్లు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్న క్రమంలో, వీటిని ప్రజలకు అందించడం ద్వారా ప్రజా సంతృప్తి స్థాయి శాతం పెరుగుతుందన్నారు. ఈ నెల 11వ తేదీన జన్మభూమి సభలు ముగుస్తున్న క్రమంలో మెగా గ్రౌండింగు మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. జన్మభూమిని సమర్థంగా నిర్వహించిన జిల్లా అధికారులకు, ఉత్తమ నోడల్, మండల అధికారులకు, గ్రామ స్థాయి అధికారులకు ఈనెల 12 వ తేదీన అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. జడ్పీ సీఈఓ, డీపీఓ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ, ఆర్డీఓలు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పనితీరును మెరుగు పరచుకోవాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. జన్మభూమి సభల నిర్వహణకు మొదటి విడతగా రూ.60 లక్షలు విడుదలైన క్రమంలో ప్రతి మండలానికి రూ.లక్ష చొప్పున కేటాయించినట్లు కలెక్టరు వివరించారు.

8న విద్యుత్తు విభాగ బీసీ ఉద్యోగుల సంఘం మహాసభ

గాంధీనగర్ (విజయవాడ)న్యూస్‌టుడే: ఏపీ విద్యుత్తు విభాగం బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని జ్యోతిమహల్ సమీపంలోని ఎస్.వి.ఎస్.కల్యాణ మండపంలో 12వ రాష్ట్ర మహాసభ, కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.కె.వీరభద్రయ్య, జడ్.వి.గణేశ్వరరావు తెలిపారు. గురువారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడుతూ నలభై ఏళ్లుగా బీసీల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశామన్నారు. బీసీ సామాజికవర్గాల ధ్రువీకరణాల జారీలో అవకతవకలను అరికట్టాలని, ఓబీసీ, బీసీ రిజర్వేషన్లపై క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ మహాసభలకు ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఏపీఎస్‌పిడీసీఎల్, ఏపీఇపిడీసీఎల్, విద్యుత్ బీసీ ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరవుతారన్నారు.

కొత్త పింఛను పథకం రద్దు చేసే వరకు పోరాటం

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: ఉద్యోగులకు నష్టాన్ని కలిగించే కొత్త పింఛను పథకం రద్దు చేసే వరకు పోరాడతామని ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, పింఛను సాధన సమితి కన్వీనర్ ఎ.విద్యాసాగర్ అన్నారు. గురువారం గాంధీనగర్ ఎన్జీవో హోమ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త పింఛను స్కీం అమలు వల్ల లక్షా 66వేల మంది ఉద్యోగుల భవిష్యత్తు ఆగమ్యగోచరంగా మారిందన్నారు. 2004 నుంచి కొత్త పింఛను విధానాన్ని అమల్లోకి తేవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఆందోళనలకు లోనవుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల జీతాల నుంచి 10శాతం వాటాతో ప్రభుత్వ వాటా 10శాతం జతచేసి స్టాక్ మార్కెట్‌లో పెడుతున్నారని దీని వల్ల ఉద్యోగికి ఆర్థిక భద్రత ఉండదన్నారు. సీపీఎస్ రద్దు చేసే వరకు ఆందోళనలు విరమించబోమన్నారు. ఈ నెల 9న అన్ని తాలూకా కేంద్రాల్లో నిర్వహించే మహాధర్నాలకు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఫిబ్రవరి 10న అన్ని ట్రేడ్ యూనియన్లతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పింఛను సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా ఎ.విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులుగా ఎస్వీ మనోహర్‌కుమార్, డి.శ్రీను, ఎం.డి.ఇక్బాల్, టి.పూర్ణచంద్రరావు, నాగరామారావు, బి.లంకేష్, ఎం.శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. ఐకాస నాయకులు ఎ.సాంబశివరావు, బి.ప్రదీప్, కె.పోతురాజు పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించండి



సభలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి, తదితరులు

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం తరహాలో ఆంధ్రాలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఏఎన్‌టీయూసీ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి కోరారు. గురువారం విజయవాడ శివారు రామవరప్పాడులోని శుభం కల్యాణ మండపంలో 13 జిల్లాలకు చెందిన ఏపీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఏపీఈఈఈ యూనియన్-327 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2018 కాలమానిని ఆవిష్కరించినట్లు ఏపీ ట్రాన్స్‌కో ప్రాంతీయ అధ్యక్షుడు శేఖర్ తెలిపారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ.. పనికితగిన వేతనం ఇవ్వాలని కోరారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాడలని డిమాండ్ చేశారు. జీపీఎఫ్ పింఛన్ విషయమై పోరాడతామని చెప్పారు. 13 జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలమానిని ఆవిష్కరించారు. వాటితోపాటు డైరీలను అందరికీ అందజేశారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎడ్వైజర్ కె.రంగనాథం, ఎస్ఈ ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలచంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నువ్వు సాగులో జాగ్రత్తలు



వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

- ★ మొక్కజొన్న జళ్ళు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
- ★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
- ★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
- ★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

విజృంభించారు!

- బ్యాటింగ్, బౌలింగ్‌లోనూ ప్రతిభ చూపిన క్రీడాకారులు
- జూనియర్స్‌లో సెమీస్‌కు చేరిన మిక్ పాలిటెక్నిక్, కేబీఎన్ కళాశాల జట్లు
- ఆసక్తికరంగా స్ప్రైట్ ఈసీసీ కప్-2017 పోటీలు

కానూరు, న్యూస్‌టుడే

నారాయణ విద్యా సంస్థల సహకారంతో స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న స్ప్రైట్ ఈసీసీ కప్-2017 మ్యాచ్‌లు యువతకు ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. గురువారం జరిగిన మ్యాచ్‌లలో బ్యాట్స్‌మెన్లు ధాటిగా పరుగులు చేశారు. బౌలర్లు కూడా తమ ప్రతిభ చూపారు. జూనియర్స్ విభాగంలో మిక్ పాలిటెక్నిక్ కళాశాల, కేబీఎన్ జూనియర్ కళాశాల జట్లు సెమీస్‌కు చేరాయి. సీనియర్స్ విభాగంలో పీబీ సిద్ధార్థ, కేబీఎన్ డిగ్రీ కళాశాల జట్లు విజయకేతనం ఎగురవేశాయి.

మిక్ పాలిటెక్నిక్ విజయకేతనం



గెలుపొందిన మిక్ పాలిటెక్నిక్ జట్టు

జూనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో మిక్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు.. శ్రీచైతన్య జూనియర్ కళాశాల జట్టుపై 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి శ్రీచైతన్య జట్టు మొదట బౌలింగ్ ఎంపిక చేసుకొంది. బ్యాటింగ్‌కు దిగిన మిక్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. నవీన్ 30 బంతుల్లో 30 పరుగులు చేశారు. చైతన్య బౌలర్లు సాయిపవన్, అరుణ్ చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శ్రీచైతన్య జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 41 పరుగులు మాత్రమే చేసింది. నరేష్ 18 బంతుల్లో 10 పరుగులు చేశారు. మిక్ బౌలర్లలో చరణ్ 2 వికెట్లు, తరుణ్ 1 వికెట్ తీశారు. నవీన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రకటించారు.



నవీన్

సత్తాచాటిన పీబీ సిద్ధార్థ



ప్రతిభ చూపిన పీబీ సిద్ధార్థ జట్టు

సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో పీబీ సిద్ధార్థ జట్టు.. లకిరెడ్డిబాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై 19 పరుగులు తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి పీబీ సిద్ధార్థ జట్టు మొదట బ్యాటింగ్ చేపట్టింది. నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. లకిరెడ్డి బౌలర్లలో అస్లాం, మోహన్, యోగేష్‌లు చెరో వికెట్ తీశారు. పీబీ సిద్ధార్థ బ్యాట్స్‌మెన్లు సురేష్ 23 బంతుల్లో 3 ఫోర్లతో 28, అజయ్ 1 సిక్సర్, 1 ఫోర్‌తో 11 బంతుల్లో 17 పరుగులు చేశారు. అనంతరం 66 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన లకిరెడ్డి జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 46 పరుగులు మాత్రమే చేసి పరాజయం పాలైంది. అస్లాం ఒక్కడే 20 బంతుల్లో 19 పరుగులు చేసి పోరాడాడు. పీబీ బౌలర్లు ఏసుబాబు 3, మురళీ 2 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. 28 పరుగులు చేసిన సురేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.



సురేష్

కేబీఎన్ జూనియర్స్ జట్టు దూకుడు



విజయం సాధించిన కేబీఎన్ జూనియర్స్ జట్టు



ఎండీ సమీర్

జూనియర్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో కేబీఎన్ జూనియర్ కళాశాల జట్టు.. ఎంవీఆర్ పాలిటెక్నిక్ కళాశాల జట్టుపై 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి కేబీఎన్ జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 79 పరుగులు చేసింది. సమీర్ 32 బంతుల్లో 3 ఫోర్లతో 42 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దస్తగిరి 17 బంతుల్లో 14 పరుగులు చేశాడు. ఎంవీర్ బౌలర్లలో ప్రశాంత్ 4, గోపి ఒక వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన ఎంవీఆర్ జట్టు 8.2 ఓవర్లలో 37 పరుగులకు ఆలౌట్ అయింది. సీహెచ్ ప్రశాంత్ 16 బంతుల్లో 12 పరుగులు చేసి కొంతసేపు పోరాడాడు. కేబీఎన్ బౌలర్లు పృథ్వీ 5, ప్రశాంత్‌గిరి 3, హేమంత్ 2 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టుపై పైచేయి సాధించారు. వేగంగా 42 పరుగులు చేసిన సమీర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

ఆల్‌రౌండ్ ప్రతిభ చూపిన కేబీఎన్ డిగ్రీ జట్టు



విజయానందంలో కేబీఎన్ డిగ్రీ కళాశాల జట్టు



సాయిదిలీప్

సీనియర్స్ విభాగంలో జరిగిన మ్యాచ్‌లో కేబీఎన్ డిగ్రీ కళాశాల జట్టు.. శ్రీవాణి ఎడ్యుకేషనల్ సొసైటీ జట్టుపై 44 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. టాస్ గెలిచి శ్రీవాణి జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన కేబీఎన్ డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. ఆ జట్టులో సాయిదిలీప్ 21 బంతుల్లో 26, సూర్య 18 బంతుల్లో 4 ఫోర్లతో 24, తేజ 21 బంతుల్లో 2 ఫోర్లతో 21 పరుగులు చేశారు. వాణి బౌలర్లు విజయ్ నాగరాజు చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వాణి జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 40 పరుగులు చేసి పరాజయం పాలైంది. ఈ జట్టులో నాగరాజు ఒక్కడే 9 బంతుల్లో 10 పరుగుతో రాణించాడు. కేబీఎన్ బౌలర్లలో రెడ్డి 2, తేజ 2, సాయిదిలీప్ ఒక వికెట్ తీశారు. సాయిదిలీప్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు.

కళాతపస్వి విశ్వనాథ్‌కు ఘనంగా సన్మానం



విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న మంగనాథాచార్యులు తదితరులు

నందిగామ(గ్రామీణం), న్యూస్‌టుడే: స్థానిక ముక్కోటి మండపంలో గురువారం రాత్రి కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్‌ను వైకుంఠ ఏకాదశి మహోత్సవాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ దీవి మంగనాథాచార్యులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, బళ్లారి రాఘవ కళాసమితి వ్యవస్థాపకుడు బబ్బెళ్లపాటి గోపాలకృష్ణసాయి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వై.పద్మావతి, డీఎస్పీ రాధేష్‌మురళి, తిరుప్పావై ప్రవచకురాలు కోవెల మంజుశ్రీ తదితరులు ఘనంగా సన్మానించారు. హరికథా చక్రవర్తి కోట సచ్చిదానందశాస్త్రిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న ముక్కోటి మండపంలో తనను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యాన్ని సినిమాల ద్వారా విశ్వనాథ్ బతికించారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. ప్రస్తుతం సినిమాల్లో ద్వంద్వార్థ సంభాషణలు, ఆంగ్ల పదాలతో చాలా ఇబ్బంది కరంగా ఉన్నాయన్నారు. తెలుగు సినిమాను ప్రపంచం గుర్తించే స్థాయికి తీసు కెళ్లిన ఘనత విశ్వనాథ్‌కే దక్కిందన్నారు. తొలుత ఆయన చెన్నకేశవ స్వామిని, సీతారాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య మండలి అధ్యక్షుడు ఎన్.విశ్వేశ్వరరావు, కేవీఆర్ కళాశాల అధ్యాపకుడు వాసుదేవరావు, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీధర్, కోటిలింగాల క్షేత్రం ఈవో ధూళిపాళ్ల సుబ్రహ్మణ్యం, కంచికచర్ల సర్పంచి గద్దె ప్రసాద్, కేవీఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ తుర్లపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా టెక్నో ఫెస్ట్



విద్యార్థులు తయారు చేసిన నమూనాలు తిలకిస్తున్న అధికారులు

ఎనికేపాడు(విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో గురువారం నిర్వహించిన 2018 టెక్నో కల్చరల్ యూత్ ఫెస్టివల్ ఎక్స్‌ప్లోరర్స్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. ఏకాంబరం, నోవోటెల్ సీఈవో కె.చక్రధర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏకాంబరం మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికితీయవచ్చని చెప్పారు. నూతన సాంకేతికతను అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. వివిధ కోర్సుల విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. బ్రిడ్జ్ మేకింగ్, ఆటో కేడ్, మోడల్ ఎక్స్‌పో, స్టార్టప్ ఐడియాలు, ఇన్‌వెంటర్ ఎక్స్‌ప్లో, కోడ్ హంట్, రోబోటిక్స్, గ్రాఫిక్ డిజైన్, కోడ్ టెస్ట్ ప్రదర్శనలు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రాంగణంలో టాటూ డిజైనింగ్, తినుబండారాల స్టాల్స్, చిలకజోస్యం వంటివి ఆకట్టుకున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బెంగళూరుకు చెందిన సువేధ ఎడ్యుకేషనల్ ఎండీ పి.హేమంత్, ఎ.పి.ఐ.టి.ఎ ప్రెసిడెంట్ శివమకుటం, తెలంగాణ ట్రాన్స్‌కో వరంగల్ చీఫ్ ఇంజినీర్ బి.రామయ్య, ఏపీ జెన్కో ఎడిషనల్ డివిజనల్ ఇంజినీర్ శ్యాముల్ జాన్‌సన్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ డా.దాస్, కళాశాల సెక్రటరీ బి.ఎస్.కృష్ణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనోప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి






స్కూల్ సవాల్

మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎన్ఎస్‌వీఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం


మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది

– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: పైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా.6:30, రా. 10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ. 9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాటీనీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖడ్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^0, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^0, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లికార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు — **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI — **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO — ఉదయం: 06-00 ది నెక్ట్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, మధ్యాహ్నం: 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మూఫ్స్: ది గ్రేటర్ గుడ్.

ప్రతిష్ఠాత్మకంగా యువ కెరటాలు: మంత్రి రవీంద్ర



యువకెరటాలు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: నాలుగేళ్లపాటు ఎంతో విజయవంతంగా నిర్వహించిన యువకెరటాలు కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం పట్టణ పరిధిలోని హిందూ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వలే ఈసారి కూడా హిందూ కళాశాల మైదానంలో ఈనెల 6, 7 తేదీల్లో రెండురోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. బందరు యువత అందరినీ ఒక చోటకు చేర్చి యువ తరం అభ్యున్నతికి, నవబందరు నిర్మాణానికి యువకెరటాలు నిర్వహిస్తామని చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ సభాపతి కోడెల శివప్రసాద్, మంత్రులు యనమల రామకృష్ణారావు, నక్కా ఆనంద్‌బాబు తదితర ప్రముఖులంతా విచ్చేస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తొలి రోజు పాఠశాల విద్యార్థులకు, రెండో రోజు కళాశాల విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రెండో రోజు ముగింపోత్సవానికి శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర రవాణాశాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని తెలిపారు. సందీప్‌కిషన్, అమీరా వంటి సినీతారలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహిస్తారని, అగ్రశ్రేణి నటుడు కృష్ణ కుమార్తె మంజుల దర్శకత్వం వహించిన చిత్రానికి సంబంధించి రెండు పాటలను యువకెరటాలు వేదికపై ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. బోల్ బేబీ బోల్ గాయకులు తమ పాటలతో యువతను ఉర్రూతలూగిస్తారని తెలిపారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు, మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని బందరు ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, పార్టీ నాయకులు ఇలియాస్‌పాషా, గొర్రెపాటి గోపీచంద్, గనిపిశెట్టి గోపాల్, నారగాని ఆంజనేయప్రసాద్, కుంచె దుర్గాప్రసాద్, అక్కుమహంతి రాజా, లంకిశెట్టి హరిబాబు, జెమినీ ఆనంద్, సయ్యద్‌ఖాజా, కొల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీసీసీ మేధావుల విభాగం నూతన కమిటీ నియామకం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేధావుల విభాగం ఆరుగురు సభ్యులతో నూతన కమిటీని నియమించినట్లు ఏపీసీసీ మేధావుల విభాగం రాష్ట్ర ఛైర్మన్ మద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం విజయవాడ నగరంలోని ఏపీసీసీ కార్యాలయంలో కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాగ్యలక్ష్మి (రాజమండ్రి), కో ఆర్డినేటర్లుగా జిల్లెలమూడి నరసింహారావు (ఏలూరు), ఎ.వెంకటరెడ్డి (కర్నూలు), బోనుల మురళీకృష్ణ (విజయనగరం), టి.ఎన్.మారుతీభూపాల్ (గుంటూరు), కార్యదర్శిగా డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ (అనంతపూర్)లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కమిటీ సభ్యులు కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 2019లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి వి.గురునాధం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ కుమార్, పి.శ్రీనివాసరెడ్డి, మారుతీభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక విధానాన్ని ప్రకటించాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన సాంస్కృతిక విధానాన్ని ప్రకటించడమే కాకుండా ప్రత్యేకంగా సాంస్కృతిక శాఖను ఏర్పాటు చేయాలని ఏపీ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షుడు నల్లూరు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో గురువారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్యాంధ్రలో నిర్వహించినట్లే నంది నాటకోత్సవాలను నవ్యాంధ్రలో ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని గత ఏడాది నిర్వహించిన విధానం సరిగా లేదన్నారు. మారుతున్న కాలానికనుగుణంగా కళలకు ఆదరణ తగ్గడమే కాకుండా ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం కరవైందన్నారు. నాటకోత్సవాల్లో అంతరించిపోతున్న జానపద కళారూపాలను కూడా ఈసారి పోటీలకు ఆహ్వానించి తగిన పారితోషికాలు అందజేయాలన్నారు. నాటకాలు ప్రదర్శించేందుకు అన్ని జిల్లా కేంద్రాల్లో ఆడిటోరియాలు ఏర్పాటు చేయాలని, అన్ని విశ్వవిద్యాలయాల్లో థియేటర్ ఆర్ట్స్ డిప్లొమా కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. వృద్ధ కళాకారులకు ఐదు వేల పింఛను ఇవ్వాలని, ప్రదర్శనలకు వెళ్లే కళాకారులకు బస్సు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాం కల్పించాలని, పేద కళాకారులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. నటుడు, దర్శకుడు నాయుడు గోపి, అభిరుచి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక మండలిలో అర్హులైన కళాకారులకు అవకాశం కల్పించాలని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రచయిత సుకమంచి కోటేశ్వరరావు, పి.చంద్రానాయక్, కె.వి.అప్పారావు, ఆర్.పిచ్చయ్య, ఎస్.కె.నజీర్, గొల్లపల్లి జాని, కె.వి.భాస్కరరావు, కె.సీతారామయ్య, హృదయరాజ్, పివిఎస్ కృష్ణ, సూర్యానారాయణ, లక్ష్మణరావు, తాతారెడ్డి పాల్గొన్నారు.




దుర్గగుడి విశేషాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

✪ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కల్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు లక్షకుంకుమార్చన, అష్టోత్తరం, సహస్రనామార్చన పూజలు నిర్వహిస్తారు.

✪ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెలించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.


గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	08:05	ప్రతి రోజు
హైదరాబాద్	8:25	ప్రతి రోజు
హైదరాబాద్	15:35	బుధవారం మినహా
హైదరాబాద్	16:30	బుధవారం మాత్రమే
హైదరాబాద్	17:35	శనివారం మినహా
హైదరాబాద్	18:35	శనివారం మాత్రమే
విశాఖపట్నం	12:30	ప్రతి రోజు
విశాఖపట్నం	18:40	బుధవారం మినహా
విశాఖపట్నం	20:05	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	12:35	ప్రతి రోజు
చెన్నై	15:25	ప్రతి రోజు
బెంగళూరు	7:55	ప్రతిరోజు
బెంగళూరు	8:20	ప్రతి రోజు
బెంగళూరు	20:10	ప్రతి రోజు
ఢిల్లీ	09:05	ప్రతి రోజు
ఢిల్లీ	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

పుష్పాలంకృతుడైన శ్రీవారు



స్వామివారికి తిరుప్పావడ సేవ

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: పటమట రైతుబజార్ వద్ద శ్రీలక్ష్మీ శ్రీనివాసా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాల్లో స్వామివారు గజ వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తిరు మాడ వీధి ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. భక్తుల గోవింద నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది. స్వామివారికి సడలింపు, పూలంగిసేవ, తిరుప్పావడ, డోలోత్సవం, సహస్రదీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. స్వామివారికి బంగారు వర్ణపాదాలు, హస్తాలు, శంఖుచక్రాలు, కర్ణాభరణాలు, బంగారు వర్ణ మహాహారాలు అలంకరించి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించి, పంచహారతులు ఇచ్చారు. ఆపాదమస్తకం స్వామివారిని పుష్పమాలలతో అలంకరించారు. పూలతో అలం కరించిన శ్రీవారి దివ్యమనోహర రూపాన్ని భక్తులు తిలకించి పరవశించారు. తిరుప్పావడగా మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి అన్నకూటోత్సవాన్ని నిర్వహించారు. 450 కిలోల అన్న ప్రసాదాన్ని, లడ్డూ, వడ, దోసె పాయసం, జిలేబీ తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యంగా అర్పించారు. స్వామివారి కల్యాణోత్సవంలో 500 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ అనంతరం, ఊంజల్ సేవను నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు, మహిళా బృందాల కోలాటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకున్నారు. పూజలు నిర్వహించి అర్చకులు స్వామివారి శేషవస్త్రాలను ఆయనకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు సుబ్ర హ్మణ్యంను సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గరిమెళ్లనాని, దూపుగుంట్ల శ్రీనివాసకుమార్, గొల్ల శ్రీధర్, ఉదయగిరి, మామిడి కృష్ణ, రెడ్డి, గుప్తా పాల్గొన్నారు.





శ్రీవారి నిత్యోత్సవాల్లో భాగంగా గజ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు, తిలకిస్తున్న భక్తులు



మహిళల కోలాటం

మన ఓటు.. మన హక్కు

అవగాహనా ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీకాంతం





బైక్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీకాంతం, జేసీ విజయ, పోలీసులు, వివిధ శాఖల ఉద్యోగులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమూల్యమైన ఓటుహక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలె క్టర్ లక్ష్మీకాంతం కోరారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు మచిలీపట్నంలో గురువారం నిర్వహించిన అవగాహనా ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు ఓటర్లలో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఉన్న విలువ అపారమనీ, పద్దెనిమిది సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ఓట రుగా నమోదుకావాలని చెప్పారు. ఎన్నికల సందర్భంలో ప్రతి ఓటరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినో త్సవం నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులకు ఈనెల 18న ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల నమోదు సరళీకరణ, తదితర అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 5వ తేదీన మానవహారాలు, 6న మహిళా అవగాహనా కార్యక్రమాలు, 8న రంగోలి, సైకత కళ, 9న సంతకాల ఉద్యమం, 10న మండల స్థాయిలో బైక్ ర్యాలీలు ఉంటాయన్నారు. ఓటర్ల దినోత్సవంనాడు నూతనంగా ఓటు హక్కు పొందినవారిని, సీనియర్ ఓటర్లను సన్మానిస్తామని తెలిపారు. స్థానిక లక్ష్మీ టాకీస్ నుంచి కలెక్టరేట్ వరకూ కొనసాగిన బైక్ ర్యాలీలో కలెక్టర్‌తో పాటు జేసీ విజయకృష్ణన్, డీఆర్వో బీఆర్ అంబే ద్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్, పలువురు అధికారులు, కలె క్టరేట్ సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతాం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అభివృద్ధి రేటు విషయంలో అగ్ర గామిగా ఉన్న జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలుపుతామని కలెక్టర్ లక్ష్మీకాంతం చెప్పారు. మచిలీప ట్నంలో గురువారం నిర్వహించిన మీట్‌ది ప్రెస్ కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన జిల్లా పరంగా సాధించిన, సాధిం చనున్న అభివృద్ధి గురించి వివరించారు. దేశ వృద్ధి రేటు 5. 61 శాతం, రాష్ట్ర శాతం 11.07 ఉండగా జిల్లా వృద్ధి రేటు 20 శాతంతో ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ముందుకుసాగుతూ అనూహ్య ఫలితాలు సాధించామని, ఆధార్ ఆధారిత ఎరువుల పంపిణీ విష యంలో జిల్లా దేశానికే ఆదర్శంగా నిలవడం గర్వకారణమ న్నారు. మిషన్ అంత్యోదయ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన రాష్ట్రంలోని పది గ్రామ పంచాయతీల్లో జిల్లాకు చెందిన ఆరు గ్రామ పంచాయతీలు ఉండడం సామా న్యమైన విషయం కాదన్నారు. పారిశ్రామిక, సేవా రంగాల్లో సైతం పూర్తి స్థాయి ప్రగతి సాధిస్తామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. చేయూత, అభ్యున్నతి, ఆత్మగౌరవ దీక్ష వంటి వినూత్న పథకాలను కేవలం జిల్లాలోనే అమలు చేస్తున్నా మనీ, మత్స్యశాఖ ద్వారా 8.08 లక్షల మెట్రిక్ టన్నుల సాధించడం జీవీఏ పెరుగుదలకు దోహదపడిందని, ఉద్యాన, పశుసంవర్ధకశాఖల పరంగా కూడా వృద్ధి రేటు సాధించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

అయిదారునెలల్లో పలు పనులు పూర్తి: అయిదారు నెలల్లో విజయవాడ- మచిలీపట్నం నాలుగులేన్ల రహదారి, గన్నవరం విమానాశ్రయ అభివృద్ధి, విజయవాడలో ఫ్లైఓవర్లు, తదిత రాలు పూర్తవుతాయన్నారు. విజయవాడ నగరాన్ని అంతర్జా తీయ స్థాయి ప్రమాణాలతో అందరిని ఆకట్టుకునేలా తీర్చిది ద్దుతామని, అందుకు సమాంతరంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం అభివృద్ధి పట్ల కూడా దృష్టిసారిస్తామని తెలియజే శారు. ఎట్టి పరిస్థితుల్లో మార్చి నాటికి పోర్టు పనులకు శంకు స్థాపన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆదాయాన్ని సమకూర్చే పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రణాళికాబద్ధ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఒకే రోజున 3.20 లక్షల మంది ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం దక్కించుకున్నామని తెలిపారు. స్థిర సంక ల్పంతో జిల్లాను దేశంలోనే ప్రథమస్థానంలో నిలుపుతామని స్పష్టం చేశారు. మీట్‌దిప్రెస్‌లో కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బీఆర్ అంబేద్కర్, ఆర్డీవో ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత ఇనుమడింపజేస్తాం

ఉపకులపతి రామకృష్ణారావు

కృష్ణా విశ్వవిద్యాలయం: కృష్ణా విశ్వవి ద్యాలయ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసేలా మరింత అభివృద్ధి చేస్తామని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డా. సుంకరి రామకృష్ణారావు అన్నారు. విశ్వవిద్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతేడాది సాధించిన అభి వృద్ధి గురించి వివరించారు. చిన్న విశ్వవిద్యాలయమైనా అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ పేరెన్నికగన్న వర్సిటీలతో పోటీపడుతుండడంలో అధ్యాపకులు, విద్యార్థుల కృషి ఉందన్నారు. వచ్చే ఏడాది మార్చిలో సొంతభవనాల కలను నెరవేర్చుకోబోతున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా భవనాలను ప్రారంభోత్సవం చేయి స్తామన్నారు. విద్యార్థుల మౌలికసదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన త్యనిస్తున్న తాము ప్రభుత్వ తోడ్పాటుతో ఆచార్య, సహ ఆచార్య, సహాయ ఆచార్య పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు వివరించారు. సహాయ ఆచార్య పోస్టుల భర్తీని నిబంధనలను అనుసరించి స్క్రీనింగ్ టెస్ట్‌తో పాటు ఏపీపీఎస్సీ నిర్వహించే పరీక్ష ద్వారా నియమించనున్నట్లు చెప్పారు. విశ్వవిద్యాలయంలో డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని ఈ ఏడాది కల్పిస్తామని దీని ద్వారా విద్యార్థులకు సంబంధించిన దస్త్రాలను కూడా భద్రపరచుకుని, కావాల్సినప్పుడు చూసుకునేందుకు వీలుకల్పించా మని పేర్కొన్నారు. పుస్తకరూపంలో ఉన్న వాటిని కూడా కంప్యూటర్లలో నిక్షిప్తం చేసి కావాల్సినవారు చదువుకునే విధంగా ఏర్పాటుచేశామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు క్రీడలు, సాంస్కృతికాంశాల్లో కూడా విశ్వవిద్యాలయం తన ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. ఈ ఏడాది తమ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల కృష్ణాతరంగ్ యువజనో త్సవాలను విజయవాడలో ఆంధ్రలయోలా కళాశాలలో నిర్వహించామ న్నారు. గతేడాది మొత్తం 17 పీహెచ్‌డీలను ప్రదానం చేశామని, విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో గతేడాది అనేక వర్క్‌షాపులు నిర్వహించడమే కాకుండా మహిళలకు ఎంతో ఉపయుక్తకరమైన సదస్సులు కూడా నిర్వ హించామన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ కాలమానిని ఆవిష్కరిం చారు. సమావేశంలో రిజిస్ట్రార్ సూర్యచంద్రరావు, ప్రిన్సిపల్ సుందరకృష్ణ, జర్నలిజం విభాగాధిపతి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి రామకృష్ణారావు తదితరులు

కైకలూరులో
విజయలక్ష్మి: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
మాగంటి: హలో
ముదినేపల్లిలో **పూర్ణిమ:** హలో

సినిమాలు

కైకలూరు

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (నిన్నటివి)

కైకలూరు (కిలో రూ.ల్లో) టమాట 12, వంకాయ 18, బెండ 22, పచ్చిమిర్చి 21, బీర 26, కాకర 22, క్యాలిఫ్లవర్ 12/10, క్యాబేజి 14, క్యారెట్ 44, దొండ 20, బంగాళదుంప 14, ఉల్లిపాయ 40, పొట్ల 10/8, దోస 18, సొర 8/7, గోరు చిక్కుడు 20, మునగ 8/7, చేమదుంప 34, ముల్లంగి 5, అరటి 6/5, కంద 24, కీరదోస 14, బీన్స్ 26, క్యాప్సికం 42, చిక్కుడు 30

దళితులపై దాడులను అరికట్టాలి

కలిదిండి, న్యూస్‌టుడే: సమాజంలో దళితులపై దాడులు నానాటికీ పెరిగిపోతున్నాయని, వాటిని పూర్తిగా అరికట్టాలని కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దాసరి సాల్మన్ రాజు, సీఐటీయూ డివిజన్ ఉపాధ్యక్షుడు డీటీ మూర్తి చైతన్య గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన దాడులను వారు ఖండించారు. ఏపీలోనూ ఇదే తరహా దాడులు కొనసాగుతున్నాయని, ఇవి జిల్లా వరకూ వ్యాపించాయని తెలిపారు. కలిదిండి మండలంలో దళితులపై దాడులు జరుగుతున్నట్లు చెప్పారు. వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

హలో ఈనాడు

కైకలూరు : 80085 74687, ముదినేపల్లి: 80085 74693
మండవల్లి: 70329 75435, కలిదిండి: 80086 11400
మీ ప్రాంతంలో సమస్యలను పైనెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలి

న్యూస్‌టుడే, కైకలూరు, కలిదిండి

? గ్రామంలో మట్టి ట్రాక్టర్లు నిత్యం రాకపోకలు సాగించడం వల్ల చాలా ప్రమాదకరంగా ఉంది.
- నాగేంద్రరావు, అగ్రహారం

★ మట్టిట్రాక్టర్లు నిబంధనలకు అనుగుణంగా తిరిగేలా చర్యలు తీసుకుంటాం. **- వి.రవికుమార్, సీఐ, కైకలూరు**

? గ్రామంలోని కాల్వగట్టు వారికి మరుగుదొడ్ల నిర్మాణం చేయించండి. **- రాజేష్, కైకలూరు**

★ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలువ గట్టు ఆక్రమణదారులకు మరుగుదొడ్లు మంజూరుకు అవకాశం లేదు. సమీపంలోని ప్రభుత్వ భూమి లభ్యంగా ఉంటే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతాం.
- ఆర్.దివాకర్, ఎంపీడీవో

? కలిదిండి నుంచి కైకలూరు బస్‌ఛార్జి రూ.13 ఉంటే ఆటోకి రూ.20 తీసుకుంటున్నారు. కలిదిండి నుంచి వరహాపట్నం రూ.6 ఉంటే రూ.15 తీసుకుంటున్నారు.
- ముంద్రు శ్యామ్‌రాజు, జిల్లా దళిత మహాసభ అధ్యక్షుడు, కలిదిండి

★ దీనిపై విచారించి, తగు చర్యలు తీసుకుంటాం.
- సుధాకర్, ఎస్సై, కలిదిండి

? గ్రామంలోని రక్షిత పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితంగా ఉంటున్నాయి. సమయపాలన పాటించడంలేదు. **- సీహెచ్ సురేశ్, ఆవకూరు**

★ రోజూ నిర్ణీత సమయానికి మంచినీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం. **- గంగరాజు, సర్పంచి, ఆవకూరు**

గ్యాస్ సమాచారం

కలిదిండి, కైకలూరు, న్యూస్‌టుడే: భారత్ గ్యాస్ (శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్ 222470, 224033 జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాస్ సరఫరా చేస్తారు.

- భారత్ గ్యాస్ (కనకదుర్గ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 222028. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న సరఫరా చేస్తారు.
- మండవల్లి: భారత్ గ్యాస్ (శ్రీవాణి గ్యాస్ ఏజెన్సీ). ఆఫీస్ ఫోన్: 227271. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాసు ఇస్తారు.
- ముదినేపల్లి: భారత్ గ్యాస్ (శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 94401 56789. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాస్ ఇస్తారు.
- కలిదిండి: ఇండియన్ గ్యాస్ (శివశివానీ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్:232579. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాస్ ఇస్తారు.
- కైకలూరు, కలిదిండి వినియోగదారులు పౌరసరఫరాల శాఖ డీటీ టీవీ.సుబ్రహ్మణ్యాచారి 81795 13636లో, మండవల్లి వినియోగదారులు ఎ.శివకుమార్, సెల్: 77028 22225, ముదినేపల్లి వినియోగదారులైతే డీటీ 94910 36999లో సంప్రదించాలి.

వైద్యం ప్రతి పేదవాడికి చేరువ కావాలి



రామవరం జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి కామినేని

రామవరం, దొడ్డిపట్ల (కైకలూరు), న్యూస్‌టుడే: వైద్యం ప్రతి పేదవాడికి చేరువ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే, వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండలంలోని రామవరం, దొడ్డిపట్ల, నర్సాయిపాలెం గ్రామాల్లో గురువారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. రామవరంలో జరిగిన సభలో మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఖరీదైన ప్రభుత్వ వైద్యం అందించాలనేది లక్ష్యం అన్నారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ మొదలు, ఉచిత పరీక్షలు, డయాలసిస్ కేంద్రాలు, ఆసుపత్రులకు మౌలిక వసతులు, 104 వాహనాల చంద్రన్న సంచార వైద్యం.. ఇలా అనేక మార్పులు తెస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వైద్యం మరింత మెరుగవుతుందన్నారు. పట్టిసీమ, కైకలూరు ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధిని తెలియజేశారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం కాపు, బ్రాహ్మణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా అనేక ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత విద్యను అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వైద్యాధికారిణి పద్మజారాణి, జిల్లా జన్మభూమి సభల ప్రత్యేక అధికారిణి సరసజాక్షి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, ఎంపీపీ బండి సత్యవతి, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి ఆనందబాబు, సర్పంచి గురికముక్కు కుమారి, డీఎస్పీ మహేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభల్లో మంత్రి కామినేని శ్రీనివాస్

❖ దొడ్డిపట్లలో.. పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి గ్రామసభలో మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి జయమంగళ వెంకటరమణ పాల్గొని తెదేపా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.దివాకర్, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి అభివృద్ధి ఫలాలు

మోఖాశకల్వపూడి (మండవల్లి), న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని శింగనపూడి, మోఖాశకల్వపూడి, గన్నవరం గ్రామాల్లో గురువారం అధికారులు ప్రజాప్రతినిధులు జన్మభూమి కార్యాక్రమాన్ని నిర్వహించారు. గన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పేదలకు ఇళ్లస్థలాలు, గృహరుణాలు, పింఛన్లు, కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని చెత్తను సంపదగా మార్చేందుకు అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు యోచిస్తుందన్నారు. చేపల పరిశ్రమను మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక లేబరేటరీలు, శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో ప్రజలు చైతన్యవంతులుగా మారాలన్నారు. మోఖాశకల్వపూడిలో నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఇందులో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ సాక జెసింత, తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఈవోపీఆర్డీ నగేశ్, ఎంఈవో ఆంజనేయప్రసాద్, సర్పంచులు జూజుల సూర్యకుమారి, మోగులూరి లక్ష్మి, జోగితల, వీరబత్తిన సుధా, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, బొప్పన జగదీష్ ప్రజాప్రతినిధులు, ఆయాశాఖాల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



మోఖాశకల్వపూడిలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ



దొడ్డిపట్ల జన్మభూమి సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ

పాఠశాలల సమస్యలపై వినతులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో ఈనెల 5న ప్రభుత్వ విద్యాశాఖ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఆరోజు ఆయా యాజమాన్య కమిటీల ద్వారా పాఠశాలకు అవసరమైన అవసరాలు గురించి వినతిరూపంలో అందించాలని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలి రాజేంద్రప్రసాద్ కోరారు. ముదినేపల్లిలో గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2029నాటికి విద్యారంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటిస్థానంలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. అందుకోసం యూటీఎఫ్ పిలుపు మేరకు జన్మభూమిలో పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఎస్ఎంసీ ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రాతినిధ్యం చేయాలని ఉపాధ్యాయులను కోరారు.

ర్యాలీలు.. ఆటల పోటీలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీలు, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో మూడో రోజు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం వల్ల కలిగే అనర్థాలు, సంక్రమించే వ్యాధుల గురించి విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. కళాశాల నుంచి విద్యార్థినీ, విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు.



ముదినేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు, సిబ్బంది

పేద, ధనిక కులాలు మాత్రమే

కొండంగి, మట్టగుంట, ఎస్ఆర్పీఅగ్రహారం(కలిదిండి), న్యూస్‌టుడే: సమాజంలో పేద, ధనిక అనే రెండు కులాలు మాత్రమే ఉన్నాయని, పేదరికాన్ని పారదోలాలనే సంకల్పంతోనే ప్రభుత్వ అర్హులందరికీ ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కొండంగి, ఎస్ఆర్పీఅగ్రహారం, మట్టగుంటలో గురువారం గ్రామసభలను నిర్వహించారు. కొండంగిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన గ్రామసభలో మంత్రి కామినేని మాట్లాడుతూ పేదకుటుంబాల్లో ప్రధానంగా ‘విద్య, వైద్యం, వివాహం’ అనేవి భారంగా మారుతున్నాయని అన్నారు. వీటి భారాన్ని తగ్గించడానికి నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లోని ఆడపిల్ల పెళ్లికి ఆర్థికంగా చేయూతనివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, సర్పంచులు కోకాక మణి, బత్తిన కనకదుర్గ, బొమ్మిడి శ్రీనాగమణి, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



కొండంగిలో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

కైకలూరు

భక్తిశ్రద్ధలతో అయ్యప్పల పడి భజన

ముంజులూరు (బంటుమిల్లి) : ముంజులూరులో బుధవారం రాత్రి అయ్యప్పల పడి భజన కార్యక్రమాన్ని మాలధారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పలతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక రాజులపాటి గోవిందరాజు స్వామి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మచిలీపట్నానికి చెందిన చిన్నాస్వామి నిర్వహించారు.



సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం


చిగురుకోటలో మాట్లాడుతున్న మంత్రి


పాల్గొన్న గ్రామస్థులు

చిగురుకోట (ముదినేపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రం విడిపోయి లోటు బడ్జెట్టుతో సతమతమవుతున్న తరుణంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కోమర్రు, పెదకామనపూడి, చినకామనపూడి, చిగురుకోటలో గురువారం జన్మభూమి- మా ఊరు ఐదో విడత గ్రామసభలు నిర్వహించారు. చిగురుకోటలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ పట్టిసీమ దండగ అన్నవారే దాని ప్రయోజనం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యుడు భూపతి నాగకల్యాణి, ఎంపీటీసీ సభ్యుడు పోతుబోయిన సూర్యచంద్రరావు, సర్పంచి నాగేశ్వరమ్మ, తహసీల్దారు ఎం. సూర్యారావు, ఎంపీడీవో కె. మణికుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో నూతన భవనాల ప్రారంభం

కైకలూరు, న్యూస్‌టుడే: రెండు నెలల్లో కైకలూరులో కార్పొరేట్ ఆసుపత్రిని తలపించే నూతన భవనాలను ప్రారంభిస్తామని స్థానిక ఎమ్మెల్యే, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సామాజిక ఆసుపత్రిలో గురువారం నూతనంగా నిర్మిస్తున్న భవనాలను ఏపీఎంఎస్ఐడీ శాఖ ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. పనులను మరింత వేగంగా, నాణ్యతగా చేయాలని దినేష్ ఇన్‌ఫ్రా గుత్తేదారు బూరుబోయిన శ్రీనివాస్‌కు సూచించారు. ఆసుపత్రిలో ఆధునాతన పరికరాలు, వైద్యులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీ సీఈ కె. శ్రీనివాస్, ఈఈ ప్రవీణ్‌రాజ్, డీఈ నాగరాజు, జేఈ కిశోర్, నాయకులు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, భాజపా మండల అధ్యక్షుడు అడవి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

చెంబుకు సమాధి.. ఆరోగ్యానికి వారధి


ఇంగిలిపాకలంకలో చెంబుతో విద్యార్థుల ప్రదర్శన

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పలుగ్రామాల్లో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా చెంబుకు శవయాత్రలను నిర్వహించారు. గ్రామాల్లో ఆరుబయట మలవిసర్జన లేకుండా మరుగుదొడ్లను మాత్రమే వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. లోకుమూడి, మండవల్లి, లింగాల, కానుకొల్లు, ఇంగిలిపాకలంక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల విద్యార్థులు చెంబులతో అవగాహన ర్యాలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏంఈవో కె. రామారావు మాట్లాడుతూ మరుగుదొడ్డి అనేది మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కావడంతోనే ప్రభుత్వం ఆత్మగౌరవ దీక్ష పేరిట కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్నా కొన్ని గ్రామాల్లో ఆరుబయట మలవిసర్జన కొనసాగుతోందన్నారు. ఈ పరిస్థితి అంతరించిపోతే స్వచ్ఛభారత్ కల సాకారమవుతుందని తెలిపారు.

ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు


బొమ్మల కొలువును తిలకిస్తున్న మహిళలు

కైకలూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీసత్యసాయి సేవా సమితిలో గురువారం శ్రీగోదాదేవి, సత్యసాయి వైభవ ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సాయంత్రం 6 గంటలకు ఈ కొలువును జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, విశ్రాంత జిల్లా జడ్జి కొమ్ము సువర్చలాదేవిలు ప్రారంభించారు. నేటి నుంచి ఈ నెల 9 వరకు ప్రదర్శన కొనసాగుతుందని కన్వీనరు వీరప్ప తెలిపారు. రోజూ సాయంత్రం 4.30 నుంచి 8 గంటలవరకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి మందిర విశేషాలు, గోదాదేవి జీవిత చరిత్ర వంటి విశేషాలు బొమ్మల రూపంలో ప్రదర్శించామన్నారు. ఈ కార్యక్రమంలో రాణిమ్మ, దుర్గ, సుభద్ర, గంగాధరరావు, జీవీడీ. కృష్ణమోహన్, శాంతి, రాధాకృష్ణ, వెంకటనారాయణ, విజయవాడ తదితర సమితుల నుంచి హాజరైన వారు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తిప్రదాత వివేకానంద

కలిదిండి, న్యూస్‌టుడే: నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత వివేకానందస్వామి అని ఎస్సై సుధాకర్ పేర్కొన్నారు. ఈనెల 12న వివేకానంద జయంతిని పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం కలిదిండిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సుగుణ డిగ్రీ కళాశాలలో 'వివేకానందుని జీవిత చరిత్ర' అంశంపై విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కైకలూరు సర్కిల్ పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్సై చెప్పారు. ఈ పోటీల్లో విజేతలను ఎంపిక చేస్తామని తెలిపారు. విజేతలకు కైకలూరులోని రామకృష్ణ మఠంలో ఈనెల 12న బహుమతులను ప్రదానం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కూచిపూడిలో విద్యార్థుల ప్రతిభ

కైకలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో జరిగిన కూచిపూడి నృత్యపోటీల్లో నేషనల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చినట్లు ప్రిన్సిపల్ గురజాడ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ది హానర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు వారు విజయవాడలో నిర్వహించిన కూచిపూడి నృత్యపోటీల్లో పాఠశాలకు చెందిన పి. గాయత్రి, డి. తన్మయి, కె. జ్యోతిక, ఎస్. అమృత, జి. విష్ణులు అద్భుత ప్రతిభ చూపి జిల్లా స్థాయిలో పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారని చెప్పారు. దిల్లీలోని పురవై సాంస్కృతిక వికాస్ కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన గుంగుల వనిత, వి. నాగపూజితలు సీనియర్ విభాగంలో బహుమతులు గెలుసుకున్నారని చెప్పారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం


సుబ్రహ్మణ్యం


చక్రవర్తి

కైకలూరు, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ కైకలూరు మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రామాంజనేయులు తెలిపారు. స్థానిక ఎంపీయూపీ ఉర్దూ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కైకలూరు మండల శాఖ అధ్యక్షుడిగా పీవీ సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా కె. చక్రవర్తి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి చంద్రశేఖర్, బలరామ్, సముద్రుడు, ప్రభాకర్, గోపయ్య, జయరామ్‌నాయుడు, సురేష్‌కుమార్, రామారావు, ఖలీల్, శివాజీ నాగరాజు, దానం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

మండవల్లి, న్యూస్‌టుడే: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లిన వ్యక్తిని ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండవల్లికి చెందిన అర్జా సుబ్బారావు గత నెల 27న ఉదయం 10.30 గంటలకు కైకలూరు సందు వద్ద రోడ్డుపక్కనే నడుచుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలో మండవల్లి వైపు నుంచి కైకలూరు వైపునకు వెళుతున్న ఎర్ర రంగు ఎన్‌ఫీల్డు బుల్లెట్ వెనుక నుంచి ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో సుబ్బారావు తలకు, కాలుకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో స్థానికులు క్షతగాత్రుడిని కైకలూరు ప్రభుత్వ వైద్యశాలకు, అక్కడ నుంచి ఏలూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాధితుడి కుమారుడు అర్జా రాఘవులు ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

గుట్కా విక్రేతల అరెస్టు

పెడన, న్యూస్‌టుడే: పెడనలో నిషేధిత గుట్కా విక్రయిస్తున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై బి. అభిమన్యు తెలిపిన వివరాల ప్రకారం.. పెడనకు చెందిన గొడవర్తి వెంకటేశ్వరరావు, గానుగుంట్ల దుర్గారావు, గానుగుంట్ల కిషోర్ నరసాపురం నుంచి గుట్కాలు టోకుగా తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. పెడనతోపాటు పరిసర గ్రామాలకు చెందిన నంబూరి లక్ష్మణరావు, ఉమ్మిటి రామలింగం, ఆత్మూరి పవన్‌కుమార్, బెజవాడ సతీష్‌బాబు, ఉమ్మిటి దుర్గలింగంలకు రిటైల్‌గా విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకొన్న పోలీసులు ఏకకాలంగా దాడులు నిర్వహించి రూ. 10 వేల విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఎస్సై చెప్పారు. నిషేధిత ఉత్పత్తుల విక్రయాల కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తోందని అన్నారు. రెండు నెలల క్రితం నిందితుల్లో ఒకరైన గొడవర్తి వెంకటేశ్వరరావు ఇంటిపై పోలీసులు దాడి చేసి పెద్దఎత్తున గుట్కాలు స్వాధీనం చేసుకున్నా, మళ్లీ అదే వ్యాపారం చేస్తుండటం గమనార్హం. విదేశీ కంపెనీ కారీస్ సిగిరెట్లను ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా విక్రయిస్తున్న మరో ముగ్గురు వ్యాపారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

లంబసింగిని తలపిస్తున్న గ్రామాలు


మంచు తెరల్లో అల్లీనగరం రాజగోపాలస్వామి ఆలయం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం దట్టమైన పొగమంచు అలముకొని లంబసింగిని తలపించింది.. భారీగా పోగమంచు కురియడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చేందుకు ఆందోళన చెందారు. ఉదయం 10 గంటల వరకు ఇళ్లకే పరిమితమయ్యారు. జాతీయరహదారి 165పై వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దగ్గరికి వచ్చేవరకు ఎదురు వాహనాలు కనిపించకపోవడంతో లైట్లను వేసుకుంటూ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెల్లవారి పొగమంచు తెరలతో కూడిన ప్రకృతి రమణీయ దృశ్యాలను పలువురు తమ సెల్‌ఫోన్‌లలో బంధించారు. ముఖ్యంగా కానుకొల్లు, లింగాల, అల్లీనగరం, పెరికెగూడెం గ్రామాల్లో ఈ పరిస్థితి కనిపించింది.

గ్రిగ్ పోటీల్లో బాలికల సత్తా


కబడ్డీలో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోరుకొల్లు(కలిదిండి), న్యూస్‌టుడే: పామర్రు మండలంలోని కొత్తనిమ్మకూరు ఉన్నత పాఠశాలలో ఇటీవల నిర్వహించిన 81వ గ్రిగ్ మెమోరిల్ బాలికల సీనియర్ విభాగం కబడ్డీ పోటీల్లో కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు నరహరిశెట్టి శ్రీహరి గురువారం తెలిపారు. గుడివాడ డివిజన్‌లో 17 పాఠశాలలకు చెందిన జట్లు ఈ పోటీల్లో తలపడినట్లు చెప్పారు. ఈ పోటీల్లో కోరుకొల్లు బాలికల జట్టు ప్రతిభ చూపినట్లు చెప్పారు. విజేతలతో పాటు వారికి శిక్షణనిచ్చిన పీడీ విజయసుందర్, పీఈటీ షేక్ ఇర్ఫాన్ని హెచ్ఎంతోపాటు పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గొడవర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పెడన

సినిమాలు

శ్రీనటరాజ్- **ప్రాజెక్ట్**, రేవతి- **మళ్లీరావా**, మినీరేవతి- **జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్**
శ్రీవినాయక్- **2 కంట్రీస్**, సిరికృష్ణ- **ఒక్కక్షణం**
సిరివెంకట్- **ఎమ్‌సీఏ**, వెంకటేశ్వర- **జూమంజి**
రాంశాంతి- **సీత రాముని కోసం**
రామరాజు- **హలో**
బృందావన్- **తొలిపరిచయం**

104 సమాచారం

పెడన మండలంలోని పెదనందమూరు, గొడపాలెం, మెరికేపాలెం గ్రామాల్లో శుక్రవారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

- న్యూస్‌టుడే, గూడూరు

'ఆదర్శం' చెంతనే అధ్వానం

విద్యార్థుల అవస్థలు


కప్పలదొడ్డి ఆదర్శ ప్రాథమిక పాఠశాల వద్ద పిచ్చిమొక్కలు


బురద రహదారి పక్కన పోలవరం ఆదర్శ పాఠశాల

న్యూస్‌టుడే - గూడూరు

ఆదర్శ పాఠశాలల పేరిట భవనాలను అందంగా నిర్మించినప్పటికీ, పరిసరాల కారణంగా వాటి రూపు మసకబారుతోంది. పాఠశాల సమీపంలో అపరిశుభ్ర ప్రాంతాల కారణంగా విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా అవస్థలు పడుతున్నారు. మండలంలోని కప్పలదొడ్డి ప్రాథమిక పాఠశాల, పోలవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను చూస్తే రంగులతో కళకళలాడుతూ భవనాలు కనిపిస్తాయి. ఆ పక్కనే అధ్వానంగా ఉన్న పరిసరాలు పాలకుల తీరును వెక్కిరిస్తున్నాయి. కప్పలదొడ్డిలో రెండు అంతస్తులతో అధునాతన భవనాలతో పాఠశాలను అభివృద్ధి చేశారు. బడి చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు ఆవరించి ఉండటంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పిల్లలను బయటకు పంపాలంటేనే ఉపాధ్యాయులు భయపడుతున్నారు. అప్పుడప్పుడూ విషసర్పాలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ఉపాధ్యాయులు పలుమార్లు పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోయింది. పాఠశాల పక్కనే గల పంచాయతీ వద్ద తరచూ గ్రామసభలు నిర్వహిస్తుంటారు. పాలకులు, ఉన్నతాధికారులు వచ్చిన సమయంలో ఈ సమస్యలను గుర్తించినప్పటికీ, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోలవరంలోనూ అంతే...

పోలవరం ప్రాథమిక పాఠశాల కూడా చూడటానికి ఆకట్టుకునేలా ఉంటుంది. కానీ చినుకుపడితే చాలు రోడ్డు నడవడానికి కూడా వీల్లేని విధంగా తయారవుతుంది. ఆ రహదారిపై నడిచి బడికి వెళ్లాలంటే విద్యార్థులు ఆందోళనకు గురవుతుంటారు. పాఠశాలకు సరిపడా ఆవరణ లేకపోవడంతో ఎదురుగా ఉన్న స్థలంలోనే ఆడుకుంటుంటారు. గ్రామంలో పలు రోడ్లు నిర్మించినప్పటికీ, ప్రధానమైన ఈ రహదారి నిర్మాణాన్ని మాత్రం విస్మరిస్తున్నారు. పాఠశాల పక్కనే రక్షణ వలయం లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ఉపాధ్యాయులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు చేతికందే ఎత్తులో ఫ్యూజ్ బాక్సులు ఉండటం, రక్షణ వలయం లేకపోవడంతో భయపడుతున్నారు. సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యల పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుట్కా విక్రేతల అరెస్టు

పెడన, న్యూస్‌టుడే: పెడనలో నిషేధిత గుట్కా విక్రయిస్తున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై బి.అభిమన్యు తెలిపిన వివరాల ప్రకారం.. పెడనకు చెందిన గొడవర్తి వెంకటేశ్వరరావు, గానుగుంట్ల దుర్గారావు, గానుగుంట్ల కిషోర్ నరసాపురం నుంచి గుట్కాలు టోకుగా తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. పెడనతోపాటు పరిసర గ్రామాలకు చెందిన నంబూరి లక్ష్మణరావు, ఉమ్మిటి రామలింగం, ఆత్మూరి పవన్‌కుమార్, బెజవాడ సతీష్‌బాబు, ఉమ్మిటి దుర్గలింగంలకు రిటైల్‌గా విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకొన్న పోలీసులు ఏకకాలంగా దాడులు నిర్వహించి రూ. 10 వేల విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఎస్సై చెప్పారు. నిషేధిత ఉత్పత్తుల విక్రయాల కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తోందని అన్నారు. రెండు నెలల క్రితం నిందితుల్లో ఒకరైన గొడవర్తి వెంకటేశ్వరరావు ఇంటిపై పోలీసులు దాడి చేసి పెద్దఎత్తున గుట్కాలు స్వాధీనం చేసుకున్నా, మళ్లీ అదే వ్యాపారం చేస్తుండటం గమనార్హం. విదేశీ కంపెనీ కారీస్ సిగరెట్లను ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా విక్రయిస్తున్న మరో ముగ్గురు వ్యాపారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

'ప్రాథమిక వైద్యం అందించండి'

లక్ష్మీపురంలాకు (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: గ్రామీణ వైద్యులు కేవలం ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటరాజు అన్నారు. లక్ష్మీపురంలోని లాకుల వద్ద గల జలవనరుల శాఖ భవనంలో గురువారం నిర్వహించిన సంఘ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ పరంగా మేలు చేకూరాలని ఆకాంక్షించారు. సంఘ ఏరియా కార్యదర్శి బస్వాని మురళీకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో సీహెచ్. భానుమూర్తి, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, పి. తిరుపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

గూడూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. ఆనందలహరి అభ్యసన కార్యక్రమానికి రెండో విడతగా ఎంపికైన కంకటావ ప్రాథమిక పాఠశాలకు గురువారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో ఆకట్టుకునేలా విద్యార్థులకు బోధన అందించేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, సర్పంచి గోళ్ల శేషుకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు వాకా అమ్మాజి, మండల ప్రత్యేక అధికారి వీఎస్సార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన అవసరం

పోలవరం (గూడూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరమని మల్లవోలు ఎస్‌బీఐ మేనేజర్ పవన్ అన్నారు. లేడియాంప్తిల్ కళాశాల జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో గ్రామంతోపాటు ఐదుగుళ్లపల్లి గ్రామంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల వివరాలతో విద్యార్థులు రూపొందించిన కరపత్రాలను ఆయనతోపాటు సర్పంచులు కారుపర్తి రత్నం, యక్కటి రవికుమార్ ఆవిష్కరించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, కారుపర్తి మల్లి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఎవరి వంతు బాధ్యతను వారు పోషిస్తేనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.బి సాల్మన్‌రాజు పేర్కొన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ప్రదర్శన నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు ఎవరి పరిసరాలను వారే శుభ్రం చేసుకుంటే 50 శాతం స్వచ్ఛత సాధించినట్లేనన్నారు. ప్రజలు ఐక్యతగా స్వచ్ఛభారత్ లక్ష్యసాధన కోసం శ్రమించాలన్నారు. స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించేందుకు పలు నినాదాలతో విద్యార్థులు, అధ్యాపకులు ప్రదర్శన నిర్వహించారు.

రహదారి విస్తరణ పనులతో కాలువ పూడ్చివేత

గరిశపూడి (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తున్న అధికారులు రోడ్డును తవ్వి కృత్తివెన్ను-బంటుమిల్లి ప్రధాన పంట కాల్వలోకి వేయడంతో పూడిక పోయి దిగువ రైతులకు చుక్క నీరు అందని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కాల్వను తవ్వించుకోవాలంటే కనీసం మార్జిన్ కూడా లేకుండా చేస్తున్నారని గురువారం మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణకు విన్నవించారు. లక్ష్మీపురంలో జన్మభూమి గ్రామసభలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనను మార్గమధ్యంలో ఆపి కాలువ పరిస్థితిని వివరించారు. కాలువ వెడల్పు 8 మీటర్లు ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తున్నారని రైతులు పేర్కొన్నారు. రైతులంతా సంతకాలు చేసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని సత్యనారాయణ సూచించారు. రైతులు ఆయన అర్జీ అందజేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చిస్తానని, రైతులకు మేలు జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.


కృత్తివెన్ను-బంటుమిల్లి ప్రధాన పంటకాల్వలో మాట్లం తూము సమీపంలో పూడికను ప్రత్యేక అధికారి సత్యనారాయణకు చూపుతున్న రైతులు

కిందకు నీరు వెళ్లదు...

అనంతరం జాతీయ రహదారి విస్తరణ పనుల అధికారి జగదీష్ అక్కడకు చేరుకొని డీసీ ఛైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావుతో మాట్లాడారు. కృత్తివెన్ను మండలంలో ఎండపల్లి నుంచి లక్ష్మీపురం లాకుల వరకు కాల్వ సుమారు 21 కిలోమీటర్లు ఉందని, పొడవునా పూడ్చివేస్తే రైతులకు చుక్కనీరు కూడా కిందకు వెళ్లదని ఆందోళన వ్యక్తం చేశారు. సార్వాకు నీరిచ్చినా, అండర్ టన్నెల్ దిగువకు రాకపోవడంతో సుమారు 5 వేల ఎకరాల్లో వరినాట్లు వేయలేదని విజయభాస్కరరావు తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని జగదీస్ తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షుడు పులగం నాగభూషణం, రైతులు రావూరి తాతాజీ, వల్లపు బాబూరావు, నాగిడి నాగార్జున, నాగిడి వెంకటనారాయణ, కొప్పర్తి చింతారావు, అందె రామాంజనేయులు, ఇతర రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పల పడి భజన

ముంజులూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: ముంజులూరులో బుధవారం రాత్రి అయ్యప్పల పడి భజన కార్యక్రమాన్ని మాలధారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పలతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక రాజులపాటి గోవిందరాజు స్వామి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మచిలీపట్నానికి చెందిన చిన్నాస్వామి నిర్వహించారు. కైకలూరుకు చెందిన చేపల రైతు నాగరాజు అయ్యప్పలకు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. రాత్రి 12 గంటల వరకూ ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.



ముంజులూరులో పడి భజనలో భక్తులు, పద్దెనిమిది మెట్లతో ఏర్పాటు చేసిన వేదిక

విద్యార్థుల సేవలు ప్రశంసనీయం


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మల్లవోలు (గూడూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక సేవలందించేందుకు ఆసక్తి చూపడం ప్రశంసనీయమని సర్పంచి పర్ణం అరుణశ్రీ అన్నారు. మచిలీపట్నం హర్ష కళాశాల జాతీయ సేవాపథక విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా శిబిరాన్ని గురువారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు తమ గ్రామాన్ని ఎంచుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలపై సర్వే

అర్తమూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: స్థానిక సమస్యలపై మచిలీపట్నం హర్ష కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గురువారం సర్వే నిర్వహించారు. రాచగుంట ఎస్సీ వాడలో ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తాగునీటి సమస్యను ప్రస్తావించారు. తదుపరి సేకరించిన సమస్యల వివరాలను గ్రామ సర్పంచి భూపతి ప్రణీత దృష్టికి తీసుకువెళ్లారు. పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వి.వీర్రాజు, కామర్స్ అధ్యాపకుడు వి.నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

బీమా పరిహారం అందజేత

ఆకులమన్నాడు (గూడూరు), న్యూస్‌టుడే: చంద్రన్న బీమా పేదలపాలిట వరమని సర్పంచి పుప్పాల రాంబాబు అన్నారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు గురువారం ఆయన బీమా పరిహారం పంపిణీ చేశారు. రాయవరంతోపాటు పలుగ్రామాల్లో చంద్రన్న బీమా సాయాన్ని అందజేసినట్లు బీమామిత్ర సుభాషిణి తెలిపారు. రూ.15తో సాధారణ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షల బీమా అందిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. ఉపసర్పంచి మహ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

పెడన

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జన్మభూమి

★ గ్రామసభల్లో ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష ★ అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు

★ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుజాతశర్మ


కొంకేపూడి సభలో ప్రసంగిస్తున్న సుజాతశర్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు


కొంకేపూడి సభకు హాజరైన మహిళలు

పెడన, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సుజాత శర్మ అన్నారు. గురువారం మండలంలోని కొంకేపూడి, పెడన 7, 8 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో వారు పాల్గొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కొంకేపూడితోపాటు నడుపూరు, బల్లిపర్రు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం, తాగునీటి సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్యసేవలు సక్రమంగా అందటంలేదని ఫిర్యాదు చేశారు. బల్లిపర్రులో ఏఎన్ఎం విధులకు హాజరు కావటంలేదని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే సొంత గ్రామం నడుపూరులోనూ పలు సమస్యలు వెలుగుచూశాయి. ప్రధానంగా నడుపూరు-కంకటావ రహదారి దుస్థితిపై ప్రజలు ఫిర్యాదు చేశారు. బల్లిపర్రులో గురుకుల కళాశాల పనితీరు సరిగా లేదని ఫిర్యాదులు అందాయి. తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎన్. హరినాథబాబు తదితరులు పాల్గొన్నారు.

పురపాలికలో... పెడన పట్టణంలోని 6, 7, 8 వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామసభలకు ప్రజలనుంచి స్పందన లభించింది. ప్రజలు ప్రధానంగా తాగునీటితోపాటు వీధిదీపాల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. పింఛన్లు మంజూరు కావటంలేదని, రేషన్ కార్డులకు అర్హత ఉన్నా ఎంపిక చేయటంలేదని నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, అమీనాబీ, దొంతు మాధవి తదితరులు పాల్గొన్నారు. గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతాల్లో ఎమ్మెల్యే కాగిత పాల్గొని ఆశీర్వదించారు. వైద్య శిబిరాల్లో రోగులను పరీక్షించి మందులు అందజేశారు.

గ్రామసభల్లో రసాభాస

★ సమస్యలపై గ్రామస్థుల ఆగ్రహం

★ అధికారులతో వాగ్వాదం


పల్లెపాలెం సభలో అధికారులను నిలదీస్తున్న మత్స్యకారులు


లక్ష్మీపురం గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

పల్లెపాలెం, లక్ష్మీపురం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్ను మండలంలోని పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు రసాభాసగా ముగిశాయి. పల్లెపాలెంలో డ్వాక్రా రుణాలకు సంబంధించి కొంత మంది మహిళలు అధికారులను చుట్టుముట్టగా, లక్ష్మీపురంలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా తెదేపా వారికే ఇస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్థులు కొందరు ఆరోపిస్తూ నిలదీశారు. దీంతో ఈ రెండు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో అధికారులు, గ్రామస్థుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. పల్లెపాలెం, లక్ష్మీపురం పంచాయతీల్లో జడ్పీ ఉన్నత పాఠశాలల వద్ద నిర్వహించిన గ్రామసభలకు సర్పంచులు బస్వాని అశ్వపతి, దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికయిన పల్లెపాలెం పంచాయతీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని గ్రామస్థులు జన్మభూమి అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో తాగటానికి నీరు లేదని, పందులు విపరీతంగా ఉన్నాయని, రోడ్లపై నీరు చేరి పారిశుధ్యం కొరవడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ స్పందించి ఆర్వో ప్లాంటు మరమ్మతులకు రూ.40 వేలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పావలా వడ్డీ రుణాలు సకాలంలో ఇప్పించడంలో వెలుగు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని డ్వాక్రా మహిళలు ఆరోపించారు. ఎన్నిక కాకుండా గ్రామ మత్స్య సహకార సంఘ అధ్యక్షుడిగా తిరుమలశెట్టి మార్కండేయులు కొనసాగుతున్నారంటూ మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడిని వెంటనే అధ్యక్షుడిగా తొలగించాలని బంటుమిల్లి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై అధికారులకు, మత్స్యకారులకు మధ్య రెండు గంటలపాటు వాదోపవాదాలు సాగాయి. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు కలగజేసుకుని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సమక్షంలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. లక్ష్మీపురంలో గ్రామస్థులు పులగం శ్రీను, పులగం రాము, పులగం పురుషోత్తం, పులగం నరసింహ గ్రామ సమస్యలపై అధికారులను నిలదీశారు. నిడమర్రు పంచాయతీ నుంచి అనధికారికంగా ఇసుకను తరలించుకుపోతున్నా, అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు అరగంటపాటు అధికారులకు, గ్రామస్థులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పలుశాఖలకు సంబంధించిన అధికారులు మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. లక్ష్మీపురంలో ముగ్గుల పోటీలు, ర్యాలీలు నిర్వహించారు. ఏఎంసీ ఛైర్మన్ గుడిశేవ మహాలక్ష్మి, ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు, వైస్ ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు మోకా సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు పులగం చిన్నబ్బులు, తహసీల్దారు విజయ్‌భరత్‌రెడ్డి, ఏపీవో సుభాషిణి, ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.నాగబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం


కంకటావలో పాసుపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత తదితరులు

కంకటావ (గూడూరు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అన్ని గ్రామాలనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు తెలిపారు. గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కంకటావ, ఆర్వీపల్లి, లేళ్లగరువు గ్రామాల్లో సభలు నిర్వహించారు. కంకటావ సభలో ఆయన మాట్లాడుతూ అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఎంపీ కొనకళ్ల నారాయణరావు దత్తత గ్రామం కంకటావలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామంలో రూ. 97 లక్షలతో చేపట్టిన ఇంటింటికీ కుళాయి పథకం తప్ప చాలా సమస్యలు అలాగే ఉండి పోయాయని మాజీ సర్పంచి గోళ్ల రామాంజనేయులు అన్నారు. ఎంపీడీవో పి.పద్మ అధ్యక్షతన జరిగిన సభల్లో ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు గోళ్ల శేషుకుమారి, మట్టా గురునాధం, పుప్పాల రామ్మోహనరావు, ఎంపీటీసీ సభ్యురాలు వాకా అమ్మాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట పోతురాజు, మండల ప్రత్యేక అధికారి పీఎస్సార్ ప్రసాదు తదితరులు ప్రసంగించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తల పౌష్టికాహార ప్రదర్శన, పట్టాదారు పాసుపుస్తకాలు, చంద్రన్న కానుక తదితరాలు పంపిణీ చేశారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మట్టా నరసింహారావు, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ముంజులూరులో నిర్వహించిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు పాల్గొన్నారు. తాగునీటి సమస్య, బ్యాంకు రుణాల సమస్యలను గ్రామ ప్రముఖుడు కూనపురెడ్డి వీరబాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారమవుతాయని కాగిత హామీ ఇచ్చారు. గ్రామంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వారికి అంగన్‌వాడీ కార్యకర్తలు పండ్లు, మిఠాయిలు, ఎంపీటీసీ సభ్యురాలు జోగి నళిని చీరలు అందజేశారు. తహసీల్దారు శేఖర్, ప్రత్యేక అధికారి నాగమణి, సర్పంచి సులోచన, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు పి వెంకటేశ్వరరావు, బొల్లా వెంకన్న పాల్గొన్నారు.

బర్రిపాడు (బంటుమిల్లి): గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా జన్మభూమి గ్రామ సభలో ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో కళావతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో కొందరు తమకు రేషన్ కార్డులు రాలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సాధికార సర్వే ప్రకారం ట్రాక్టరు గలవారికి తెల్ల రేషన్ కార్డులు రావని రెవెన్యూ అధికారులు వివరణ ఇచ్చారు. తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ ప్రదర్శనలో అధికారులు పాల్గొన్నారు. సర్పంచి ఎద్దు ప్రసాద్, జడ్పీటీసీ కరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు

సినిమాల

తిరువూరు: న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీవెంకట్రామ- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో శ్రీశ్రీకృష్ణ- అమెజాన్ అడ్వెంచర్

విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : 2కంట్రీస్

ఏజెన్సీ పేరు	బుకింగ్‌తేదీ	డెలివరీ తేదీ	వెయిటింగ్
రఘు ఇండేన్ (తిరువూరు) గ్యాస్ ఏజెన్సీ, 08673 252208	04	05	621
వాసవీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (విస్సన్నపేట) ఫోన్ నెం.: 08673 272977	04	10	23

గ్యాస్ సమాచారం

పారదర్శకంగా పక్కాగృహాల నిర్మాణం

మునుకుళ్ల, (తిరువూరు), న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలతో పక్కా గృహాల నిర్మాణం మసకబారగా ప్రస్తుతం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇళ్ల నిర్మాణం పారదర్శకంగా చేపట్టిందని కల్లుగీత కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాశ్‌నారాయణ తెలిపారు. మండలంలోని మునుకుళ్లలో గురువారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పునాది దశలోనే జియోట్యాగింగ్ చేయడం వల్ల లబ్ధిదారులు మాత్రమే పథకం ప్రయోజనాలను పొందటానికి దోహదం చేసిందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు వైస్ ఎంపీపీ శీలం సీత, సర్పంచి నర్సింగ్ నాగలక్ష్మి, ఎంపీడీవో వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు వెదురు వెంకటనర్సిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దుబ్బాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



తిరువూరు 7,8వ వార్డుల గ్రామసభలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న సుధారాణి, ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

అసత్య ప్రచారాలు తగదు

అక్కపాలెం(తిరువూరు): ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేయటం తగదని ఎంపీపీ జి.వెంకటేశ్వరరావు సూచించారు. అక్కపాలెంలో గురువారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పుష్పరాజ్, సర్పంచి దోమతోటి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు సువార్త, తహసీల్దార్ విజయ్‌కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు దొడ్డా లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక

తిరువూరు: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేందుకే జన్మభూమిని వేదికగా చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి తెలిపారు. స్థానిక 7,8వ వార్డులో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో చేపడుతోందని, ప్రజాప్రతినిధులు, నాయకులు భాగస్వాములై విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, కౌన్సిలర్ నాళ్లా లక్ష్మి, నిమ్మనపూడి విజయ్‌కుమార్, యంద్రాతి మాధవి, నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, కమిషనర్ జి.రఘుకుమార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేశ్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోడూరు,గోపాలపురం (ఎ.కొండూరు): ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. మండలంలోని కోడూరు, గోపాలపురంలో గురువారం జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డిలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న పండగ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ నాగేంద్రమ్మ, ఉప ఎంపీపీ గొల్లపూడి శ్రీదేవి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు వై.చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి కిషన్‌సింగ్, తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఏఈవో ఎం.రాజశేఖర్, ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో రేషన్‌కార్డు అందజేస్తున్న నేతలు, అధికారులు

ఇసుక తరలింపునకు అనుమతివ్వాలని వినతి

ఉమ్మడిదేవరపల్లి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఉమ్మడిదేవరపల్లి గ్రామ సమీపంలోని అనురాధ వాగు నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఎంపీటీసీ సభ్యులు వి.వెంకట్రావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు కోరారు. గంపలగూడెం సమీపం కట్లేరు నుంచి తీసుకెళ్లేందుకు 23 కి.మీ దూరం ఉన్నందున నెమలి, కొణిజెర్ల, ఉమ్మడిదేవరపల్లి గ్రామాలకు అనురాధ వాగు నుంచి అనుమతి ఇవ్వాలన్నారు. సర్పంచి కె.సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ కె.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు డి.వెంకటకృష్ణారావు, తెదేపా జిల్లా కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు, తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. వనం-మనంలో రహదారుల వెంట నాటిన మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీపీ వెలుగు ఉద్యోగులకు సూచించారు.



ఉమ్మడిదేవరపల్లిలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

శిబిరంలో ఫిజియోథెరపీ

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక భవిత కార్యాలయంలో గురువారం ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణ, మండల పరిధి నుంచి తరలివచ్చిన 10 మంది ప్రత్యేక అవసరాలు గల 14 ఏళ్ల లోపు చిన్నారులకు డాక్టర్ కిరణ్‌కుమార్ పరీక్షలు చేశారు. అవయవృద్ధికి క్రమం తప్పకుండా చేయాల్సిన వ్యాయామంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

సీపీఎస్ విధానం రద్దు కోరుతూ వినతి

తిరువూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ, యూటీఎఫ్ నాయకులు తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. అక్కపాలెంలో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో వినతిపత్రం అందజేశారు. నాయకులు యూవీ శేషారావు, వెంకటేశ్వరరావు, ముత్తయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు 5, 6వ వార్డులు, మండలంలోని ముష్టికుంట్ల, కొమ్మిరెడ్డిపల్లి శుక్రవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

✦ తిరువూరు పట్టణ, మండల పరిధిలో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం మొక్కలు నాటడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు.

వేమిరెడ్డిపల్లి(విస్సన్నపేట) : వేమిరెడ్డిపల్లి ప్రాథమిక సహకార సంఘం భవనం వద్ద ఉదయం 9గంటల నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభ జరుగుతుందని ఎంపీడీవో జి.రాణి తెలిపారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: ✦ మండలంలోని కొణిజెర్ల, ఊటుకూరు గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తారు.

✦ పెనుగొలను బోడు మీద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తారు.

✦ ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు.

పల్లె కబుర్లు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని నెమలి, ఉమ్మడిదేవరపల్లి గ్రామాల్లో గురువారం పశువైద్యాధికారులు జె.మంజీలాల్, డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు.

☛ నెమలి, ఉమ్మడిదేవరపల్లిలో ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యురాలు వై.పల్లవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.

సావిత్రీబాయి పూలే ఆదర్శం కావాలి

తిరువూరు, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.అపర్ణ సూచించారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గురువారం ఉపాధ్యాయనుల దినోత్సవం నిర్వహించారు. పట్టణ, మండల పరిధిలోని విశ్రాంత ఉపాధ్యాయనులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సుధాకర్, ముత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉపాధ్యాయనులకు సత్కారం

ఆకట్టుకున్న 'జన్మభూమి' లోగో

మునుకుళ్ల(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని మునుకుళ్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జన్మభూమి మా ఊరు సందర్భంగా విద్యార్థులు గురువారం వేసిన 'జన్మభూమి' లోగో రంగవల్లి ఆకట్టుకుంది. గంట పాటు శ్రమించి రంగులు, ముగ్గు వినియోగించి రంగవల్లిని రూపొందించారు.

అనాథలకు భోజన వసతి

తిరువూరు, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్, అంతర్జాతీయ అధ్యక్షుడు నరేశ్‌అగర్వాల్ జన్మదినం సందర్భంగా స్థానిక అమ్మా ఆశ్రమానికి చెందిన అనాథలకు తిరువూరు క్లబ్ ఆధ్వర్యంలో గురువారం భోజన వసతి కల్పించారు. క్లబ్ సభ్యుడు సంకా రాంబాబు వితరణగా వారికి భోజనం సమకూర్చారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాధాకృష్ణ, సంకురాత్రి జనార్దనరావు, రాజేశ్‌ఖన్నా, రాంబాబు, రాజారావు, కృష్ణమోహన్, రామసీత పాల్గొన్నారు.

సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ

లక్ష్మీపురం, ఆంజనేయపురం(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం, అక్కపాలెంలో చంద్రన్న కానుకల పంపిణీని ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు గురువారం ప్రారంభించారు. తహసీల్దార్ విజయ్‌కుమార్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఆంజనేయపురంలో సర్పంచి మామిడి కుటుంబరావు కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్ డీటీ రామచంద్రరాజు పాల్గొన్నారు.



అక్కపాలెంలో కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయబిందు

ధర వరలు

రైతుబజారులో నిన్నటి ధరలు: (రూపాయల్లో)

టమాట- 10, వంకాయలు- 17, వంకాయలు గుండ్రం- 15, బెండ- 20, పచ్చిమిర్చి- 21, కాకర- 22, బీర- 28,30, క్యాలీఫ్లవర్ 10,12, క్యాబేజీ- 14, క్యారెట్- 44, దొండ- 20, బంగాళదుంప- 13, ఉల్లిపాయలు- 40, గోరుచిక్కుడు- 20, దోస- 18, సొరకాయ ఒక్కటి- 7,8, పొట్లకాయ- 8,10, అరటికాయ- 5,6, చిక్కుళ్లు-28, చామదుంప- 34, ములక్కాయ- 7,8, ఆకుకూర కట్టలు- 2, కొత్తిమీర కట్ట- 3,5 పుదీనా కట్ట- 3,5, కంద- 24, బీట్‌రూట్- 23, కీరదోస- 13, ఫ్రెంచ్‌బీన్స్- 26, క్యాప్సికం- 43, అల్లం- 32, వెల్లుల్లి- 48, కోడిగుడ్డు- 4.

✦ వినియోగదారులు ఫిర్యాదులకు, సమాచారం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబరు- 98491 40364, ఒ. శ్రీకాంత్, ఎస్టేట్ ఆఫీసర్

తిరువూరు

క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు గురువారం క్షేత్రపర్యటనకు తరలివెళ్లారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కళం సమీపంలోని కుశలవ ఇండస్ట్రీస్‌ను సందర్శించారు. అక్కడి యంత్ర పరికరాలను, పనితీరును కార్మికులు, ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. తయారు చేస్తున్న పరికరాలు, మార్కెట్‌లో వాటి వినియోగం, ఎగుమతి తదితర వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.




చైతన్యనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


పుట్రేల కూడలిలో మానవహారం


నెమలిలో చెంబుకు శవయాత్ర చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

స్వచ్ఛత సాధనకు ఒక్క అడుగు

చైతన్యనగర్(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ ఒక్క అడుగు ముందుకు వేయాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాజేంద్రబాబు అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ ప్రతిభ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి-మాఊరులో భాగంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని బహిరంగ మలవిసర్జన ఆరోగ్యానికి హానికరమని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని తప్పనిసరిగా వినియోగించాలని నినాదాలు చేశారు.

కృష్ణారావుపాలెం(ఎ.కొండూరు): మరుగుదొడ్ల వినియోగించడం ద్వారా అనారోగ్యాలు దరిచేరవని ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్డిని వినియోగించాలని ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా గురువారం స్థానిక గురుకులం ఆధ్వర్యంలో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి పిన్నమనేని శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, ఉప ప్రిన్సిపల్ ఎం.అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పి.కోటిరెడ్డి, స్టాన్లీ పాల్గొన్నారు.

విస్సన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన కల్పించే ప్రదర్శనలు నిర్వహించారు. విస్సన్నపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తమ కళాశాల నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ప్రదర్శన చేశారు. దీనిలో ప్రిన్సిపల్ మల్లయ్యస్వామితో సహా పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. ఏడవ వార్డు పాఠశాల విద్యార్థులు తమ ప్రాంతంలో స్వచ్ఛత ప్రాధాన్యత వివరిస్తూ, ప్రదర్శన చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయని ఎం.జయశ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొండపర్వ ఎంపీయూపీ విద్యార్థులు తమ గ్రామంలో చెంబుకు అంతిమయాత్ర నిర్వహించారు. పుట్రేల జడ్పీ పాఠశాల పిల్లలు తమ బడి నుంచి గ్రామ కూడలి వరకు ప్రదర్శన చేసి, మానవహారం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.జయకుమార్, వ్యాయామోపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.


తిరువూరులో విద్యార్థుల ప్రదర్శన

నెమలి, సత్యాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరులో భాగంగా మండలంలోని నెమలిలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు చెంబులకు గురువారం శవయాత్ర నిర్వహించారు. పాడెకట్టి దానిపై చెంబులు ఉంచి గ్రామంలో ఊరేగించారు. సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓడీఎఫ్‌పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు చేపట్టారు. హెచ్‌ఎం జి.వి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించారు.

తిరువూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం పట్టణ ప్రధాన వీధుల్లో ప్రదర్శన కొనసాగించారు. స్వచ్ఛత నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపల్ సొంగా సరళకుమారి సూచించారు.

ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోండి

గొల్లమందల(ఎ.కొండూరు): కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు పాలశీతల కేంద్రం మేనేజర్ ఉదయ్‌కిరణ్ సూచించారు. మండలంలోని గొల్లమందలలో గురువారం పశువులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. పశువైద్యులు కృష్ణారావు 130 పశువులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు పాలకొల్లు రంగారావు, రూట్ సూపర్‌వైజర్ వరప్రసాద్, వేతన కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

విస్సన్నపేట, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ విస్సన్నపేటలో ఎమ్మార్పీయస్ కార్యకర్తలు గురువారం ఆందోళన చేపట్టారు. స్థానిక శ్రీశ్రీ కళాశాల కూడలి వద్ద శిబిరం ఏర్పాటు చేసి, రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మల్లాది వీరయ్య మాట్లాడుతూ కృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటేశ్వరరావు, గద్దల దాసు తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొడుతున్నారు: ఎమ్మెల్యే

లక్ష్మీపురం(తిరువూరు), న్యూస్‌టుడే: ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తగులబెట్టడాన్ని ప్రోత్సహిస్తూ రాజకీయంగా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు సుధారాణి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే రక్షణనిధి ఆరోపించారు. మండలంలోని లక్ష్మీపురంలో వైకాపా శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తగులబెట్టిన ప్రదేశాన్ని గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో ఆమె ప్రోద్బలంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఐ, ఎస్సైను కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బొల్లినేని నిరంజన్, పరసా శ్రీనివాసరావు, రేగళ్ల మోహనరెడ్డి, జంగా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేడు రెండు గ్రామాల్లో గ్రామసభలు

కంభంపాడు(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరులో భాగంగా శుక్రవారం మండలంలోని కంభంపాడు, గొల్లమందలలో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు తెలిపారు.

వీరాంజనేయుని ఆదాయం రూ.1.52 లక్షలు

మేడూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని మేడూరు వీరాంజనేయస్వామికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. 69 రోజులకు రూ.1,52,393 ఆదాయం లభించినట్లు ఆలయ అధికారి జె.రాంబాబు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఎ.శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, అర్చకులు లెక్కింపులో పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షాధారులకు ఇరుముడి వేడుకలు

గంపలగూడెం: అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు గంపలగూడెం చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో గురువారం ఇరుముడి వేడుకను సంప్రదాయంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన 28 మంది అయ్యప్ప భక్తులు సీహెచ్.హనుమంతరావు ఆధ్వర్యంలో ఎస్.శ్రీనివాసరావు గురుస్వామి దీక్షాపరులకు ఇరుముడి ధరింపజేశారు. అనంతరం రైలు మార్గంలో శబరిమలై యాత్రకు తరలివెళ్లారు.


శివాలయంలో ఇరుముడి ధరిస్తున్న అయ్యప్ప దీక్షాధారులు

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత


కబడ్డీ ఆడుతూ ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు, న్యూస్‌టుడే: గతంతో పోల్చితో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడిన నేపథ్యంలో క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల పదో వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే అంతర డిగ్రీ కళాశాలల ఆటల పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం క్రీడలకు చక్కటి ప్రోత్సాహం ఉన్నందున విద్యార్థినులు చదువుతో పాటు తాము ఎంపిక చేసుకున్న ఆటల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం ఆయన కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, షటిల్, త్రోబాల్ కోర్టులను ప్రారంభించారు. కొద్దిసేపు కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ నాళ్లా మురళి, కౌన్సిలర్ చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, పీడీ జొన్నాడ రంగారావులు పాల్గొన్నారు. తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల పరిధిలోని డిగ్రీ కళాశాలలకు చెందిన 500 మంది బాలబాలికలు ఆటపోటీల్లో తలపడేందుకు తరలివచ్చారు. సీనియర్ విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ వంటి ఆటలపోటీలు నిర్వహించారు. మొదటిసారి ఇక్కడ పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన పోటీలను తిలకించేందుకు పట్టణ పరిధిలోని ఆయా విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు తరలివచ్చారు. కేరింతలు, చప్పట్లతో ఉత్సాహపర్చారు.

వావిలాల, మునుకుళ్ల(తిరువూరు), న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, మహిళలకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించారు. మునుకుళ్ల, వావిలాలలో ఉపాధ్యాయనులు బాలికలతో కలిసి ఖోఖో, కబడ్డీ, మ్యూజికల్ ఛైర్స్ వంటి ఆటలాడారు. చౌటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మరుగుదొడ్ల ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక 8వ వార్డులో అవగాహన ప్రదర్శనను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, కౌన్సిలర్లు నాళ్లా లక్ష్మి, యంద్రాతి మాధవి, నిమ్మనపూడి విజయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు కరీం, కమిషనర్ జి.రఘుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.


గోసవీడులో పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై శివరామకృష్ణ

గోసవీడు(గంపలగూడెం): గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదని, తమలోని క్రీడా నైపుణ్యాలకు పదును పెడితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ఎస్సై పి.శివరామకృష్ణ అన్నారు. మండలంలోని గోసవీడు బీసీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా గంపలగూడెం, ఎర్రుపాలెం, తిరువూరు, మధిర మండలాల స్థాయిలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. సర్పంచి కె.రజనీకాంత్, ఉపసర్పంచి బి.కృష్ణ, మాజీ సర్పంచి ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎస్.నరసింహారావు, నిర్వాహకులు కె.కిరణ్, పి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకి, ఎ.నరసింహ, బి.గోపి పాల్గొన్నారు.


మునుకుళ్లలో విద్యార్థినులతో కలిసి ఉపాధ్యాయుల కబడ్డీ


వావిలాలలో ఖోఖో ఆడుతున్న బాలికలు

కైకలూరులో
విజయలక్ష్మి: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
మాగంటి: హలో
ముదినేపల్లిలో **పూర్ణిమ:** హలో

సినిమాలు

కైకలూరు

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (నిన్నటివి)

కైకలూరు (కిలో రూ.ల్లో) టమాట 12, వంకాయ 18, బెండ 22, పచ్చిమిర్చి 21, బీర 26, కాకర 22, క్యాలిఫ్లవర్ 12/10, క్యాబేజి 14, క్యారెట్ 44, దొండ 20, బంగాళదుంప 14, ఉల్లిపాయ 40, పొట్ల 10/8, దోస 18, సొర 8/7, గోరు చిక్కుడు 20, మునగ 8/7, చేమదుంప 34, ముల్లంగి 5, అరటి 6/5, కంద 24, కీరదోస 14, బీన్స్ 26, క్యాప్సికం 42, చిక్కుడు 30

దళితులపై దాడులను అరికట్టాలి

కలిదిండి, న్యూస్‌టుడే: సమాజంలో దళితులపై దాడులు నానాటికీ పెరిగిపోతున్నాయని, వాటిని పూర్తిగా అరికట్టాలని కుల వివక్ష పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దాసరి సాల్మన్ రాజు, సీఐటీయూ డివిజన్ ఉపాధ్యక్షుడు డీటీ మూర్తి చైతన్య గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన దాడులను వారు ఖండించారు. ఏపీలోనూ ఇదే తరహా దాడులు కొనసాగుతున్నాయని, ఇవి జిల్లా వరకూ వ్యాపించాయని తెలిపారు. కలిదిండి మండలంలో దళితులపై దాడులు జరుగుతున్నట్లు చెప్పారు. వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.

హలో ఈనాడు

కైకలూరు : 80085 74687, ముదినేపల్లి: 80085 74693
మండవల్లి: 70329 75435, కలిదిండి: 80086 11400
మీ ప్రాంతంలో సమస్యలను పైనెంబర్లకు ఫోన్ చేసి చెప్పాలి

న్యూస్‌టుడే, కైకలూరు, కలిదిండి

? గ్రామంలో మట్టి ట్రాక్టర్లు నిత్యం రాకపోకలు సాగించడం వల్ల చాలా ప్రమాదకరంగా ఉంది.
- నాగేంద్రరావు, అగ్రహారం

★ మట్టిట్రాక్టర్లు నిబంధనలకు అనుగుణంగా తిరిగేలా చర్యలు తీసుకుంటాం. **- వి.రవికుమార్, సీఐ, కైకలూరు**

? గ్రామంలోని కాల్వగట్టు వారికి మరుగుదొడ్ల నిర్మాణం చేయించండి. **- రాజేష్, కైకలూరు**

★ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాలువ గట్టు ఆక్రమణ దారులకు మరుగుదొడ్లు మంజూరుకు అవకాశం లేదు. సమీపంలోని ప్రభుత్వ భూమి లభ్యంగా ఉంటే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతాం.
- ఆర్.దివాకర్, ఎంపీడీవో

? కలిదిండి నుంచి కైకలూరు బస్‌ఛార్జి రూ.13 ఉంటే ఆటోకి రూ.20 తీసుకుంటున్నారు. కలిదిండి నుంచి వరహాపట్నం రూ.6 ఉంటే రూ.15 తీసుకుంటున్నారు.
- ముంద్రు శ్యామ్‌రాజు, జిల్లా దళిత మహాసభ అధ్యక్షుడు, కలిదిండి

★ దీనిపై విచారించి, తగు చర్యలు తీసుకుంటాం.
- సుధాకర్, ఎస్సై, కలిదిండి

? గ్రామంలోని రక్షిత పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితంగా ఉంటున్నాయి. సమయపాలన పాటించడంలేదు. **- సీహెచ్ సురేశ్, ఆవకూరు**

★ రోజూ నిర్ణీత సమయానికి మంచినీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం. **- గంగరాజు, సర్పంచి, ఆవకూరు**

గ్యాస్ సమాచారం

కలిదిండి, కైకలూరు, న్యూస్‌టుడే: భారత్ గ్యాస్ (శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్ 222470, 224033 జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాస్ సరఫరా చేస్తారు.

- భారత్ గ్యాస్ (కనకదుర్గ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 222028. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న సరఫరా చేస్తారు.
- మండవల్లి: భారత్ గ్యాస్ (శ్రీవాణి గ్యాస్ ఏజెన్సీ). ఆఫీస్ ఫోన్: 227271. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాసు ఇస్తారు.
- ముదినేపల్లి: భారత్ గ్యాస్ (శ్రీనివాస్ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్: 94401 56789. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాస్ ఇస్తారు.
- కలిదిండి: ఇండియన్ గ్యాస్ (శివశివానీ గ్యాస్ ఏజెన్సీ) ఆఫీస్ ఫోన్:232579. జనవరి 6న నమోదు చేసుకున్న వారికి జనవరి 19న గ్యాస్ ఇస్తారు.
- కైకలూరు, కలిదిండి వినియోగదారులు పౌరసరఫరాల శాఖ డీటీ టీవీ.సుబ్రహ్మణ్యాచారి 81795 13636లో, మండవల్లి వినియోగదారులు ఎ.శివకుమార్, సెల్: 77028 22225, ముదినేపల్లి వినియోగదారులైతే డీటీ 94910 36999లో సంప్రదించాలి.

వైద్యం ప్రతి పేదవాడికి చేరువ కావాలి



రామవరం జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి కామినేని

రామవరం, దొడ్డిపట్ల (కైకలూరు), న్యూస్‌టుడే: వైద్యం ప్రతి పేదవాడికి చేరువ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే, వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. మండలంలోని రామవరం, దొడ్డిపట్ల, నర్సాయిపాలెం గ్రామాల్లో గురువారం ఐదో విడత జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. రామవరంలో జరిగిన సభలో మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఖరీదైన ప్రభుత్వ వైద్యం అందించాలనేది లక్ష్యం అన్నారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ మొదలు, ఉచిత పరీక్షలు, డయాలసిస్ కేంద్రాలు, ఆసుపత్రులకు మౌలిక వసతులు, 104 వాహనాల చంద్రన్న సంచార వైద్యం.. ఇలా అనేక మార్పులు తెస్తున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ వైద్యం మరింత మెరుగవుతుందన్నారు. పట్టిసీమ, కైకలూరు ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధిని తెలియజేశారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం కాపు, బ్రహ్మణ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా అనేక ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత విద్యను అందజేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వైద్యాధికారిణి పద్మజారాణి, జిల్లా జన్మభూమి సభల ప్రత్యేక అధికారిణి సరసజాక్షి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సామర్ల శివకృష్ణ, ఎంపీపీ బండి సత్యవతి, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ప్రత్యేక అధికారి ఆనందబాబు, సర్పంచి గురికముక్కు కుమారి, డీఎస్పీ మహేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామసభల్లో మంత్రి కామినేని శ్రీనివాస్

❖ దొడ్డిపట్లలో.. పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి గ్రామసభలో మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జి జయమంగళ వెంకటరమణ పాల్గొని తెదేపా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.దివాకర్, తహసీల్దార్ శ్రీనివాస్‌నాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ అభివృద్ధి ఫలాలు

మోఖాశకల్వపూడి (మండవల్లి), న్యూస్‌టుడే: అర్హులైన పేదలందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని శింగనపూడి, మోఖాశకల్వపూడి, గన్నవరం గ్రామాల్లో గురువారం అధికారులు ప్రజాప్రతినిధులు జన్మభూమి కార్యాక్రమాన్ని నిర్వహించారు. గన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పేదలకు ఇళ్లస్థలాలు, గృహరుణాలు, పింఛన్లు, కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని చెత్తను సంపదగా మార్చేందుకు అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు యోచిస్తుందన్నారు. చేపల పరిశ్రమను మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక లేబరేటరీలు, శిక్షణ తరగతులను నిర్వహిస్తోందని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో ప్రజలు చైతన్యవంతులుగా మారాలన్నారు. మోఖాశకల్వపూడిలో నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఇందులో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ సాక జెసింత, తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, ఈవోపీఆర్డీ నగేశ్, ఎంఈవో ఆంజనేయప్రసాద్, సర్పంచులు జూజుల సూర్యకుమారి, మోగులూరి లక్ష్మి, జోగితల, వీరబత్తిన సుధా, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, బొప్పన జగదీష్ ప్రజాప్రతినిధులు, ఆయాశాఖాల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



దొడ్డిపట్ల జన్మభూమి సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ



మోఖాశకల్వపూడిలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ

పాఠశాలల సమస్యలపై వినతులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో ఈనెల 5న ప్రభుత్వ విద్యాశాఖ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఆరోజు ఆయా యాజమాన్య కమిటీల ద్వారా పాఠశాలకు అవసరమైన అవసరాలు గురించి వినతిరూపంలో అందించాలని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలి రాజేంద్రప్రసాద్ కోరారు. ముదినేపల్లిలో గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం 2029నాటికి విద్యారంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటిస్థానంలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. అందుకోసం యూటీఎఫ్ పిలుపు మేరకు జన్మభూమిలో పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఎస్ఎంసీ ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రాతినిధ్యం చేయాలని ఉపాధ్యాయులను కోరారు.

ర్యాలీలు.. ఆటల పోటీలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ర్యాలీలు, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో మూడో రోజు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం వల్ల కలిగే అనర్థాలు, సంక్రమించే వ్యాధుల గురించి విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. కళాశాల నుంచి విద్యార్థినీ, విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు.



ముదినేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల విద్యార్థులు, సిబ్బంది

పేద, ధనిక కులాలు మాత్రమే

కొండంగి, మట్టగుంట, ఎస్ఆర్పీఅగ్రహారం(కలిదిండి), న్యూస్‌టుడే: సమాజంలో పేద, ధనిక అనే రెండు కులాలు మాత్రమే ఉన్నాయని, పేదరికాన్ని పారదోలాలనే సంకల్పంతోనే ప్రభుత్వ అర్హులందరికీ ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కొండంగి, ఎస్ఆర్పీఅగ్రహారం, మట్టగుంటలో గురువారం గ్రామసభలను నిర్వహించారు. కొండంగిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన గ్రామసభలో మంత్రి కామినేని మాట్లాడుతూ పేదకుటుంబాల్లో ప్రధానంగా 'విద్య, వైద్యం, వివాహం' అనేవి భారంగా మారుతున్నాయని అన్నారు. వీటి భారాన్ని తగ్గించడానికి నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లోని ఆడపిల్ల పెళ్లికి ఆర్థికంగా చేయూతనివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, సర్పంచులు కోకాక మణి, బత్తిన కనకదుర్గ, బొమ్మిడి శ్రీనాగమణి, ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు నున్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



కొండంగిలో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

శ్రీనటరాజ్- **ప్రాజెక్ట్**, రేవతి- **మళ్లీరావా**, మినీరేవతి- **జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్**
శ్రీవినాయక్- **2 కంట్రీస్**, సిరికృష్ణ- **ఒక్కక్షణం**
సిరివెంకట్- **ఎమ్‌సీఏ**, వెంకటేశ్వర- **జూమంజి**
రాంశాంతి- **సీత రాముని కోసం**
రామరాజు- **హలో**
బృందావన్- **తొలిపరిచయం**

సినిమాలు

పెడన

104 సమాచారం

పెడన మండలంలోని పెదనందమూరు, గొడపాలెం, మెరికేపాలెం గ్రామాల్లో శుక్రవారం 104 వాహనం ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్యులు కోరారు.

- న్యూస్‌టుడే, గూడూరు

'ఆదర్శం' చెంతనే అధ్వానం

విద్యార్థుల అవస్థలు



కప్పలదొడ్డి ఆదర్శ ప్రాథమిక పాఠశాల వద్ద పిచ్చిమొక్కలు



బురద రహదారి పక్కన పోలవరం ఆదర్శ పాఠశాల

న్యూస్‌టుడే - గూడూరు

ఆదర్శ పాఠశాలల పేరిట భవనాలను అందంగా నిర్మించినప్పటికీ, పరిసరాల కారణంగా వాటి రూపు మసకబారుతోంది. పాఠశాల సమీపంలో అపరిశుభ్ర ప్రాంతాల కారణంగా విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా అవస్థలు పడుతున్నారు. మండలంలోని కప్పలదొడ్డి ప్రాథమిక పాఠశాల, పోలవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలను చూస్తే రంగులతో కళకళలాడుతూ భవనాలు కనిపిస్తాయి. ఆ పక్కనే అధ్వానంగా ఉన్న పరిసరాలు పాలకుల తీరును వెక్కిరిస్తున్నాయి. కప్పలదొడ్డిలో రెండు అంతస్తులతో అధునాతన భవనాలతో పాఠశాలను అభివృద్ధి చేశారు. బడి చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు ఆవరించి ఉండటంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పిల్లలను బయటకు పంపాలంటేనే ఉపాధ్యాయులు భయపడుతున్నారు. అప్పుడప్పుడూ విషసర్పాలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ఉపాధ్యాయులు పలుమార్లు పాలకుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోయింది. పాఠశాల పక్కనే గల పంచాయతీ వద్ద తరచూ గ్రామసభలు నిర్వహిస్తుంటారు. పాలకులు, ఉన్నతాధికారులు వచ్చిన సమయంలో ఈ సమస్యలను గుర్తించినప్పటికీ, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోలవరంలోనూ అంతే...

పోలవరం ప్రాథమిక పాఠశాల కూడా చూడటానికి ఆకట్టుకునేలా ఉంటుంది. కానీ చినుకుపడితే చాలు రోడ్డు నడవడానికి కూడా వీల్లేని విధంగా తయారవుతుంది. ఆ రహదారిపై నడిచి బడికి వెళ్లాలంటే విద్యార్థులు ఆందోళనకు గురవుతుంటారు. పాఠశాలకు సరిపడా ఆవరణ లేకపోవడంతో ఎదురుగా ఉన్న స్థలంలోనే ఆడుకుంటుంటారు. గ్రామంలో పలు రోడ్లు నిర్మించినప్పటికీ, ప్రధానమైన ఈ రహదారి నిర్మాణాన్ని మాత్రం విస్మరిస్తున్నారు. పాఠశాల పక్కనే రక్షణ వలయం లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కారణంగా ఉపాధ్యాయులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు చేతికందే ఎత్తులో ఫ్యూజ్ బాక్సులు ఉండటం, రక్షణ వలయం లేకపోవడంతో భయపడుతున్నారు. సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యల పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గుట్కా విక్రేతల అరెస్టు

పెడన, న్యూస్‌టుడే: పెడనలో నిషేధిత గుట్కా విక్రయిస్తున్న 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎస్సై బి.అభిమన్యు తెలిపిన వివరాల ప్రకారం.. పెడనకు చెందిన గొడవర్తి వెంకటేశ్వరరావు, గానుగుంట్ల దుర్గారావు, గానుగుంట్ల కిషోర్ నరసాపురం నుంచి గుట్కాలు టోకుగా తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. పెడనతోపాటు పరిసర గ్రామాలకు చెందిన నంబూరి లక్ష్మణరావు, ఉమ్మిటి రామలింగం, ఆత్మూరి పవన్‌కుమార్, బెజవాడ సతీష్‌బాబు, ఉమ్మిటి దుర్గలింగంలకు రిటైల్‌గా విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకొన్న పోలీసులు ఏకకాలంగా దాడులు నిర్వహించి రూ. 10 వేల విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని ఎస్సై చెప్పారు. నిషేధిత ఉత్పత్తుల విక్రయాల కారణంగా ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తోందని అన్నారు. రెండు నెలల క్రితం నిందితుల్లో ఒకరైన గొడవర్తి వెంకటేశ్వరరావు ఇంటిపై పోలీసులు దాడి చేసి పెద్దఎత్తున గుట్కాలు స్వాధీనం చేసుకున్నా, మళ్లీ అదే వ్యాపారం చేస్తుండటం గమనార్హం. విదేశీ కంపెనీ కారీస్ సిగరెట్లను ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా విక్రయిస్తున్న మరో ముగ్గురు వ్యాపారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

'ప్రాథమిక వైద్యం అందించండి'

లక్ష్మీపురంలాకు (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: గ్రామీణ వైద్యులు కేవలం ప్రాథమిక వైద్య సేవలు మాత్రమే అందిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటరాజు అన్నారు. లక్ష్మీపురంలోని లాకుల వద్ద గల జలవనరుల శాఖ భవనంలో గురువారం నిర్వహించిన సంఘ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నూతన సంవత్సరంలో గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ పరంగా మేలు చేకూరాలని ఆకాంక్షించారు. సంఘ ఏరియా కార్యదర్శి బస్వాని మురళీకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో సీహెచ్.భానుమూర్తి, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, పి.తిరుపతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

గూడూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. ఆనందలహరి అభ్యసన కార్యక్రమానికి రెండో విడతగా ఎంపికైన కంకటావ ప్రాథమిక పాఠశాలకు గురువారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో ఆకట్టుకునేలా విద్యార్థులకు బోధన అందించేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, సర్పంచి గోళ్ల శేషుకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు వాకా అమ్మాజి, మండల ప్రత్యేక అధికారి వీఎస్సార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన అవసరం

పోలవరం (గూడూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరమని మల్లవోలు ఎస్‌బీఐ మేనేజర్ పవన్ అన్నారు. లేడియాంప్తిల్ కళాశాల జాతీయ సేవా పథక విభాగం ఆధ్వర్యంలో గ్రామంతోపాటు ఐదుగుళ్లపల్లి గ్రామంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాల వివరాలతో విద్యార్థులు రూపొందించిన కరపత్రాలను ఆయనతోపాటు సర్పంచులు కారుపర్తి రత్నం, యక్కటి రవికుమార్ ఆవిష్కరించారు. విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, కారుపర్తి మల్లి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఎవరి వంతు బాధ్యతను వారు పోషిస్తేనే స్వచ్ఛభారత్ సాధ్యమవుతుందని బంటుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.బి సాల్మన్‌రాజు పేర్కొన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ప్రదర్శన నిర్వహించారు. వ్యక్తిగత శుభ్రతతోపాటు ఎవరి పరిసరాలను వారే శుభ్రం చేసుకుంటే 50 శాతం స్వచ్ఛత సాధించినట్లేనన్నారు. ప్రజలు ఐక్యతగా స్వచ్ఛభారత్ లక్ష్యసాధన కోసం శ్రమించాలన్నారు. స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించేందుకు పలు నినాదాలతో విద్యార్థులు, అధ్యాపకులు ప్రదర్శన నిర్వహించారు.

రహదారి విస్తరణ పనులతో కాలువ పూడ్చివేత

గరిశపూడి (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: 216 జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తున్న అధికారులు రోడ్డును తవ్వి కృత్తివెన్ను-బంటుమిల్లి ప్రధాన పంట కాల్వలోకి వేయడంతో పూడిక పోయి దిగువ రైతులకు చుక్క నీరు అందని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కాల్వను తవ్వించుకోవాలంటే కనీసం మార్జిన్ కూడా లేకుండా చేస్తున్నారని గురువారం మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణకు విన్నవించారు. లక్ష్మీపురంలో జన్మభూమి గ్రామసభలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయనను మార్గమధ్యంలో ఆపి కాలువ పరిస్థితిని వివరించారు. కాలువ వెడల్పు 8 మీటర్లు ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారి విస్తరణ పనులు చేస్తున్నారని రైతులు పేర్కొన్నారు. రైతులంతా సంతకాలు చేసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని సత్యనారాయణ సూచించారు. రైతులు ఆయన అర్జీ అందజేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చిస్తానని, రైతులకు మేలు జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.



కృత్తివెన్ను-బంటుమిల్లి ప్రధాన పంటకాల్వలో మాట్లం తూము సమీపంలో పూడికను ప్రత్యేక అధికారి సత్యనారాయణకు చూపుతున్న రైతులు

కిందకు నీరు వెళ్లదు...

అనంతరం జాతీయ రహదారి విస్తరణ పనుల అధికారి జగదీష్ అక్కడకు చేరుకొని డీసీ ఛైర్మన్ నెక్కంటి విజయభాస్కరరావుతో మాట్లాడారు. కృత్తివెన్ను మండలంలో ఎండపల్లి నుంచి లక్ష్మీపురం లాకుల వరకు కాల్వ సుమారు 21 కిలోమీటర్లు ఉందని, పొడువునా పూడ్చివేస్తే రైతులకు చుక్కనీరు కూడా కిందకు వెళ్లదని ఆందోళన వ్యక్తం చేశారు. సార్వాకు నీరిచ్చినా, అండర్ టన్నెల్ దిగువకు రాకపోవడంతో సుమారు 5 వేల ఎకరాల్లో వరినాట్లు వేయలేదని విజయభాస్కరరావు తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని జగదీస్ తెలిపారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షుడు పులగం నాగభూషణం, రైతులు రావూరి తాతాజీ, వల్లపు బాబూరావు, నాగిడి నాగార్జున, నాగిడి వెంకటనారాయణ, కొప్పర్తి చింతారావు, అందె రామాంజనేయులు, ఇతర రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పల పడి భజన

ముంజులూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: ముంజులూరులో బుధవారం రాత్రి అయ్యప్పల పడి భజన కార్యక్రమాన్ని మాలధారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్పలతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక రాజులపాటి గోవిందరాజు స్వామి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మచిలీపట్నానికి చెందిన చిన్నాస్వామి నిర్వహించారు. కైకలూరుకు చెందిన చేపల రైతు నాగరాజు అయ్యప్పలకు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. రాత్రి 12 గంటల వరకూ ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.



ముంజులూరులో పడి భజనలో భక్తులు, పద్దెనిమిది మెట్లతో ఏర్పాటు చేసిన వేదిక

విద్యార్థుల సేవలు ప్రశంసనీయం



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మల్లవోలు (గూడూరు), న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక సేవలందించేందుకు ఆసక్తి చూపడం ప్రశంసనీయమని సర్పంచి పర్ణం అరుణశ్రీ అన్నారు. మచిలీపట్నం హర్ష కళాశాల జాతీయ సేవాపథక విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా శిబిరాన్ని గురువారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సేవా కార్యక్రమాల నిర్వహణకు తమ గ్రామాన్ని ఎంచుకోవడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలపై సర్వే

అర్తమూరు (బంటుమిల్లి), న్యూస్‌టుడే: స్థానిక సమస్యలపై మచిలీపట్నం హర్ష కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గురువారం సర్వే నిర్వహించారు. రాచగుంట ఎస్సీ వాడలో ఇంటింటికీ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తాగునీటి సమస్యను ప్రస్తావించారు. తదుపరి సేకరించిన సమస్యల వివరాలను గ్రామ సర్పంచి భూపతి ప్రణీత దృష్టికి తీసుకువెళ్లారు. పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వి.వీర్రాజు, కామర్స్ అధ్యాపకుడు వి.నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పెడన

బీమా పరిహారం అందజేత

ఆకులమన్నాడు (గూడూరు), న్యూస్‌టుడే: చంద్రన్న బీమా పేదలపాలిట వరమని సర్పంచి పుప్పాల రాంబాబు అన్నారు. గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు గురువారం ఆయన బీమా పరిహారం పంపిణీ చేశారు. రాయవరంతోపాటు పలుగ్రామాల్లో చంద్రన్న బీమా సాయాన్ని అందజేసినట్లు బీమామిత్ర సుభాషిణి తెలిపారు. రూ.15తో సాధారణ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షల బీమా అందిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. ఉపసర్పంచి మహ్మద్‌రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జన్మభూమి

★ గ్రామసభల్లో ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష ★ అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు

★ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుజాతశర్మ



కొంకేపూడి సభలో ప్రసంగిస్తున్న సుజాతశర్మ, అధికారులు, ప్రజాప్రతినిధులు



కొంకేపూడి సభకు హాజరైన మహిళలు

పెడన, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ సుజాత శర్మ అన్నారు. గురువారం మండలంలోని కొంకేపూడి, పెడన 7, 8 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో వారు పాల్గొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కొంకేపూడితోపాటు నడుపూరు, బల్లిపర్రు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం, తాగునీటి సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్యసేవలు సక్రమంగా అందటంలేదని ఫిర్యాదు చేశారు. బల్లిపర్రులో ఏఎన్ఎం విధులకు హాజరు కావటంలేదని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే సొంత గ్రామం నడుపూరులోనూ పలు సమస్యలు వెలుగుచూశాయి. ప్రధానంగా నడుపూరు-కంకటావ రహదారి దుస్థితిపై ప్రజలు ఫిర్యాదు చేశారు. బల్లిపర్రులో గురుకుల కళాశాల పనితీరు సరిగా లేదని ఫిర్యాదులు అందాయి. తహసీల్దారు ఎంవీ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎన్. హరినాథబాబు తదితరులు పాల్గొన్నారు.

పురపాలికలో... పెడన పట్టణంలోని 6, 7, 8 వార్డుల్లో జరిగిన జన్మభూమి గ్రామసభలకు ప్రజలనుంచి స్పందన లభించింది. ప్రజలు ప్రధానంగా తాగునీటితోపాటు వీధిదీపాల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. పింఛన్లు మంజూరు కావటంలేదని, రేషన్ కార్డులకు అర్హత ఉన్నా ఎంపిక చేయటంలేదని నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, అమీనాబీ, దొంతు మాధవి తదితరులు పాల్గొన్నారు. గర్భిణులకు నిర్వహించిన సామూహిక సీమంతాల్లో ఎమ్మెల్యే కాగిత పాల్గొని ఆశీర్వదించారు. వైద్య శిబిరాల్లో రోగులను పరీక్షించి మందులు అందజేశారు.

గ్రామసభల్లో రసాభాస

★ సమస్యలపై గ్రామస్థుల ఆగ్రహం

★ అధికారులతో వాగ్వాదం



పల్లెపాలెం సభలో అధికారులను నిలదీస్తున్న మత్స్యకారులు



లక్ష్మీపురం గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

పల్లెపాలెం, లక్ష్మీపురం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్ను మండలంలోని పల్లెపాలెం, లక్ష్మీపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు రసాభాసగా ముగిశాయి. పల్లెపాలెంలో డ్వాక్రా రుణాలకు సంబంధించి కొంత మంది మహిళలు అధికారులను చుట్టుముట్టగా, లక్ష్మీపురంలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా తెదేపా వారికే ఇస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్థులు కొందరు ఆరోపిస్తూ నిలదీశారు. దీంతో ఈ రెండు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో అధికారులు, గ్రామస్థుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. పల్లెపాలెం, లక్ష్మీపురం పంచాయతీల్లో జడ్పీ ఉన్నత పాఠశాలల వద్ద నిర్వహించిన గ్రామసభలకు సర్పంచులు బస్వాని అశ్వపతి, దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికయిన పల్లెపాలెం పంచాయతీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని గ్రామస్థులు జన్మభూమి అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో తాగటానికి నీరు లేదని, పందులు విపరీతంగా ఉన్నాయని, రోడ్లపై నీరు చేరి పారిశుద్ధ్యం కొరవడిందని ఆందోళన వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ స్పందించి ఆర్వో ప్లాంటు మరమ్మతులకు రూ.40 వేలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పావలా వడ్డీ రుణాలు సకాలంలో ఇప్పించడంలో వెలుగు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని డ్వాక్రా మహిళలు ఆరోపించారు. ఎన్నిక కాకుండా గ్రామ మత్స్య సహకార సంఘ అధ్యక్షుడిగా తిరుమలశెట్టి మార్కండేయులు కొనసాగుతున్నారంటూ మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడిని వెంటనే అధ్యక్షుడిగా తొలగించాలని బంటుమిల్లి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై అధికారులకు, మత్స్యకారులకు మధ్య రెండు గంటలపాటు వాదోపవాదాలు సాగాయి. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు కలగజేసుకుని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు సమక్షంలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. లక్ష్మీపురంలో గ్రామస్థులు పులగం శ్రీను, పులగం రాము, పులగం పురుషోత్తం, పులగం నరసింహ గ్రామ సమస్యలపై అధికారులను నిలదీశారు. నిడమర్రు పంచాయతీ నుంచి అనధికారికంగా ఇసుకను తరలించుకుపోతున్నా, అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు అరగంటపాటు అధికారులకు, గ్రామస్థులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పలుశాఖలకు సంబంధించిన అధికారులు మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. లక్ష్మీపురంలో ముగ్గుల పోటీలు, ర్యాలీలు నిర్వహించారు. ఏఎంసీ ఛైర్మన్ గుడిశేవ మహాలక్ష్మి, ఎంపీపీ వల వల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసీరావు, వైస్ ఎంపీపీ తమ్ము మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు మోకా సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు పులగం చిన్నబ్బులు, తహసీల్దారు విజయ్‌భరత్‌రెడ్డి, ఏపీవో సుభాషిణి, ఎంఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.నాగబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



కంకటావలో పాసుపుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాగిత తదితరులు

కంకటావ (గూడూరు), న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అన్ని గ్రామాలనూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు తెలిపారు. గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కంకటావ, ఆర్వేపల్లి, లేళ్లగరువు గ్రామాల్లో సభలు నిర్వహించారు. కంకటావ సభలో ఆయన మాట్లాడుతూ అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఎంపీ కొనకళ్ల నారాయణరావు దత్తత గ్రామం కంకటావలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామంలో రూ. 97 లక్షలతో చేపట్టిన ఇంటింటికీ కుళాయి పథకం తప్ప చాలా సమస్యలు అలాగే ఉండి పోయాయని మాజీ సర్పంచి గోళ్ల రామాంజనేయులు అన్నారు. ఎంపీడీవో పి.పద్మ అధ్యక్షతన జరిగిన సభల్లో ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు గోళ్ల శేషుకుమారి, మట్టా గురునాధం, పుప్పాల రామ్మోహనరావు, ఎంపీటీసీ సభ్యురాలు వాకా అమ్మాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట పోతురాజు, మండల ప్రత్యేక అధికారి పీఎస్సార్ ప్రసాదు తదితరులు ప్రసంగించారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తల పౌష్టికాహార ప్రదర్శన, పట్టాదారు పాసుపుస్తకాలు, చంద్రన్న కానుక తదితరాలు పంపిణీ చేశారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మట్టా నరసింహారావు, మట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ముంజులూరులో నిర్వహించిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో శాసనసభ్యుడు కాగిత వెంకట్రావు పాల్గొన్నారు. తాగునీటి సమస్య, బ్యాంకు రుణాల సమస్యలను గ్రామ ప్రముఖుడు కూనపురెడ్డి వీరబాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారమవుతాయని కాగిత హామీ ఇచ్చారు. గ్రామంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. వారికి అంగన్‌వాడీ కార్యకర్తలు పండ్లు, మిఠాయిలు, ఎంపీటీసీ సభ్యురాలు జోగి నళిని చీరలు అందజేశారు. తహసీల్దారు శేఖర్, ప్రత్యేక అధికారి నాగమణి, సర్పంచి సులోచన, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు పి వెంకటేశ్వరరావు, బొల్లా వెంకన్న పాల్గొన్నారు.

బర్రిపాడు (బంటుమిల్లి): గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా జన్మభూమి గ్రామ సభలో ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో కళావతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో కొందరు తమకు రేషన్ కార్డులు రాలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సాధికార సర్వే ప్రకారం ట్రాక్టరు గలవారికి తెల్ల రేషన్ కార్డులు రావని రెవెన్యూ అధికారులు వివరణ ఇచ్చారు. తాగునీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ ప్రదర్శనలో అధికారులు పాల్గొన్నారు. సర్పంచి ఎద్దు ప్రసాద్, జడ్పీటీసీ కరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సినిమాల

తిరువూరు: న్యూప్యాలెస్ - 2 కంట్రీస్
శ్రీవెంకట్రామ- ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీవెంకటేశ్వర- హలో శ్రీశ్రీకృష్ణ- అమెజాన్ అడ్వెంచర్

విస్సన్నపేట:
వెంకటేశ్వర : ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
శ్రీనివాస : 2కంట్రీస్

తిరువూరు

ఏజెన్సీ పేరు	బుకింగ్‌తేదీ	డెలివరీ తేదీ	వెయిటింగ్
రఘు ఇండేన్ (తిరువూరు) గ్యాస్ ఏజెన్సీ, 08673 252208	04	05	621
వాసవీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (విస్సన్నపేట) ఫోన్ నెం.: 08673 272977	04	10	23

గ్యాస్ సమాచారం

పారదర్శకంగా పక్కాగృహాల నిర్మాణం

మునుకుళ్ల, (తిరువూరు), న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలతో పక్కా గృహాల నిర్మాణం మసకబారగా ప్రస్తుతం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రభుత్వం ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇళ్ల నిర్మాణం పారదర్శకంగా చేపట్టిందని కల్లుగీత కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాశ్‌నారాయణ తెలిపారు. మండలంలోని మునుకుళ్లలో గురువారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పునాది దశలోనే జియోట్యాగింగ్ చేయడం వల్ల లబ్ధిదారులు మాత్రమే పథకం ప్రయోజనాలను పొందటానికి దోహదం చేసిందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు వైస్ ఎంపీపీ శీలం సీత, సర్పంచి నర్సింగ్ నాగలక్ష్మి, ఎంపీడీవో వెంకటరమణ, నీటి సంఘం అధ్యక్షుడు వెదురు వెంకటనర్సిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దుబ్బాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



తిరువూరు 7,8వ వార్డుల గ్రామసభలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న సుధారాణి, ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

అసత్య ప్రచారాలు తగదు

అక్కపాలెం(తిరువూరు): ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేయటం తగదని ఎంపీపీ జి.వెంకటేశ్వరరావు సూచించారు. అక్కపాలెంలో గురువారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు పుష్పరాజ్, సర్పంచి దోమతోటి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు సువార్త, తహసీల్దార్ విజయ్‌కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు దొడ్డా లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక

తిరువూరు: క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేందుకే జన్మభూమిని వేదికగా చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి తెలిపారు. స్థానిక 7,8వ వార్డులో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో చేపడుతోందని, ప్రజాప్రతినిధులు, నాయకులు భాగస్వాములై విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, కౌన్సిలర్ నాళ్లా లక్ష్మి, నిమ్మనపూడి విజయ్‌కుమార్, యండ్రాతి మాధవి, నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, కమిషనర్ జి.రఘుకుమార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేశ్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోడూరు,గోపాలపురం (ఎ.కొండూరు): ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎంపీపీ వాసం మునియ్య అన్నారు. మండలంలోని కోడూరు, గోపాలపురంలో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డిలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, చంద్రన్న పండగ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ నాగేంద్రమ్మ, ఉప ఎంపీపీ గొల్లపూడి శ్రీదేవి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు వై.చంద్రశేఖర్, మండల ప్రత్యేకాధికారి కిషన్‌సింగ్, తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఏఈవో ఎం.రాజశేఖర్, ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో రేషన్‌కార్డు అందజేస్తున్న నేతలు, అధికారులు

ఇసుక తరలింపునకు అనుమతివ్వాలని వినతి

ఉమ్మడిదేవరపల్లి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఉమ్మడిదేవరపల్లి గ్రామ సమీపంలోని అనురాధ వాగు నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇసుక తరలించేందుకు అనుమతి ఇవ్వాలని గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఎంపీటీసీ సభ్యులు వి.వెంకట్రావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సీహెచ్.రాజేశ్వరరావు కోరారు. గంపలగూడెం సమీపం కట్లేరు నుంచి తీసుకెళ్లేందుకు 23 కి.మీ దూరం ఉన్నందున నెమలి, కొణిజెర్ల, ఉమ్మడిదేవరపల్లి గ్రామాలకు అనురాధ వాగు నుంచి అనుమతి ఇవ్వాలన్నారు. సర్పంచి కె.సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ కె.శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు డి.వెంకటకృష్ణారావు, తెదేపా జిల్లా కార్యదర్శి వై.నాగమల్లేశ్వరరావు, తహసీల్దారు షాకీరున్నీసాబేగం, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, వివిధ శాఖల అధికారులు మాట్లాడారు. వనం-మనంలో రహదారుల వెంట నాటిన మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీపీ వెలుగు ఉద్యోగులకు సూచించారు.



ఉమ్మడిదేవరపల్లిలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

శిబిరంలో ఫిజియోథెరపీ

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక భవిత కార్యాలయంలో గురువారం ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణ, మండల పరిధి నుంచి తరలివచ్చిన 10 మంది ప్రత్యేక అవసరాలు గల 14 ఏళ్ల లోపు చిన్నారులకు డాక్టర్ కిరణ్‌కుమార్ పరీక్షలు చేశారు. అవయవృద్ధికి క్రమం తప్పకుండా చేయాల్సిన వ్యాయామంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

సీపీఎస్ విధానం రద్దు కోరుతూ వినతి

తిరువూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ, యూటీఎఫ్ నాయకులు తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. అక్కపాలెంలో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో వినతిపత్రం అందజేశారు. నాయకులు యూవీ శేషారావు, వెంకటేశ్వరరావు, ముత్తయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గంలో నేడు

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు 5, 6వ వార్డులు, మండలంలోని ముష్టికుంట్ల, కొమ్మిరెడ్డిపల్లి శుక్రవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు జరుగుతాయి.

✦ తిరువూరు పట్టణ, మండల పరిధిలో ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం మొక్కలు నాటడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు.

వేమిరెడ్డిపల్లి(విస్సన్నపేట) : వేమిరెడ్డిపల్లి ప్రాథమిక సహకార సంఘం భవనం వద్ద ఉదయం 9గంటల నుంచి జన్మభూమి మాఊరు గ్రామసభ జరుగుతుందని ఎంపీడీవో జి.రాణి తెలిపారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే: ✦ మండలంలోని కొణిజెర్ల, ఊటుకూరు గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తారు.

✦ పెనుగొలను బోడు మీద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తారు.

✦ ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు.

పల్లె కబుర్లు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని నెమలి, ఉమ్మడిదేవరపల్లి గ్రామాల్లో గురువారం పశువైద్యాధికారులు జె.మంజీలాల్, డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు.

☛ నెమలి, ఉమ్మడిదేవరపల్లిలో ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యురాలు వై.పల్లవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.

సావిత్రీబాయి పూలే ఆదర్శం కావాలి

తిరువూరు, న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.అపర్ణ సూచించారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గురువారం ఉపాధ్యాయనుల దినోత్సవం నిర్వహించారు. పట్టణ, మండల పరిధిలోని విశ్రాంత ఉపాధ్యాయనులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సుధాకర్, ముత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉపాధ్యాయనులకు సత్కారం

ఆకట్టుకున్న 'జన్మభూమి' లోగో

మునుకుళ్ల(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని మునుకుళ్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జన్మభూమి మా ఊరు సందర్భంగా విద్యార్థులు గురువారం వేసిన 'జన్మభూమి' లోగో రంగవల్లి ఆకట్టుకుంది. గంట పాటు శ్రమించి రంగులు, ముగ్గు వినియోగించి రంగవల్లిని రూపొందించారు.

అనాథలకు భోజన వసతి

తిరువూరు, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్, అంతర్జాతీయ అధ్యక్షుడు నరేశ్‌అగర్వాల్ జన్మదినం సందర్భంగా స్థానిక అమ్మా ఆశ్రమానికి చెందిన అనాథలకు తిరువూరు క్లబ్ ఆధ్వర్యంలో గురువారం భోజన వసతి కల్పించారు. క్లబ్ సభ్యుడు సంకా రాంబాబు వితరణగా వారికి భోజనం సమకూర్చారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు రాధాకృష్ణ, సంకురాత్రి జనార్దనరావు, రాజేశ్‌ఖన్నా, రాంబాబు, రాజారావు, కృష్ణమోహన్, రామసీత పాల్గొన్నారు.

సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ

లక్ష్మీపురం, ఆంజనేయపురం(తిరువూరు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం, అక్కపాలెంలో చంద్రన్న కానుకల పంపిణీని ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు కిలారు విజయబిందు గురువారం ప్రారంభించారు. తహసీల్దార్ విజయ్‌కుమార్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఆంజనేయపురంలో సర్పంచి మామిడి కుటుంబరావు కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్ డీటీ రామచంద్రరాజు పాల్గొన్నారు.



అక్కపాలెంలో కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయబిందు

ధర వరలు

రైతుబజారులో నిన్నటి ధరలు: (రూపాయల్లో)

టమాట- 10, వంకాయలు- 17, వంకాయలు గుండ్రం- 15, బెండ- 20, పచ్చిమిర్చి- 21, కాకర- 22, బీర- 28,30, క్యాలీఫ్లవర్ 10,12, క్యాబేజీ- 14, క్యారెట్- 44, దొండ- 20, బంగాళదుంప- 13, ఉల్లిపాయలు- 40, గోరుచిక్కుడు- 20, దోస- 18, సొరకాయ ఒక్కటి- 7,8, పొట్లకాయ- 8,10, అరటికాయ- 5,6, చిక్కుళ్లు-28, చామదుంప- 34, ములక్కాయ- 7,8, ఆకుకూర కట్టలు- 2, కొత్తిమీర కట్ట- 3,5 పుదీనా కట్ట- 3,5, కంద- 24, బీట్‌రూట్- 23, కీరదోస- 13, ఫ్రెంచ్‌బీన్స్- 26, క్యాప్సికం- 43, అల్లం- 32, వెల్లుల్లి- 48, కోడిగుడ్డు- 4.

✦ వినియోగదారులు ఫిర్యాదులకు, సమాచారం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబరు- 98491 40364, ఒ.శ్రీకాంత్, ఎస్టేట్ ఆఫీసర్

తిరువూరు

క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు గురువారం క్షేత్రపర్యటనకు తరలివెళ్లారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కళం సమీపంలోని కుశలవ ఇండస్ట్రీస్‌ను సందర్శించారు. అక్కడి యంత్ర పరికరాలను, పనితీరును కార్మికులు, ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. తయారు చేస్తున్న పరికరాలు, మార్కెట్‌లో వాటి వినియోగం, ఎగుమతి తదితర వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



చైతన్యనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


పుట్రేల కూడలిలో మానవహారం


నెమలిలో చెంబుకు శవయాత్ర చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

స్వచ్ఛత సాధనకు ఒక్క అడుగు

చైతన్యనగర్(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ ఒక్క అడుగు ముందుకు వేయాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రాజేంద్రబాబు అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ ప్రతిభ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి-మాఊరులో భాగంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని బహిరంగ మలవిసర్జన ఆరోగ్యానికి హానికరమని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని తప్పనిసరిగా వినియోగించాలని నినాదాలు చేశారు.

కృష్ణారావుపాలెం(ఎ.కొండూరు): మరుగుదొడ్ల వినియోగించడం ద్వారా అనారోగ్యాలు దరిచేరవని ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్డిని వినియోగించాలని ఈవోపీఆర్డీ ఝాన్సీరాణి అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా గురువారం స్థానిక గురుకులం ఆధ్వర్యంలో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి పిన్నమనేని శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, ఉప ప్రిన్సిపల్ ఎం.అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పి.కోటిరెడ్డి, స్టాన్లీ పాల్గొన్నారు.

విస్సన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం విద్యార్థులు స్వచ్ఛతపై అవగాహన కల్పించే ప్రదర్శనలు నిర్వహించారు. విస్సన్నపేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు తమ కళాశాల నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ప్రదర్శన చేశారు. దీనిలో ప్రిన్సిపల్ మల్లయ్యస్వామితో సహా పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. ఏడవ వార్డు పాఠశాల విద్యార్థులు తమ ప్రాంతంలో స్వచ్ఛత ప్రాధాన్యత వివరిస్తూ, ప్రదర్శన చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయని ఎం.జయశ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కొండపర్వ ఎంపీయూపీ విద్యార్థులు తమ గ్రామంలో చెంబుకు అంతిమయాత్ర నిర్వహించారు. పుట్రేల జడ్పీ పాఠశాల పిల్లలు తమ బడి నుంచి గ్రామ కూడలి వరకు ప్రదర్శన చేసి, మానవహారం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.జయకుమార్, వ్యాయామోపాధ్యాయుడు రమేష్ పాల్గొన్నారు.


తిరువూరులో విద్యార్థుల ప్రదర్శన

నెమలి, సత్యాలపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరులో భాగంగా మండలంలోని నెమలిలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు చెంబులకు గురువారం శవయాత్ర నిర్వహించారు. పాడెకట్టి దానిపై చెంబులు ఉంచి గ్రామంలో ఊరేగించారు. సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓడీఎఫ్‌పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు చేపట్టారు. హెచ్ఎం జి.వి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించారు.

తిరువూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛాంధ్రప్రదేశ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం పట్టణ ప్రధాన వీధుల్లో ప్రదర్శన కొనసాగించారు. స్వచ్ఛత నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపల్ సొంగా సరళకుమారి సూచించారు.

ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోండి

గొల్లమందల(ఎ.కొండూరు): కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు పాలశీతల కేంద్రం మేనేజర్ ఉదయ్‌కిరణ్ సూచించారు. మండలంలోని గొల్లమందలలో గురువారం పశువులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. పశువైద్యులు కృష్ణారావు 130 పశువులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు పాలకొల్లు రంగారావు, రూట్ సూపర్‌వైజర్ వరప్రసాద్, వేతన కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

విస్సన్నపేట, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ విస్సన్నపేటలో ఎమ్మార్పీయస్ కార్యకర్తలు గురువారం ఆందోళన చేపట్టారు. స్థానిక శ్రీశ్రీ కళాశాల కూడలి వద్ద శిబిరం ఏర్పాటు చేసి, రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు మల్లాది వీరయ్య మాట్లాడుతూ కృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటేశ్వరరావు, గద్దల దాసు తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొడుతున్నారు: ఎమ్మెల్యే

లక్ష్మీపురం(తిరువూరు), న్యూస్‌టుడే: ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను తగులబెట్టడాన్ని ప్రోత్సహిస్తూ రాజకీయంగా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు సుధారాణి ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే రక్షణనిధి ఆరోపించారు. మండలంలోని లక్ష్మీపురంలో వైకాపా శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తగులబెట్టిన ప్రదేశాన్ని గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల కాలంలో ఆమె ప్రోద్బలంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఐ, ఎస్సైను కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నాయకులు బొల్లినేని నిరంజన్, పరసా శ్రీనివాసరావు, రేగళ్ల మోహనరెడ్డి, జంగా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేడు రెండు గ్రామాల్లో గ్రామసభలు

కంభంపాడు(ఎ.కొండూరు),న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరులో భాగంగా శుక్రవారం మండలంలోని కంభంపాడు, గొల్లమందలలో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో ఏఎన్‌వీ నాంచారరావు తెలిపారు.

వీరాంజనేయుని ఆదాయం రూ.1.52 లక్షలు

మేడూరు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని మేడూరు వీరాంజనేయస్వామికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. 69 రోజులకు రూ.1,52,393 ఆదాయం లభించినట్లు ఆలయ అధికారి జె.రాంబాబు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఎ.శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు, అర్చకులు లెక్కింపులో పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షాధారులకు ఇరుముడి వేడుకలు

గంపలగూడెం: అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు గంపలగూడెం చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో గురువారం ఇరుముడి వేడుకను సంప్రదాయంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన 28 మంది అయ్యప్ప భక్తులు సీహెచ్.హనుమంతరావు ఆధ్వర్యంలో ఎస్.శ్రీనివాసరావు గురుస్వామి దీక్షాపరులకు ఇరుముడి ధరింపజేశారు. అనంతరం రైలు మార్గంలో శబరిమలై యాత్రకు తరలివెళ్లారు.


శివాలయంలో ఇరుముడి ధరిస్తున్న అయ్యప్ప దీక్షాధారులు

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత


కబడ్డీ ఆడుతూ ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు, న్యూస్‌టుడే: గతంతో పోల్చితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడిన నేపథ్యంలో క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. స్థానిక శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల పదో వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే అంతర డిగ్రీ కళాశాలల ఆటల పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం క్రీడలకు చక్కటి ప్రోత్సాహం ఉన్నందున విద్యార్థినులు చదువుతో పాటు తాము ఎంపిక చేసుకున్న ఆటల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం ఆయన కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, షటిల్, త్రోబాల్ కోర్టులను ప్రారంభించారు. కొద్దిసేపు కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ నాళ్లా మురళి, కౌన్సిలర్ చిట్టిపోతుల లక్ష్మీనారాయణ, పీడీ జొన్నాడ రంగారావులు పాల్గొన్నారు. తిరువూరు, మైలవరం, నూజివీడు నియోజకవర్గాల పరిధిలోని డిగ్రీ కళాశాలలకు చెందిన 500 మంది బాలబాలికలు ఆటపోటీల్లో తలపడేందుకు తరలివచ్చారు. సీనియర్ విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ వంటి ఆటలపోటీలు నిర్వహించారు. మొదటిసారి ఇక్కడ పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన పోటీలను తిలకించేందుకు పట్టణ పరిధిలోని ఆయా విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు తరలివచ్చారు. కేరింతలు, చప్పట్లతో ఉత్సాహపర్చారు.

వావిలాల, మునుకుళ్ల(తిరువూరు), న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, మహిళలకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించారు. మునుకుళ్ల, వావిలాలలో ఉపాధ్యాయనులు బాలికలతో కలిసి ఖోఖో, కబడ్డీ, మ్యూజికల్ ఛైర్స్ వంటి ఆటలాడారు. చౌటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మరుగుదొడ్ల ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక 8వ వార్డులో అవగాహన ప్రదర్శనను ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఎం.కృష్ణకుమారి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తాళ్లూరి రామారావు, కౌన్సిలర్లు నాళ్లా లక్ష్మి, యండ్రాతి మాధవి, నిమ్మనపూడి విజయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యుడు కరీం, కమిషనర్ జి.రఘుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.


గోసవీడులో పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై శివరామకృష్ణ

గోసవీడు(గంపలగూడెం): గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదని, తమలోని క్రీడా నైపుణ్యాలకు పదును పెడితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ఎస్సై పి.శివరామకృష్ణ అన్నారు. మండలంలోని గోసవీడు బీసీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా గంపలగూడెం, ఎర్రుపాలెం, తిరువూరు, మధిర మండలాల స్థాయిలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. సర్పంచి కె.రజనీకాంత్, ఉపసర్పంచి బి.కృష్ణ, మాజీ సర్పంచి ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎస్.నరసింహారావు, నిర్వాహకులు కె.కిరణ్, పి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకి, ఎ.నరసింహ, బి.గోపి పాల్గొన్నారు.


మునుకుళ్లలో విద్యార్థినులతో కలిసి ఉపాధ్యాయునుల కబడ్డీ


వావిలాలలో ఖోఖో ఆడుతున్న బాలికలు